**విలేకరులు కావలెను**

కర్నూలు నుండి వెలువడుతున్న 'విజయ సారథి' తెలుగు దినపత్రికలో పనిచేయుటకు అనుభవం ఉన్న విలేకరులు కావలెను.. తెలుగు రాష్ట్రాలలోని అన్ని జిల్లాలు మరియు అన్ని మండల కేంద్రాలలో స్థానిక సమస్యలపై పోరాడేందుకు ఆసక్తి ఉన్న రిపోర్టర్లు వెంటనే సంప్రదించండి.. సెల్ నెం: 9700370499

సీనియర్ జర్నలిస్ట్, ఎడిటర్ : పి.వెంకటేశ్వర్లు

విజయ

# సారథి

RNI / APTEL/2015/64956

తెలుగు దినపత్రిక

**టీవీ రిపోర్టర్లు కావలెను**

A.P VISION TV

రెండు తెలుగు రాష్ట్రాలలో సంచలనం సృష్టిస్తున్న విజన్ టీవీలో రిపోర్టర్లు & వీడియో గ్రాఫర్లు, కెమెరామెన్లు కావలెను. ఆసక్తి ఉన్న వారు వెంటనే సం॥ సెల్ నెం: 9700370499

యండి. పి.వెంకటేశ్వర్లు

చీఫ్ఎడిటర్ : పేరపోగు వెంకటేశ్వర్లు | ఆదివారం 01-06-2025 | సంపుటి : 11 | సంచిక : 128 | పేజీలు : 8 | వెల : రూ 3-00

కర్నూలు, నంద్యాల, అనంతపురం, కడప, చిత్తూరు, తిరుపతి, ప్రకాశం, గుంటూరు, నెల్లూరు, విజయవాడ, విజయనగరం, తూర్పుగోదావరి, పశ్చిమగోదావరి, శ్రీకాకుళం, కాకినాడ, విశాఖపట్నం, హైదరాబాద్.

## పెన్షన్‌పై సీఎం చంద్రబాబు కీలక ప్రకటన



కోనసీమ,మే 31: జిల్లాలోని చెయ్యేరులో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పర్యటన కొనసాగుతోంది. కాట్రేనికోన మండంలం చెయ్యేరులో లబ్ధిదారులకు సీఎం పెన్షన్లను పంపిణీ చేశారు. అనంతరం ప్రజావేదిక సభలో ముఖ్యమంత్రి మాట్లాడుతూ.. ఒక రోజు ముందుగానే రాష్ట్రంలో పెన్షన్లు పంపిణీ చేశామని.. ఉపాధి కూలీలకు పని ప్రదేశాల్లోనే పెన్షన్లు ఇస్తున్నామని అన్నారు. ఇదీ.. పేదల కోసం ప్రభుత్వం పనిచేసే తీరు అని చెప్పుకొచ్చారు. హామీ ఇచ్చిన ప్రకారం అధికారంలోకి రాగానే పెన్షన్లను రూ.3 వేల నుంచి రూ.4 వేలకు పెంచామని అన్నారు. 64 లక్షల మందికి ప్రతినెల 1వ తేదీనే పెన్షన్లు అందిస్తున్నామన్నారు.రాష్ట్రంలో ఇప్పటికే 90 శాతం పెన్షన్ల పంపిణీ పూర్తి అయినట్లు వెల్లడించారు. ఏడాదిలోనే కూటమి ప్రభుత్వం పేదలకు కనీవినీ ఎరుగని రీతిలో సహాయం చేసిందన్నారు. రూ.34 వేల కోట్లు పింఛన్ల కోసం ఇచ్చామని తెలిపారు. దేశంలో ఎక్కడా తమ ప్రభుత్వం ఇచ్చినట్లు పెన్షన్లు ఇవ్వడం లేదని అన్నారు. మంత్రులు, ఎమ్మెల్యేలు, అధికారులు పేదల కోసం ఆలోచించాలన్నారు. భగవంతుడు కనికరిస్తే భవిష్యత్తులో పింఛన్లు పెంచుతామని ప్రకటించారు. గత వైసీపీ ప్రభుత్వం వితంతు పింఛన్లు ఇవ్వలేదని.. తాము వచ్చాక 71,380 మందికి పెన్షన్ ఇచ్చామన్నారు. ధనిక రాష్ట్రం మహారాష్ట్రలో పెన్షన్ రూ. 1000, తెలంగాణలో రూ.2500 మాత్రమే పింఛన్లు ఇస్తున్నారన్నారు.అధిక పెన్షన్ ఇచ్చే ఏకైక రాష్ట్రం ఏపీ అని తెలిపారు. 3 నెలల పెన్షన్ ఒకేసారి తీసుకునే అవకాశం ఇచ్చామన్నారు. మెగా డీఎస్సీతో ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేస్తున్నామని అన్నారు. రాష్ట్రంలో 5 లక్షల మంది వర్క్ ఫ్రమ్ హోమ్ కింద ఉద్యోగం చేస్తున్నారని తెలిపారు. ఉచిత సిలెండర్ల కోసం నాలుగు నెలలకోసారి అకౌంట్‌లో డబ్బులు జమ అవుతున్నాయన్నారు. రూ.1200 కోట్లతో రాష్ట్రంలో రోడ్లు రిపేర్ చేశామన్నారు. 203 అన్నా క్యాంటీన్లో భోజనం అందిస్తున్నామన్నారు. రూ.1674 కోట్లు పాత ధాన్యం బకాయిలు చెల్లించామని తెలిపారు. నియోజకవర్గంలో 10 వేల సోలార్ కనెక్షన్లు ఏర్పాటు చేయకపోతే ఎమ్మెల్యే పవర్ కట్ చేస్తామని హెచ్చరించారు.గంజాయి, డ్రగ్స్ చాలా ప్రమాదకరమన్నారు. వైసీపీ ప్రభుత్వంలో విచ్చల విడిగా లభ్యమయ్యాయని మండిపడ్డారు. శాటిలైట్ డ్రోన్స్ ద్వారా గంజాయి నిర్మూలన చేస్తున్నామన్నారు. స్కూళ్లు తెరిచేలోగా ఎంత మంది పిల్లలు ఉంటే అంతమందికి తల్లికి వందనం ఇస్తామని మరోసారి స్పష్టం చేశారు. దేశంలో దక్షిణాది రాష్ట్రాల్లో జనాభా తగ్గిపోయిందని.. రాష్ట్రంలో జనాభా పెరగాలన్నారు. జూన్ నుంచి అన్నదాత సుఖీభవ అమలు చేయనున్నట్లు తెలిపారు. ఆగస్టు 15 నుంచి మహిళలకు ఉచిత బస్సు పథకాన్ని అమలులోకి తీసుకురానున్నట్లు చెప్పారు. కడప మహానాడులో తన జీవితంలో చూడని స్పందన చూశానని అన్నారు. ఎప్పటికీ ఈ ప్రభుత్వాన్ని నిలబెట్టుకునే బాధ్యత ప్రజలదే అని చెప్పారు. మరో రెండు నెలల్లో అన్ని ప్రభుత్వ సేవలు వాట్సాప్ గవర్నెన్స్‌లో అందుబాటులోకి వస్తాయన్నారు.కోనసీమలో 1996 తుఫాన్ బీభత్స రోజులను గుర్తు చేసుకున్న సీఎం.. నాడు తాను స్వయంగా చేపట్టిన సహాయక చర్యల గురించి వివరించారు. అందరికీ సామాజిక న్యాయం చేస్తానని హామీ ఇచ్చారు. ఎవరికీ అన్యాయం జరగకుండా వర్గీకరణ చేస్తామని.. భవిష్యత్తులో జిల్లాల స్థాయిలోనూ రిజర్వేషన్లు ఉంటాయన్నారు. రాజకీయాలు చేస్తూ తప్పుడు ఆరోపణలు చేస్తే ఊరుకోనని హెచ్చరించారు. బాబాయి హత్యలోనూ రాజకీయం చేశారని... ఇప్పుడు కూడా అలాగే చేయాలని అనుకుంటున్నారని మండిపడ్డారు. టీటీడీలో అరాచకాలు చేస్తూ ప్రభుత్వం ఫెయిల్ అయిందని చెప్పాలని చూశారని.. టెక్నాలజీ వాడి తప్పులు బయటకు తీస్తామని వార్నింగ్ ఇచ్చారు.రాయలసీమలో ఎన్నికలు వస్తే బాంబులు అడిగేవారని.. ఇప్పుడు ముఠాలు లేవన్నారు. కోనసీమలో అంబేద్కర్ విగ్రహాలను దెబ్బ తీస్తూ.. విగ్రహాల రాజకీయం చేస్తున్నారని ఫైర్ అయ్యారు. కోనసీమ అనంతపురం కంటే వెనుకబడిపోయిందని అన్నారు. త్వరలో సంక్షేమ క్యాలెండర్ విడుదల చేస్తామన్నారు. రేషన్ వాహనాల పేరుతో అరాచకం చేశారని మండిపడ్డ సీఎం.. జూన్ 1నుంచి రేషన్ షాపుల్లో బియ్యం సరఫరా చేయనున్నట్లు తెలిపారు. పేరుకు మాత్రమే డోర్ డెలివరీ అని.. ఆ బియ్యాన్ని అక్కడే తీసుకుని కాకినాడ పోర్టుకి ఎగుమతి చేశారని ఆరోపించారు. గత ప్రభుత్వంలో మాఫియా చేశారని ఆగ్రహం వ్యక్తంచేశారు. రాష్ట్రానికి నేర చరితులు వచ్చారని.. దానికి రాజకీయ ముసుగు తొడిగారని వ్యాఖ్యలు చేశారు. ఆర్థిక ఉగ్రవాదులు సమాజాన్ని అతలాకుతలం చేయాలని అనుకుంటున్నారని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పేర్కొన్నారు.

## ఏపీ మెగా డీఎస్సీ.. హాల్ టికెట్లు రిలీజ్ చేసిన మంత్రి లోకేష్..

ఆంధ్రప్రదేశ్ విద్యా శాఖ ఏపీ మెగా డీఎస్సీ 2025 హాల్ టిక్కెట్లను నేడు మంత్రి నారా లోకేష్ విడుదల చేశారు. అభ్యర్థులుకు అధికారిక పోర్టల్ https://apdsc.apcfss.in లేదా వాట్సాప్ ద్వారా కూడా హాల్ టికెట్లు డౌన్ లోడ్ చేసుకోవచ్చు. దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులు వారి రిజిస్ట్రేషన్ నంబర్, పుట్టిన తేదీతో లాగిన్ అయి వారి హాల్ టిక్కెట్‌ను డౌన్‌లోడ్ చేసుకోవాలి.ఏపీ డీఎస్సీ హాల్ టికెట్ విడుదల సందర్భంగా మంత్రి లోకేష్ అభ్యర్థులకు



శుభాకాంక్షలు తెలిపారు. 'మెగా డీఎస్సీ నిర్వహణ పట్ల మా నిబద్ధత నెరవేరింది. డీఎస్సీలో అభ్యర్థులు ఉత్తమ ప్రతిభ కనబరచాలి' అని ఆకాంక్షించారు.ఏపీ మెగా డీఎస్సీ హాల్ టికెట్లు రిలీజ్ అయ్యాయి. అధికారిక వెబ్‌సైట్ ఇబవ.జీజూ.ణనీల.తినిలో అందుబాటులోకి వచ్చాయి. అయితే, ఈసారి అధికారులు వాట్సప్ ద్వారా కూడా అభ్యర్థులు హాల్ టికెట్లు డౌన్ లోడ్ చేసుకునే వెసులుబాటు కల్పించారు. 95523 00009కు మెసేజ్ చేస్తే చాలు. హాల్ టికెట్లు పొందవచ్చని విద్యాశాఖ అధికారులు పేర్కొన్నారు. రాష్ట్రవ్యాప్తంగా వివిధ పాఠశాలల్లోని 16,347 టీచర్ పోస్టుల ప్రభుత్వం ఈ నియామకం ద్వారా భర్తీ చేయనుంది. స్కూల్ అసిస్టెంట్ , సెకండరీ గ్రేడ్ టీచర్ శిక్షణ పొందిన గ్రాడ్యుయేట్ టీచర్ పోస్ట్ గ్రాడ్యుయేట్ టీచర్ ,ప్రిన్సిపాల్స్ పోస్టులు భర్తీ చేసేందుకు జూన్ 6 నుంచి 30 వరకు సీబీటీ విధానంలో పరీక్ష నిర్వహించనున్నారు. . మొత్తం 3,35,401 మంది ఈ పరీక్షకు దరఖాస్తు చేశారు.ఏపీ డీఎస్సీ హాల్ టికెట్‌ను ఎలా డౌన్‌లోడ్ చేసుకోవాలి?అధికారిక ఏపీ డీఎస్సీ పోర్టల్ apdsc.apcfss.in ను సందర్శించండిహోమ్‌పేజీలో "డౌన్‌లోడ్ హాల్ టికెట్" లింక్‌పై క్లిక్ చేయండి.రిజిస్ట్రేషన్ యూజర్ ఐడి, పాస్‌వర్డ్, పుట్టిన తేదీని నమోదు చేయండి.హాల్ టికెట్‌ను యాక్సెస్ చేయడానికి "సబ్మిట్" ఆప్షన్ పై క్లిక్ చేయండి.హాల్ టికెట్ PDF డౌన్‌లోడ్ చేసి ప్రింట్ తీసుకోండి.పరీక్షా కేంద్రానికి తీసుకెళ్లాల్సిన పత్రాలుఏపీ డీఎస్సీ 2025 పరీక్షకు హాజరయ్యే అభ్యర్థులు పరీక్షా కేంద్రానికి ఈ క్రింది పత్రాలను తీసుకెళ్లాలి.ఏపీ డీఎస్సీ అడ్మిట్ కార్డ్ (హాల్ టికెట్) హార్డ్ కాపీఇటీవల తీసుకున్న రెండు పాస్‌పోర్ట్ సైజు ఫొటోలుప్రభుత్వం జారీ చేసిన ఏదైనా గుర్తింపు పత్రం. ఆధార్ కార్డు, ఓటరు గుర్తింపు కార్డు, పాన్ కార్డ్, డ్రైవింగ్ లైసెన్స్ లలో ఏదొకటి.పరీక్షలకు సంబంధించిన ప్రాథమిక కీను జూలై 8న విడుదల చేస్తారు. ఫలితాలు జులై 2025 చివరి వారంలో వెలువడే అవకాశం ఉంది.


## జాతీయ వీరత్వానికి చిహ్నంగా సింధూరం.. ప్రధాని మోదీ కీలక వ్యాఖ్యలు



భోపాల్: సింధూరం సంప్రదాయకంగా వివాహ బంధానికి చిహ్నమైనప్పటికీ, ఇప్పుడు అది నారీ శక్తి జాతీయ వీరత్వానికి చిహ్నంగా మారిందని ప్రధాని నరేంద్ర మోదీ అన్నారు. ఆపరేషన్ సిందూర్?ను ఉదహరిస్తూ ఇది భారతీయ మహిళల ధైర్యం, శక్తి, సంకల్పాన్ని ప్రతిబింబిస్తోందని ఆయన చెప్పారు. మధ్యప్రదేశ్ భోపాల్‌లో శనివారం నిర్వహించిన మహిళా శక్తీకరణ మహా సమ్మేళనంలో ప్రధానమంత్రి పాల్గొన్నారు. దేవి అహల్యాబాయి హోల్కర్ 300వ జన్మదినోత్సవం సందర్భంగా ఈ కార్యక్రమం నిర్వహించారు.పేదలకు సాయం..దేవుని ఆరాధన, ప్రజల సేవకు దేవి అహల్యాబాయి ఎలాంటి భేదం చూపలేదని ప్రధాని మోదీ అన్నారు. ఆమె పేదల జీవితాల్లో పురోగతి కోసం అవిశ్రాంతంగా కృషి చేశారని చెప్పారు. కాశీలో సేవ చేసే అవకాశం నాకు లభించడం సంతోషకరమన్నారు. అక్కడే అహల్యాబాయి అభివృద్ధి పనులకు మొదట పునాది వేశారని మోదీ గుర్తు చేసుకున్నారు. ఆమె మహిళలను చేనేత రంగంలో శక్తివంతం చేశారని, నీటి సంరక్షణతో రైతులు ఎక్కువ ఆదాయం పొందేలా సహాయపడ్డారని వెల్లడించారు. స్త్రీలకు కూడా ఆస్తి హక్కులు ఉండాలని, భర్తలు అకాల మరణం చెందినా తిరిగి వివాహం చేసుకోవచ్చని అహల్యా ఆ కాలంలో చెప్పారని మోదీ అన్నారు.అనేక కుటుంబాలకుఅహల్యాబాయి గిరిజన సమూహాల కోసం కూడా కృషి చేశారని, వారికి వ్యవసాయ భూములు కేటాయించి అభివృద్ధికి తోడ్పడ్డారని ప్రధాని అన్నారు. జూనాగఢ్ నుంచి కుటుంబాలను మహేశ్వర్‌కు తీసుకొచ్చి, మహేశ్వరీ చీరల తయారీలో నైపుణ్యం నేర్పించారన్నారు. ఇది ఇప్పటికీ అనేక కుటుంబాలకు ఆదాయ వనరుగా ఉందని మోదీ తెలిపారు. అహల్యాబాయి అభివృద్ధి, పురోగతికి చిహ్నమని.. ప్రజలు ఇచ్చిందే మనకు సొంతమని ఆమె చెప్పారని మోదీ ప్రస్తావించారు.మహిళల కోసం..ప్రస్తుత ప్రభుత్వం నీటి సరఫరా, గ్యాస్ కనెక్షన్, విద్యుత్ సరఫరా, వైద్య సంక్షేమ పథకాల ద్వారా సమాజ పురోగతి కోసం కృషి చేస్తోందన్నారు మోదీ. గతంలో మహిళలు తమ అనారోగ్యాలను దాచుకునేవారు. తమ కుటుంబంపై భారం కాకూడదని భావించేవారు. కానీ, ఇప్పుడు ఆయుష్మాన్ భారత్ యోజన ద్వారా ఐదు లక్షల రూపాయల వరకూ వైద్య సహాయం పొందుతున్నారని మోదీ చెప్పారు. మూడు కోట్ల మహిళలను లఖ్‌పతి దీదీలుగా చేస్తామని మేము వాగ్దానం చేశాం.ఇప్పుడు వేలాది మంది మహిళలు స్వయం సహాయక బృందాలతో అనుసంధానమై ఉన్నారు. భారతదేశం గొప్ప సంస్కృతి కలిగిన దేశం. మన సంప్రదాయంలో సింధూరం నారీ శక్తికి చిహ్నం. శ్రీరాముడిని ఆరాధించడానికి హనుమంతుడు కూడా సింధూరం ఉపయోగించాడని ప్రధాని మోదీ ప్రస్తావించారు.

## అమరావతిలో క్వాంటం వ్యాలీ టెక్ పార్క్‌కు మార్గం సుగమం

అమరావతి, మే 31: రాజధాని అమరావతిలో క్వాంటం వ్యాలీ టెక్నాలజీ పార్కు ఏర్పాటుకు చేసుకున్న ఎంఓయూను ర్యాటిఫై చేస్తూ ఈరోజు (శనివారం) ఐటీశాఖ ఉత్తర్వులు జారీ చేసింది. అమరావతిలో క్వాంటం వ్యాలీ టెక్నాలజీ పార్కును అగ్రశ్రేణి ఐటీ సంస్థలు టీసీఎస్, ఎల్ అండ్ టీ , ఐబీఎం నిర్మాణం చేపట్టనున్నాయి. క్వాంటం వ్యాలీ టెక్నాలజీ పార్క్ నిర్మాణానికి ఈ మూడు సంస్థలతో రాష్ట్ర ప్రభుత్వం (ంఖ ఉనీలబి) ఒప్పందం చేసుకున్న విషయం తెలిసిందే. క్వాంటం కంప్యూటింగ్ పార్కులో అధునాతన 156 క్యూబిట్ క్వాంటం సిస్టం 2 ను ఐబీఎం సంస్థ ఏర్పాటు చేయనుంది.క్యాంటం కంప్యూటింగ్ సర్వీసెస్ , సొల్యూషన్స్ తో పాటు పరిశోధన, హైబ్రీడ్ కంప్యూటింగ్ స్ట్రాటజీస్‌ను టీసీఎస్ అందించనుంది. అలాగే వైద్యారోగ్యం, ఆర్థిక, ఉత్పత్తి, విద్యా రంగాలకు చెందిన వివిధ అప్లికేషన్లు, పరిశోధన సహకారాన్ని అందించేలా టీసీఎస్‌తో ఒప్పందం కుదుర్చుకుంది ప్రభుత్వం. క్లైంట్ నెట్వర్క్‌తో పాటు స్టార్టప్ , ఇతర ప్రాజెక్టుల నిర్వహణ, ఇంజనీరింగ్ నైపుణ్యాలను ఎల్ అండ్ టీ సంస్థ అందించనుంది. 2026 జనవరి 1 నాటికి అమరావతి రాజధానిలో అధునాతన క్వాంటం వ్యాలీ టెక్నాలజీ పార్క్ సిద్ధం కానుంది.



## భారత్‌లో 2,710 యాక్టివ్ కొవిడ్ కేసులు.. టాప్‌లో కేరళ

న్యూఢిల్లీ: భారత్‌లో యాక్టివ్ కొవిడ్ కేసుల సంఖ్య 2,710కు చేరుకుంది. కేంద్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ వివరాల ప్రకారం, కేరళలో అత్యధికంగా 1,147 యాక్టివ్ కొవిడ్ కేసులు ఉన్నాయి. ఆ తరువాతి స్థానాల్లో మహారాష్ట్ర (424), ఢిల్లీ (294), గుజరాత్ (223), కర్ణాటక (148), తమిళనాడు (148), పశ్చిమ బెంగాల్ (116) ఉన్నాయి. దేశంలో యాక్టివ్ కొవిడ్ కేసుల సంఖ్య మే 25న వెయ్యి మార్కు దాటింది. తాజాగా 2,700 మార్కును మించిపోయింది.గత 24 గంటల్లో మహారాష్ట్రలో కొవిడ్ బారిన పడ్డ ఇద్దరు మరణించగా.. ఢిల్లీ, గుజరాత్, కర్ణాటక, పంజాబ్, తమిళనాడులో ఒక్కో మరణం చొప్పున నమోదయ్యాయి. అధిక శాతం కొవిడ్ కేసుల్లో వ్యాధి తీవ్రత మధ్యస్థంగా ఉందని ఆరోగ్య మంత్రిత్వ శాఖ తెలిపింది. ఆందోళన చెందాల్సిన అవసరం లేదని స్పష్టం చేసింది. కేరళలో అధిక కేసులు వెలుగులోకి రావడానికి కారణం అక్కడ టెస్టులు ఎక్కువగా చేస్తుండవచ్చని నిపుణులు అంచనా వేస్తున్నారు. మిజోరమ్‌లో దాదాపు ఏడు నెలల తరువాత రెండు యాక్టివ్ కొవిడ్ కేసులు వెలుగులోకి వచ్చాయి.ఒమైక్రాన్ వేరియంట్‌కు చెందిన ఎల్ఎఫ్.7, ఎన్‌బీ.1.8.1 అనే కరోనా ఉపవేరియంట్ల వల్ల కొత్త కేసులు వెలుగులోకి వస్తున్నాయని నిపుణులు అంచనా వేస్తున్నారు. వీటిని డబ్ల్యూహెచ్ఓ వేరియంట్ ఆఫ్ ఇంట్రస్ట్‌గా మాత్రమే పరిగణిస్తోంది. ఈ వేరియంట్‌లతో వ్యాధి తీవ్రత ఎక్కువనేందుకు ఆధారాలు ఏవీ లేవని నిపుణులు చెబుతున్నారు. అయితే, త్వరగా ఒకరి నుంచి మరొకరికి ఈ వైరస్ సోకే అవకాశం మాత్రం ఉందని అన్నారు.

## 15 రోజుల పాటురెండు పూటలా రేషన్ పంపిణీ

### పకడ్బందీగా రేషన్ దుకాణాల నిర్వహణ డిప్యూటి సిఎం పవన్ కళ్యాణ్ వెల్లడి



అమరావతి,మే31: చౌకధరల దుకాణాల ద్వారా రేషన్ సరుకుల పంపిణీని ప్రతిష్టాత్మకంగా చేస్తున్నామని... ఇకపై నెలలో 15 రోజులపాటు రెండు పూటల అందజేస్తామని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ వ్యాఖ్యానించారు. ఈ మేరకు సోషల్ మీడియా మాధ్యమం ఎక్స్ వేదికగా డిప్యూటీ- సీఎంవో కార్యాలయం ట్వీట్ చేసింది. జగన్ ప్రభుత్వంలో పేదలకు ప్రభుత్వం అందించే రేషన్ సరుకుల చౌక ధరల దుకాణాలను మూసేసి, ఇంటింటికీ అందిస్తాం అంటూ గొప్పలు చెప్పారు కానీ ఆచరించలేదని మండిపడ్డారు. రూ.1600 కోట్లతో వాహనాలు కొనుగోలు చేసి, ఇంటింటికీ ఇవ్వడం మానేసి నెలలో ఒకటి నుంచి రెండు రోజులు మాత్రమే జంక్షన్లలో వాహనం నిలిపి ఇచ్చారని పేర్కొన్నారు. ఎంతోమంది పేదలకు ఆ సరుకులు అందక . మానుకొని, చిరుద్యోగాలకి సెలవు పెట్టుకోవాల్సి వచ్చేదని వెల్లడి ంచారు. మిగిలిన రేషన్ బియ్యం, సరుకులను అక్రమంగా తరలిస్తున్న విషయంపై సీఎం చంద్రబాబు నాయుడు నేతృత్వం లోని కూటమి ప్రభుత్వం పూర్తిస్థాయిలో విచారణ జరిపిందని వివరించారు. వేలాది టన్నుల అక్రమ బియ్యాన్ని తమ ప్రభుత్వం కాకినాడ, విశాఖపట్నం పోర్టుల్లో పట్టుకుందని గుర్తుచేశారు పవన్ కల్యాణ్. రేషన్ సరఫరాలో అక్రమాలను అరికట్టేందుకు, ప్రతీ పేద కుటుంబానికి రేషన్ సరుకులు అందించేందుకు ఇకపై ప్రతి నెలా ఒకటో తేదీ నుంచి 15వ తేదీ వరకు.. ఉదయం 8 గంటల నుంచి 12 గంటల వరకు.. అలాగే సాయంత్రం 4గంటల నుంచి 8 గంటల వరకు రేషన్ డీలర్ల దుకాణాల వద్ద అందజేస్తామని తెలిపారు. దీని ద్వారా రద్దీని తగ్గించడమే కాకుండా, ప్రతీ ఒక్క కుటు-ంబానికి అందేలా చర్యలు తీసుకుంటామని చెప్పారు. అలాగే దివ్యాంగులకు, 65 సంవత్సరాలు పైబడిన వృద్ధులకు ఇంటి వద్దనే రేషన్ సరుకులు అందించే సౌకర్యాన్ని కూడా ప్రభుత్వం కల్పించిందని వెల్లడించారు.

# సంపాదకీయం

**ఆదివారం 01-06-2025**

## ట్రంప్ అక్కసు ఎందుకో...

2025 జనవరి 20న అమెరికా అధ్యక్షుడిగా డొనాల్డ్ ట్రంప్ రెండోసారి బాధ్యతలు చేపట్టిన తర్వాత, అక్రమ వలసల నియంత్రణపై కఠిన విధానాలు అమలు చేయడం గమనార్హం. ఈ విధానాల ఫలితంగా, దాదాపు 1,100 మంది భారతీయ పౌరులు బహిష్కరణకు గురయ్యారని భారత విదేశాంగ మంత్రిత్వ శాఖ వెల్లడించింది. ఈ సంఖ్యలో 62% మంది వాణిజ్య విమానాల ద్వారా స్వదేశానికి తిరిగి వచ్చారు. ఈ బహిష్కరణలు అమెరికా?భారత్ మధ్య సన్నిహిత సహకారం ఫలితంగా జరిగాయని, అక్రమ మార్గాల ద్వారా అమెరికాలో ప్రవేశించిన వారి జాతీయతను ధ్రువీకరించిన తర్వాతే తిరిగి రప్పించడం జరుగుతుందని ప్రతినిధి రణధీర్ జైశ్వాల్ తెలిపారు.అమెరికాలో అక్రమంగా నివసిస్తున్న భారతీయుల బహిష్కరణ ప్రక్రియ క్రమబద్ధంగా, చట్టపరిధిలో జరుగుతోంది. జైశ్వాల్ వివరించిన విధంగా, బహిష్కరణకు గురైన వ్యక్తుల గుర్తింపు, జాతీయత ధ్రువీకరణ, స్వదేశానికి తిరిగి రావడానికి అవసరమైన ఏర్పాట్లు భారత ప్రభుత్వం సమర్థవంతంగా నిర్వహిస్తోంది. ఈ ప్రక్రియలో అమెరికా అధికారులతో భారత రాయబార కార్యాలయాలు, కాన్సులేట్‌లు నిరంతర సంప్రదింపులు జరుపుతున్నాయి. ఈ సహకారం ద్వైపాక్షిక సంబంధాలలో ఒక ముఖ్యమైన అంశంగా ఉంది, ఇది అక్రమ వలసలను నిరోధించడంలో రెండు దేశాల ఉమ్మడి నిబద్ధతను సూచిస్తుంది.అమెరికాలో భారతీయ విద్యార్థులు, ఎక్స్ఛేంజ్ విజిటర్ వీసా దరఖాస్తుదారులపై ఇటీవల వచ్చిన మార్గదర్శకాలను కూడా భారత ప్రభుత్వం నిశితంగా పరిశీలిస్తోంది. ట్రంప్ పరిపాలనలో వీసా నిబంధనలు కఠినతరం కావడంతో, విద్యార్థులు, ఇతర చట్టబద్ధ వీసా హోల్డర్లు అనేక సవాళ్లను ఎదుర్కొంటున్నారు. ఈ నేపథ్యంలో, విదేశాలలో ఉన్న భారతీయ విద్యార్థుల సంక్షేమం కోసం భారత ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపడుతోంది. రాయబార కార్యాలయాల ద్వారా విద్యార్థులకు సలహాలు, సమాచారం, మరియు అవసరమైన సహాయం అందించబడుతోంది. ఈ చర్యలు విద్యార్థుల హక్కులను కాపాడడంతో పాటు, వారు చట్టపరమైన విధానాలను అనుసరించేలా ప్రోత్సహిస్తున్నాయి.అమెరికాతోపాటు, ఇరాన్‌లో తప్పిపోయిన ముగ్గురు భారతీయుల కోసం భారత ప్రభుత్వం ఆ దేశ అధికారులతో సంప్రదింపులు జరుపుతోంది. ఈ వ్యక్తుల కుటుంబ సభ్యులకు అన్ని రకాల సహాయం అందించడం ద్వారా మంత్రిత్వ శాఖ వారి పట్ల సానుభూతి, బాధ్యతాయుతమైన వైఖరిని ప్రదర్శిస్తోంది. ఈ సంఘటన విదేశాలలో భారతీయ పౌరుల భద్రత మరియు సంక్షేమంపై భారత ప్రభుత్వం ఎంత ప్రాధాన్యత ఇస్తుందో సూచిస్తుంది.ట్రంప్ పరిపాలనలో అమెరికా కఠిన వలస విధానాలు భారతీయ పౌరులపై గణనీయమైన ప్రభావం చూపుతున్నాయి. అక్రమ వలసల నియంత్రణ అనివార్యమైనప్పటికీ, ఈ ప్రక్రియలో మానవీయ దృక్పథం కూడా కీలకం. భారత ప్రభుత్వం ఈ సమస్యను సమతుల్యంగా నిర్వహిస్తూ, అమెరికాతో సహకారం కొనసాగిస్తూ, తిరిగి వచ్చిన పౌరుల పునరావాసం కోసం కూడా చర్యలు తీసుకోవాలి. అలాగే, విదేశాలలో ఉన్న భారతీయ విద్యార్థులు, ఉద్యోగుల సంక్షేమం కోసం మరింత సమర్థవంతమైన వ్యవస్థలను ఏర్పాటు చేయడం ద్వారా వారి భద్రతను మెరుగుపరచవచ్చు.అమెరికా నుంచి భారతీయుల బహిష్కరణ, ఇరాన్‌లో తప్పిపోయిన పౌరుల గురించి భారత విదేశాంగ మంత్రిత్వ శాఖ చేపడుతున్న చర్యలు దేశం యొక్క బాధ్యతాయుతమైన విధానాన్ని ప్రతిబింబిస్తాయి. అక్రమ వలసల నియంత్రణ, విద్యార్థుల సంక్షేమం, విదేశాలలో భారతీయుల భద్రత కోసం భారత్?అమెరికా మధ్య సహకారం కొనసాగుతుండటం ఒక సానుకూల అడుగు. అయితే, ఈ సవాళ్లను ఎదుర్కోవడంలో మరింత సమగ్రమైన విధానాలు, మానవీయ దృక్పథం అవసరం.మెరికాలో డొనాల్డ్ ట్రంప్ 2.0 పాలనలో దూకుడు, స్పీడ్‌తో ప్రపంచ దేశాలతోపాటు అమెరికన్లు కూడా ఇబ్బంది పడుతున్నారు. ఖర్చు తగ్గింపు పేరుతో అమెరికన్లను, మేక్ అమెరికా గ్రేట్ ఎగైన్ పేరుతో విదేశీయులను ఇబ్బంది పెడుతున్నాడు. అక్రమ వలసదారులను దేశం దాటిస్తున్నారు. ఇమ్మిగ్రేషన్ నిబంధనలు కఠినతరం చేశారు. ఇక ఇప్పుడు వీసాల్లో కోత పెడుతున్నారు. తాజాగా విదేశాల్లో ఉన్నత విద్య అభ్యసించాలనే కల చాలామంది విద్యార్థుల సొంతం. అందులోనూ అమెరికా వంటి అగ్రరాజ్యంలో చదువుకోవాలని ఆశపడేవారు ఎక్కువ. ఏటా ప్రపంచవ్యాప్తంగా లక్షలాది మంది విద్యార్థులు ఈ లక్ష్యంతో అమెరికా బాట పడుతుంటారు. అయితే, గత కొంతకాలంగా అమెరికా ప్రభుత్వం విద్యార్థి వీసాలు పై కఠిన వైఖరి అవలంబిస్తూ వీసా జారీల సంఖ్యను గణనీయంగా తగ్గిస్తోంది. 2023?24 ఆర్థిక సంవత్సరంలో ఏకంగా 41% వీసా దరఖాస్తులు తిరస్కరణకు గురయ్యాయి, ఇది గత దశాబ్దంతో పోలిస్తే దాదాపు రెట్టింపు.అమెరికా విదేశాంగ శాఖ గణాంకాల ప్రకారం, 2023?24లో 6.79 లక్షల ఈ?1 వీసా దరఖాస్తులు వచ్చాయి. వీటిలో 2.79 లక్షలు (41%) తిరస్కరించబడ్డాయి. 2022?23లో 6.99 లక్షల దరఖాస్తుల్లో 2.53 లక్షలు (36%) ఆమోదం పొందలేదు. దీనికి భిన్నంగా, 2013?14లో 7.69 లక్షల దరఖాస్తుల్లో 1.73 లక్షలు (23%) మాత్రమే తిరస్కరణకు గురయ్యాయి. ఈ గణాంకాలు వీసా తిరస్కరణ రేటు గత పదేళ్లలో రెట్టింపు కంటే ఎక్కువగా పెరిగిందని స్పష్టం చేస్తున్నాయి.భారతీయ విద్యార్థుల విషయంలోనూ పరిస్థితి ఆందోళనకరంగా మారింది. 2024 తొలి 9 నెలల్లో ఈ?1 వీసాల జారీ 38% తగ్గినట్లు గణాంకాలు చెబుతున్నాయి. జనవరి నుంచి సెప్టెంబరు వరకు కేవలం 64 వేల మందికి వీసాలు మంజూరయ్యాయి, అంతకుముందు ఏడాది ఇదే కాలంలో ఈ సంఖ్య 1.03 లక్షలుగా ఉంది.

# తలనొప్పిగా మారుతున్న సిస్టర్స్...



హైదరాబాద్, మే 31, రెండు తెలుగు రాష్ట్రాల్లోనూ వింత పరిస్థితి నెలకొంది. ముఖ్యంగా పార్టీల్లో చెల్లెళ్ల పోరు నాయకులకు తలనొప్పి తెచ్చి పెడుతోంది. నిన్న మొన్నటి వరకూ వైసిపి అధినేత వైఎస్ జగన్మోహన్ రెడ్డికి ఆయన సొంత చెల్లెలు వైఎస్ షర్మిల రెడ్డి నుంచి తిరుగుబాటు ఎదురైతే ఇప్పుడు తెలంగాణలో టిఆర్ఎస్ భవిష్యత్ నాయకుడు కేటీఆర్‌కు చెల్లెలు కవిత రూపంలో ఇంటిపోరు మొదలైంది. తెలంగాణ ఉద్యమం సమయం లో "జాగృతి " పేరుతో తెలంగాణలో సాంస్కృతిక పునరుజ్జీ వన కార్యక్రమాలతో తన వంతు కృషి చేసిన కవిత ప్రస్తుతం పార్టీలో తిరుగుబాటు బావుటా ఎగురవేశారు. తన తండ్రి, బీఆర్ఎస్ పార్టీ అధినేత కెసిఆర్ కు "డాడీ.. నీకో లేఖ " అంటూ పార్టీలో జరుగుతున్న కొన్ని తప్పులు అని తన భావించిన అంశాలపై లేఖ రాశారు. ముందు అది ఫేక్ అని అందరూ భావించినా ఆ లేఖను తానే రాసినట్టు తర్వాత ఆమె స్పష్టం చేశారు. ఇది పార్టీలో తీవ్ర సంచలనం సృష్టించింది.కవిత లెటర్ పై మొదట్లో సాఫ్ట్ గా స్పందించిన టిఆర్ఎస్ నేతలు తర్వాత స్వరం పెంచారు. కవిత కూడా తానేమి తగ్గనట్టు గా బీఆర్ఎస్ ను బిజెపిలో కలిపేసే కుట్ర జరుగుతుందంటూ మరో బాంబు పేల్చారు. అయితే ఇదంతా పార్టీ నాయకత్వంలో తనకు సరైన స్థానం లభించడం లేదంటూ ఆమె భావించడమే కారణం అని స్పష్టమవుతోంది. తనకు ప్రాధాన్యత తగ్గడంలో అన్న కేటీఆర్ కారణమని ఫీల్ అవడమే రీజన్ అని ఎనలిస్ట్ లు అంటున్నారు.తండ్రి చుట్టూ దెయ్యాలు ఉ న్నాయన్న కవిత ఆరోపణలు ప్రధానంగా కేటీఆర్ ను ఉద్దేశించే అనే ప్రచారం రాజకీయ వర్గాల్లో బలంగా కొనసాగుతోంది. ఆమె లిక్కర్ స్కామ్ లో జైలుకు వెళ్లినప్పుడు తనపై లేనిపోనివి చెప్పి తన తండ్రి మనసు విరిచేసారని ఆమె నమ్ముతున్నట్టు కొన్ని సన్నిహిత వర్గాలు చెబుతున్నాయి. దానికి నిన్న మొన్నటి వరకు ఈ చర్చ బీఆర్ఎస్ లో భవిష్యత్ నాయకత్వ చర్చ కేటీఆర్ లబ హరీష్ రావు అన్నట్టు సాగేది. కానీ ఇప్పుడు సడన్గా అది కేటీఆర్ వర్సెస్ కవితగా మారిపోయింది.ప్రస్తుతం కవిత వెనక్కి రాలేనంతగా పార్టీకి వ్యతిరేకంగా ముందుకు వెళ్లిపోయారు. దానితో త్వరలోనే ఆమె సొంత పార్టీపై ప్రకటన చేయబోతున్నట్టు తెలంగాణలో చాలా బలంగా ప్రచారం జరుగుతోంది. తండ్రి రాజకీయ వారసత్వం తనకే అంటూ బలంగా నమ్ముతున్న కేటీఆర్ కు ఒక విధంగా ఇది ఇబ్బంది తెచ్చిపెట్టి పరిణామమే.జగన్మోహన్ రెడ్డి అక్రమాస్తుల కేసులో జైలుకు వెళ్ళినప్పుడు " అన్న వదిలిన బాణం " అంటూ పాదయాత్ర చేసిన షర్మిల తర్వాత కాలంలో నిరాదరణకు గురైన అనే అభిప్రాయంలో ఉన్నారు. వైసీపీ అధికారంలోకి వచ్చాక ఆమెకు ఎలాంటి పదవి, రాజకీయ ప్రాముఖ్యత లభించలేదు. పైపెచ్చు ఆస్తులు విషయంలోనూ అన్నతో గొడవలు ఉన్నాయి. దానితో వైసీపీతో విభేదించి బయటకు వచ్చి ముందు తెలంగాణలో పార్టీ పెట్టారు. అది పెద్దగా వర్కౌట్ కాకపోవడంతో కాంగ్రెస్ లో చేరి ఏపీ పీసీసీ అధ్యక్షురాలిగా తన అన్నను ఎన్నికల్లో ఢీ కొట్టారు.2024 ఎన్నికల్లో వైసీపీ ఓటమికి ఏదో ఒక స్థాయిలో షర్మిల కూడా కారణమని ఒక అభిప్రాయం ఉంది. ఇప్పటికీ ఆమె తన అన్నను క్షమించలేదు సరికదా తన ప్రతి ప్రెస్ మీట్ లోనూ ఏదో ఒక రకంగా తన అన్నపై సెటైర్లు వేస్తూనే ఉన్నారు. ఇంతవరకు ఆంధ్రప్రదేశ్ లోనే ఇలా అన్నాచెల్లెళ్ల పోరు ఉ ందనుకుంటే.. ఇప్పుడు కేటీఆర్ లబ కవిత రూపంలో తెలంగాణలోనూ కొత్త ఇంటి పోరు మొదలైంది. మరి రానున్న రోజుల్లో ఇది మరెన్ని తిరుగుతుందో చూడాలి.

# రాహుల్ గాంధీ, ప్రియాంకలను చూస్తే...



### మనకు కనిపించని ఆదర్శ నీతి

న్యూఢిల్లీ, మే 31, రాహుల్ గాంధీ, ప్రియాంకా వాద్రా పరిచయం అక్కరలేని పేర్లు. రాహుల్‌గాంధీ ఎప్పటి నుంచో ప్రత్యక్ష రాజకీయాల్లో ఉంటున్నారు. ఇక మొన్నటి వరకు పరోక్ష రాజకీయాలో కీలక పాత్ర పోసించిన ప్రియాంక వాద్రా కూడా ఇప్పుడు ప్రత్యేక రాజకీయాలోఅడుగు పెట్టారు. లోక్‌సభ ఉప ఎన్నికల్లో పోటీచేసి గెలిచారు. భారత రాజకీయాల్లో అత్యంత ప్రముఖమైన నెహ్రూ-గాంధీ కుటుంబానికి చెందిన సోదరులు. వీరి తాత జవహర్‌లాల్ నెహ్రూ, అమ్మమ్మ ఇందిరా గాంధీ, తండ్రి రాజీవ్ గాంధీ?భారత ప్రధానమంత్రులుగా పనిచేసిన వారసత్వంలో భాగంగా, రాహుల్ మరియు ప్రియాంకా రాజకీయ జీవనం కూడా సమాజ సేవ, నాయకత్వంతో నిండి ఉంది. వీరికి ప్రాంతీయ పార్టీల వారసుల తరహాల్లో అధికార ఆకాంక్ష లేదు. పదవుల కోసం పోటీ కన్నా, ఒకరికోసం ఒకరు నిలబడటం, త్యాగాలు చేయడం ద్వారా ఆదర్శంగా నిలుస్తారురాహుల్ గాంధీ 2004లో అమేథీ నుంచి లోక్‌సభ సభ్యుడిగా రాజకీయ జీవనం ప్రారంభించారు, అదే సమయంలో ప్రియాంకా తన తల్లి సోనియా గాంధీ, సోదరుడి తరఫున ఎన్నికల ప్రచారాల్లో కీలక పాత్ర పోషించారు. 2019లో ప్రియాంకా అధికారికంగా రాజకీయాల్లోకి అడుగుపెట్టి, కాంగ్రెస్ పార్టీ జనరల్ సెక్రటరీగా నియమితులై, ఉత్తర ప్రదేశ్‌లో పార్టీని బలోపేతం చేసేందుకు కృషి చేశారు. 2024లో రాహుల్ వయనాడ్ స్థానాన్ని వదులుకోవడంతో, ప్రియాంకా ఆ స్థానం నుంచి లోక్‌సభకు ఎన్నికై, కాంగ్రెస్ పార్టీకి మరో బలమైన స్వరంగా మారారు. ఈ సందర్భంలో రాహుల్, ప్రియాంకా కోసం ప్రచారం చేస్తూ, వయనాడ్‌ను కేరళలో అత్యుత్తమ పర్యాటక కేంద్రంగా మార్చాలని సవాల్ విసిరారు, ఇది వారి సోదర బంధాన్ని మరింత హైలైట్ చేసింది..ప్రాంతీయ పార్టీల్లో పదవులు కూడా వారసత్వంగానే వస్తుంటాయి. కొడుకు, కూతురునే అధినేతలు వారసులుగా ప్రకటించే సంప్రదాయం ఉంది. అలా ఇవ్వని పక్షంలో గొడవలు పార్టీని చీల్చినవారూ ఉన్నారు. కానీ, రాహుల్, ప్రియాంకా మధ్య అధికార ఆధిపత్యం కోసం ఎలాంటి పోటీ లేదు. రాహుల్ 2024 ఎన్నికల్లో రాయ్‌బరేలీ, వయనాడ్ రెండు స్థానాల్లో గెలిచినప్పుడు, వయనాడ్ స్థానాన్ని ప్రియాంకా కోసం వదిలిపెట్టారు, ఇది వారి నిస్వార్థ స్వభావాన్ని చాటుతుంది. ప్రియాంకా కూడా రాయ్‌బరేలీ, అమేథీలలో తన తల్లి, సోదరుడి కోసం నిరంతరం కృషి చేస్తూ, పార్టీ కార్యకర్తల మధ్య విభేదాలను సమన్వయం చేసేందుకు తన వంతు కృషి చేశారు. వీరి ఈ త్యాగ గుణం, ఒకరి విజయం కోసం మరొకరు వెనక్కి తగ్గడం ద్వారా, రాజకీయాల్లో అరుదైన సోదర బంధానికి ఉదాహరణగా నిలుస్తుంది.రాహుల్, ప్రియాంకా బంధం కేవలం రాజకీయ సహకారానికే పరిమితం కాదు, ఇది వ్యక్తిగత స్థాయిలో కూడా లోతైన ప్రేమను ప్రతిబింబిస్తుంది. రాహుల్ తన సోదరి కోసం వయనాడ్ స్థానాన్ని వదులుకోవడం, ప్రియాంకా తన సోదరుడి ఎన్నికల ప్రచారాల్లో అండగా నిలవడం, ఈ చర్యలు వారి పరస్పర గౌరవాన్ని, ప్రేమను చాటుతాయి. వారి త్యాగాలు, కాంగ్రెస్ పార్టీ బలోపేతం కోసం, సమాజ సేవ కోసం చేసిన కృషి, వారి బంధానికి గుర్తుగా నిలుస్తాయి.మొన్నటి వరకు షర్మిల, ప్రస్తుతం కల్వకుంట్ల కవిత రాజకీయ వారసత్వం కోసం అంతర్గత విషయాలను బయట పెడుతున్నారు. పార్టీలో చిచ్చుర పడుతున్నారు. అయితే వారసత్వ రాజకీయాలపై తరచూ విమర్శలు వచ్చినప్పటికీ, రాహుల్, ప్రియాంకా తమ నాయకత్వంతో ఆ విమర్శలను తిప్పికొడుతున్నారు. అధికార దాహం కంటే, పార్టీ లక్ష్యాలను సమాజ సేవను ప్రాధాన్యతగా భావించే వీరి వైఖరి రాజకీయ నాయకులకు ఆదర్శంగా నిలుస్తుంది. ప్రియాంకా ఉత్తర ప్రదేశ్‌లో మహిళా సాధికారత కోసం "లడ్కీ హూం, లడ్ సక్తీ హూం" ప్రచారం, రాహుల్ గాంధీ భారత్ జోడో యాత్ర ద్వారా సామాజిక సామరస్యం కోసం చేసిన కృషి వీరి నీతి ఆధారిత రాజకీయాలకు నిదర్శనం.

# కవిత వెనుక మాస్టర్ మైండ్ ఎవరు...

హైదరాబాద్, మే 31,బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత వెనక ఎవరున్నారు? ఆమె సొంత నిర్ణయాలే వెనక ఉండి ఎవరైనా నడిపిస్తున్నారా? అన్న అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. కవిత సోదరుడిపైనే తిరుగుబాటు చేసేంత పరిస్థితి ఎందుకొచ్చిందన్న దానిపై బీఆర్ఎస్ నేతలు ఆరా తీస్తున్నారు. కవిత వెనక ఏ పార్టీ నేతలు అయినా ఉన్నారా? లేక తమ పార్టీలో ఉన్న నేతలే బ్యాక్ ఉండి ప్రోత్సహిస్తున్నారన్న సందేహం అందరిలోనూ కలుగుతుంది. బీఆర్ఎస్ లో కేసీఆర్ తర్వాత కేటీఆర్ లీడర్ అన్నది అందరికీ దాదాపు రెండేళ్ల క్రితమే క్లారిటీ వచ్చింది. అయితే ఇప్పుడు కవిత బరస్ట్ అవ్వడానికి కారణాలు ఏంటన్న దానిపైనే అనేక అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. కల్వకుంట్ల కవితను ఈడీ అధికారులు అరెస్ట్ చేయడానికి వచ్చినప్పుడు కూడా కేటీఆర్ కవిత ఇంటికి వెళ్లారు. అక్కడే ఉండి ఈడీ అధికారులతో వాగ్వాదానికి కూడా దిగారు. ఇక కవిత తీహార్ జైలులో ఉన్న సమయంలో అనేక సార్లు ఢిల్లీ వెళ్లి కలసి వచ్చారు. న్యాయవాదులతోనూ బెయిల్ కోసం కేటీఆర్ హస్తినకు బయలుదేరి వెళ్లారు. జైలు నుంచి బయటకు వచ్చినప్పుడు కూడా కేటీఆర్ అక్కడే ఉండి ఇంటికి తీసుకు వచ్చారు. ఇంత బాగా ఉన్న అన్నా చెల్లెళ్ల అనుబంధానికి గండి ఎక్కడ పడిందన్న దానిపైనే అందరికీ సందేహాలు తలెత్తుతున్నాయి. తీహార్ జైలులో ఉన్నప్పుడే బీజేపీలో విలీనం చేయాలన్న ప్రతిపాదన వచ్చిందని, దానిని వ్యతిరేకించానని కవిత చెప్పే విషయం కూడా నమ్మశక్యంగా లేదంటున్నారు. కేసీఆర్ ఉద్యమ పార్టీగా పెట్టి తర్వాత దానిని జాతీయ పార్టీగా మార్చింది విలీనం చేయడానికి కాదు గదా? అన్న ప్రశ్న తలెత్తుతుంది. బీజేపీలో విలీనం చేస్తే కేసీఆర్ కు వచ్చే ప్రయోజనం ఏంటో అర్థం కూడా కావడం లేదు. బీజేపీలో ఒక నాయకుడిగానే మారతారు. మహా అయితే కేంద్రంలో మంత్రిపదవి దక్కుతుంది. రాష్ట్రం వారి చేతుల్లోకి పెట్టడానికి ఏ ప్రాంతీయ పార్టీ నేత అయినా ఎందుకు మొగ్గు చూపుతారన్న అనుమానం అందరిలోనూ కలుగుతుంది. అందులోనూ బీఆర్ఎస్ కు క్షేత్రస్థాయిలో బలమైన క్యాడర్ ఉంది. ఓటు బ్యాంకు ఉంది. అంతకు మించి కేసీఆర్ అనే శక్తి ఉంది. వీటన్నింటినీ కాదని కమలం పార్టీలో కలిపేయడానికి కేసీఆర్ ఏం రాజకీయ అనుభవం లేని నేత కాదు గదా? అన్న ప్రశ్నకు మాత్రం సమాధానం దొరకడం లేదు. కవిత తాను బయటకు వెళ్లడానికి ఈ సాకు చెబుతున్నారన్న అభిప్రాయం కూడా కార్యకర్తల్లో ఏర్పడింది. గత కొద్ది రోజులుగా జరుగుతున్న పరిణామాలు చూస్తుంటే ఇది కేవలం రాజకీయ పదవుల కోసం కాదని, ఆస్తి విషయాలుకూడా అయి ఉండవచ్చన్న సందేహాలు అందరిలోనూ కలుగుతున్నాయి. అయితే ఆ విషయం బయటకు చెప్పకుండా ఇలా బీజేపీలో విలీనం చేస్తారని బురద జల్లి బయటకు వెళ్లిపోవడానికి కవిత ఏమైనా ప్లాన్ వేశారా? అన్న అనుమానం అయితే అందరిలోనూ కలుగుతుంది. కేసీఆర్ నేరుగా రంగంలోకి దిగి కవితతో మాట్లాడితే ఇవన్నీ సమసిపోతాయని అంటున్నప్పటికీ కవిత చేసిన వ్యాఖ్యలు మాత్రం అన్నా చెల్లెళ్ల మధ్య గ్యాప్ మాత్రం కంటిన్యూ అవుతుందన్న విశ్లేషణలు వెలువడుతున్నాయి.

## కిన్నెరసాని గిరిజన గురుకుల పాఠశాలలో శ్రమదానం

### పాల్గొన్న మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి, ఏఐసిసి ఇన్చార్జ్ మీనాక్షి నటరాజన్..

భద్రాద్రి కొత్తగూడెం,పాల్వంచ మండలం, కిన్నెరసానిలోని గిరిజన సంక్షేమ ఆదర్శ క్రీడల పాఠశాలలో మూడు రోజుల పాటు జరిగిన తెలంగాణ కాంగ్రెస్ బునియాది ఆదివాసి కార్యకర్తల సమ్మేళనం ముగింపు కార్యక్రమానికి రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డితో పాటు పలువురు ముఖ్య నాయకులు హాజరయ్యారు.రాష్ట్రంలోని మారుమూల గిరిజన ప్రాంతాల్లో శ్రమదానం చేయాలనే సంకల్పంలో భాగంగా కిన్నెరసాని గిరిజన గురుకుల పాఠశాలలో ఈ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి, ఇతర ప్రముఖులు పాఠశాల పరిసరాలను శుభ్రం చేసి, శ్రమదానంలో చురుకుగా పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారిలో ఏఐసీసీ ఇన్చార్జి మీనాక్షి నటరాజన్, ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురాంరెడ్డి, మహబూబాబాద్ ఎంపీ బలరాం నాయక్, ఎమ్మెల్యేలు జారే ఆదినారాయణ, తెల్లం వెంకట్రావు, రామచంద్రనాయక్, పాయం వెంకటేశ్వర్లు ఉన్నారు.

## లక్షకు లక్ష అంటూ చీటింగ్

హైదరాబాద్, మే 31, స్టాక్ మార్కెట్లో డబ్బుల పంట పండుతోంది.. లక్ష పెడితే.. కొద్ది రోజుల్లోనే లక్ష వస్తాయి.. లక్షకు లక్ష అని ఓ కంపెనీ ఆశచూపడంతో అమాయకులు నిండా మునిగిపోయారు. నిజమేనని నమ్మకుని ఇళ్లు, ఒళ్లు గుల్ల చేసుకుని సంపాదించుకున్న సొమ్ము, మరికాస్త అప్పులు చేసి పెట్టుబడిగా పెట్టారు. ఇప్పుడు తమకు న్యాయం చేయాలని పోలీసుల వద్దకు పరుగులు పెడుతున్నారు. మేడ్చల్ జిల్లాజీడిమెట్ల పియస్ పరిదిలోని చింతల్ లో కొద్ది రోజుల కిందట ది పెంగ్విన్ పేరుతో ఓ కంపెనీ ఏర్పాటయింది. తాము స్టాక్ మార్కెట్ ట్రేడింగ్ చేస్తామని .. ప్రచారం చేసుకుంది. తమ వద్ద పెట్టుబడి పెడితే లక్ష రూపాయలకు లక్ష లాభం ఇస్తామని చెప్పి 1500మంది కస్టమర్ల వద్ద 150 కోట్లు వసూలుచేశారు. ఇప్పుడు లక్షకు లక్షకాదు కదా..అసలు కూడా ఇవ్వకుండా పరారయ్యారు. మోసపోయామని గ్రహించి జీడిమెట్ల పియస్ కి భాదితులు క్యూ కట్టారు. చింతల్, గణేష్‌నగర్‌లో 'ది పెంగ్విన్ సెక్యూరిటీస్' అనే పేరుతో కొందరు ఒక సంస్థను ఏర్పాటు చేశారు. కాస్త హైఫైగా ఏర్పాటు చేసిన సంస్థ గురించి అక్కడి స్థానికుల్లో గొప్పగా ప్రచారం చేయించుకున్నారు. స్టాక్ మార్కెట్లలో కోట్లు సంపాదించారని ప్రచారం చేసుకున్నారు. స్టాక్ మార్కెట్లో పెట్టుబడులు పెడితే తక్కువ కాలంలోనే మంచి రాబడి వస్తుందని అందర్నీ నమ్మించారు. తాము పెట్టిన పెట్టుబడికి కోట్లు సంపాదించామని ఇంకా ఎక్కువ పెట్టుబడి పెడితే ఇంకా ఎక్కువ వస్తుందని..అందుకే జనాల సొమ్ముతో పెట్టుబడులు పెట్టాలనుకుంటున్నామని చెప్పారు. మొదట్లో పెట్టుబడులు పెట్టిన వారికి ఆకర్షణీయమైన పథకాలతో తిరిగి డబ్బులు ఇచ్చారు. అలా డబ్బులు పొందిన వారు ప్రచారం చేయడమే కాదు.. మరికొంత సొమ్ము వవేసి అక్కడే జమ చేయడం ప్రారంభించారు. కొద్దిరోజులు పోయాక తమ వద్ద వారి సొమ్ము పేరుకుపోయిందని.. అంతా స్టాక్స్ లో పెడుతున్నామని భారీగా పెరుగుతోందని నమ్మిస్తూ వచ్చారు. అయితే కొద్ది రోజులుగా ఎవరికీ డబ్బులు తిరిగి ఇవ్వడం లేదు. అప్పటికే వీరి మాయమాటలు నమ్మిన సుమారు 1,500 మంది అమాయకులు తమ కష్టార్జితాన్ని ఈ సంస్థలో పెట్టుబడులుగా పెట్టారు. హఠాత్తుగా ఓ రోజు బోర్డు తిప్పేశారు.మదుపర్లకు నమ్మకం కలిగించేందుకు వారికి బాండ్ల రూపంలో కొన్ని పత్రాలను కూడా సంస్థ నిర్వాహకులు అందజేశారు. అవి ఎందుకు పనికి రావని తేలిపోయింది. బాధితుల నుంచి అందిన ఫిర్యాదుల మేరకు జీడిమెట్ల పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

# ట్రావెల్ జ్యోతి, బయ్యాకు సంబంధాలు..

## ఆరా తీస్తున్న అధికారులు

హైదరాబాద్, మే 31,ప్రముఖ తెలుగు వ్లాగర్, బైక్ రైడర్, యూట్యూబర్ భయ్యా సన్నీ యాదవ్‌ను జాతీయ దర్యాప్తు సంస్థ(ఎన్ఐఏ) అధికారులు చెన్నైలో అరెస్టు చేశారు. సన్నీ యాదవ్ అరెస్టు.. ఒక్కసారిగా అతని స్వగ్రామం నూతనకల్‌లో కలకలం రేపింది. సన్నీ యాదవ్ అరెస్టుపై ఎన్ఐఏ ఎలాంటి అధికారిక ప్రకటన చేయలేదు. దీంతో బైక్ రైడర్ సన్నీ యాదవ్ ఆచూకీ పై తల్లిదండ్రుల ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. సూర్యాపేట జిల్లా నూతనకల్ మండల కేంద్రానికి చెందిన భయ్యా రవీందర్, అనూష దంపతుల కుమారుడు సన్నీ యాదవ్. చిన్నతనం నుంచే బైక్ లను నడపడం సరదా. ఈ సరదాతోనే వ్లాగింగ్ మీద ఆసక్తి పెంచుకున్నాడు. 2016 నుండి దేశంలోని వివిధ ప్రాంతాలకు బైక్ పై రైడింగ్ చేసి వీడియోలను పోస్ట్ చేసేవాడు. 2019లో 21 రోజుల్లోనే బైక్ పై లద్దాఖ్‌కు యాత్ర చేశాడు. ఆ యాత్రతో సబ్‌స్క్రైబర్ల సంఖ్య ఒక్క సారిగా మూడు లక్షలకు చేరుకుంది. దాంతో.. పూర్తిస్థాయి వ్లాగర్‌గా మారిపోయి 2019లో నేపాల్‌కు వెళ్లి.. తొలి విదేశీ యాత్రను పూర్తి చేశారు. ఇలా అనతికాలంలోనే బాగా ఫేమస్ అయ్యాడు.. అయితే.. ఈ ఏడాది మార్చిలో రాష్ట్ర వ్యాప్తంగా యూట్యూబర్లు బెట్టింగ్ యాప్స్ ప్రమోట్ చేస్తున్నారని కొందరు పోలీసులకు ఫిర్యాదు చేశారు. దీంతో బెట్టింగ్ యాప్స్‌ను ప్రమోట్ చేసిన కారణంగా బయ్యా సన్నీ యాదవ్‌పై మార్చి 5వ నూతనకల్ పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు అయింది. అదే సమయంలో కొందరు యూట్యూబర్లను పోలీసులు అదుపులోకి తీసుకొని విచారించారు. అయితే సన్నీ యాదవ్ విదేశాల్లో ఉండడంతో పోలీసులు పోలీసులు లుకౌట్ సర్క్యులర్ కూడా జారీ చేశారు. దీంతో సన్నీ యాదవ్ దుబాయ్ నుంచి పాకిస్తాన్ కు వెళ్లాడు. ఆ తర్వాత బెట్టింగ్ యాప్స్ ప్రమోషన్ కేసులో సన్నీ యాదవ్ తల్లిదండ్రులు హైకోర్టులో ముందస్తు బెయిల్ తీసుకున్నారు.పహల్గామ్ ఉగ్ర దాడి జరిగిన సమయంలో బైక్ రైడర్, యూట్యూబార్ సన్నీ యాదవ్ పాక్ లోనే ఉన్నాడు. పహల్గాం ఉగ్రదాడి తర్వాత భారత్ 'ఆపరేషన్ సిందూర్'ను చేపట్టిన నేపథ్యంలో భారత్ పాక్ ల మధ్య ఉద్రిక్తతలు నెలకున్నాయి. దేశంలోని కొందరు యూట్యూబర్లు స్పై గా పనిచేస్తూ భారత రహస్యాలన్నింటినీ పాక్ కు చేరవేస్తున్నారని ఎన్ఐఏ అధికారులు అనుమానించారు. దీంతో దేశంలోని కొందరు యూట్యూబర్లపై ఫోకస్ పెట్టారు. యూట్యూబర్ జ్యోతి మల్హోత్రా, మరో 11 మందినీ ఎన్ఐఏ అరెస్టు చేసింది. మరికొందరు యూట్యూబర్లపై నిఘా పెంచింది. పాకిస్తాన్ నుండి సన్నీ యాదవ్ రెండు వారాల క్రితం ఇండియా వచ్చాడు. పాక్ లో పర్యటించిన వీడియోలను తన యూట్యూబ్ ఖాతాలో పోస్టు చేశాడు. సన్నీ యాదవ్ తన పాకిస్థాన్ ట్రిప్‌పైనా పెద్ద ఎత్తున ప్రచారం చేసుకున్నాడు..ఇదేంది భయ్యా ఇది. ఇదెక్కడ చూడలే. ఓవైపు మనదేశం పాకిస్తాన్.. దాని తీవ్రవాదంతో పోరాడుతుంటే.. నువ్వేమో బైక్ వేసుకుని పాక్‌కు వెళ్లి నీ జీవితాశయం నెవేరిందని తెగ హైప్ ఇస్తున్నావు! ఓవైపు భారత స్త్రీలు తమ సింధూరాలు కోల్పోయి.. క్షోభను అనుభవిస్తుంటే.. నువ్వు పనీర్ రోటీలు తింటూ ఎంజాయ్ చేస్తున్నావు. పాక్ ఉగ్రవాదంతో మనం పోరాడుతుంటే.. వారి దేశంలో సైట్ సీయింగ్ ముఖ్యమైపోయిందా సన్నీ. ఇది ఒకరి ఆవేదన కాదు.. యూట్యూబ్‌లో బయ్యా సన్నీ యాదవ్ పాకిస్తాన్ టూర్ వీడియోల కింద వస్తున్న వందలాది కామెంట్లు. ఇటీవల అతడు తన మోటార్‌బైక్ మీద పాకిస్తాన్ వెళ్లడం పెద్ద ఇష్యూ అయిందిపాక్ వెళ్లి వచ్చిన బైక్ రైడర్ సన్నీ యాదవ్ పై నిఘా ఉంచిన ఎన్ఐఏ అధికారులు ఈనెల 29వ తేదీన చెన్నైలో అరెస్టు చేశారు. పాక్ సందర్శనకు గల కారణాలపై విచారణ జరిపేందుకు ఎన్ఐఏ అధికారులు అతడిని చేసినట్లు తెలిసింది. సన్నీ యాదవ్ అసలు పాకిస్థాన్‌కు ఎందుకు వెళ్లాడు? ఉద్రిక్తతల తరుణంలో శత్రుదేశాన్ని సందర్శించడానికి కారణమేంటి? పాక్ లో ఏయే ప్రాంతాల్లో సన్నీ యాదవ్ సందర్శించాడు..? ఎవరిని కలిశాడు..? ఎందుకు కలిశాడు అనే కోణంలో అతడిని విచారిస్తున్నట్లు సమాచారం.. ఇప్పటికే అరెస్టైన పాక్ గూఢచారి జ్యోతి మల్హోత్రా కేసులో సన్నీ పేరును కూడా పరిశీలిస్తున్నట్లు సమాచారం.. ఆమెతో సన్నీకి ఏమైనా సంబంధాలు ఉన్నాయా అనే కోణంలో దర్యాప్తు కొనసాగుతోంది. భద్రతా సంస్థలు సన్నీ మొబైల్, కమ్యూనికేషన్ చరిత్రను విశ్లేషిస్తున్నట్లు తెలుస్తోంది..యూట్యూబ్, బైక్ రైడర్ సన్నీ యాదవ్ అరెస్టుపై అతడి తల్లిదండ్రులు, స్నేహితులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈనెల 29వ తేదీన చెన్నైలోని తన ఇంటి నుండి ఐదుగురు వ్యక్తులు మఫ్టీలో సన్నీ యాదవ్ ను తీసుకెళ్లారని అతని స్నేహితుడు చెర్రీ చెబుతున్నాడు. సన్నీ యాదవ్ ను దేశద్రోహిగా చిత్రీకరించే ప్రయత్నం చేస్తున్నారని చెర్రీ చెబుతున్నాడు. ఎన్ఐఏ

అధికారులు అరెస్టు చేస్తే.. తమకు సమాచారం ఇవ్వాలని అతని తల్లిదండ్రులు కోరుతున్నారు. తమ కొడుకు దేశభక్తి కలిగినవాడని, ఉగ్రవాదులతో ఎలాంటి సంబంధాలు లేవని తండ్రి రవీందర్ వాపోతున్నాడు. కేవలం బైక్ రైడర్ గా మాత్రమే పాక్ ను సందర్శించాడని చెబుతున్నాడు. తన కుమారుడిని ఎన్ఐఏ అధికారులు అరెస్టు చేశారా..? లేక మరెవరైనా ఎత్తుకెళ్లారనే ఆందోళనను వ్యక్తం చేశారు. తన కొడుకు ఆచూకీ చెప్పకపోతే న్యాయస్థానాన్ని ఆశ్రయిస్తానని రవీందర్ చెబుతున్నాడు. హైకోర్టులో హెబియస్ కార్పస్ రిట్ వేస్తామని చెప్పారు.

# ఈటెల, హరీష్ భేటీ..

## కాళేశ్వరం వ్యవహారమేనా



హైదరాబాద్, మే 31,cకాళేశ్వరం కమిషన్ ఎదుట వీరంతా కూడా హాజరవుతారని వార్తలు వస్తున్న నేపథ్యంలో తెలంగాణ రాజకీయాలలో సంచలనం నెలకొంది. అయితే దీనికంటే ముందు ఇటీవల ఎర్రవల్లి లోని తన వ్యవసాయ క్షేత్రంలో హరీష్ రావుతో కెసిఆర్ భేటీ అయ్యారు. గంటలపాటు మంతనాలు జరిపారు. ఆ తర్వాత విశ్రాంత ఇంజనీర్లతో కూడా భేటీ అయ్యారు. నాడు కాళేశ్వరం ఎత్తిపోతల పథకంలో చోటుచేసుకున్న పరిణామాలపై చర్చించారు. అయితే మొదట్లో కాళేశ్వరం కమిషన్ ఎదుట విచారణకు కేసిఆర్ హాజరుకాబోరని గులాబీ మీడియా వార్తలు ప్రచురించింది. ఆ తర్వాత కేసీఆర్ మనసు మార్చుకోవడంతో.. ఆయన విచారణకు హాజరవుతారని చెప్పింది. ఇక హరీష్ రావు, కెసిఆర్ భేటీ కావడం సంచలనం సృష్టించింది. అయితే దీనికంటే సంచలనమైన వార్తను.. సంచలనమైన విషయాలను వెల్లడించారు తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్.నాటి ప్రభుత్వంలో మంత్రిగా పనిచేసిన ఈటెల రాజేందర్ కు కూడా కాళేశ్వరం కమిషన్ నోటీసులు జారీ చేసింది. ఈ నేపథ్యంలో మొన్న షామీర్ పేట లోని ఓ వ్యవసాయ క్షేత్రంలో హరీష్ రావు, ఈటల రాజేందర్ రహస్యంగా కలుసుకున్నారని పిసిసి ప్రెసిడెంట్ మహేష్ కుమార్ గౌడ్ ఆరోపించారు.. అనంతరం వాళ్ళిద్దరూ కేసీఆర్ తో మాట్లాడారని విమర్శించారు. కాళేశ్వరం కమిషన్ ఎదుట హాజరయ్యే ముందు వారిద్దరు అనేక విషయాలు చర్చించుకున్నారని.. అత్యంత రహస్యంగా ఈ భేటీ జరిగిందని.. నాడు కాళేశ్వరం ఎత్తిపోతల పథకం నిర్మాణంలో అడ్డగోలుగా అక్రమాలకు పాల్పడ్డారని మహేష్ కుమార్ గౌడ్ ఆరోపించారు. వారిద్దరు పైకి ప్రత్యర్థులుగా కనిపిస్తున్నారని.. కానీ లోపల మాత్రం ఒకటేనని మహేష్ కుమార్ గౌడ్ ఆరోపించారు. " కాళేశ్వరం విషయంలో కమిషన్ కు వాస్తవాలు చెప్పి ఈటెల రాజేందర్ మోడీ మనిషి అనిపించుకుంటారా లేదా కెసిఆర్ కు అనుకూలంగా చెప్పి బిజెపి వ్యతిరేకి అనిపించుకుంటారా"అనేది ఈటెల రాజేందర్ తేల్చుకోవాలని మహేష్ కుమార్ గౌడ్ సవాల్ విసిరారు..కాళేశ్వరం పథకం నిర్మాణంలో ఇష్టానుసారంగా వ్యవహరించారు. అక్రమాలకు పాల్పడ్డారు. దాని ఫలితమే ప్రస్తుతం ఈ పర్యవసనాలు. ఇవన్నీ కూడా ప్రజలకు కనిపిస్తున్నాయి. అందువల్లే కాళేశ్వరం కమిషన్ విచారణకు హాజరుకావాలని నోటీసులు పంపింది. తద్వారా నాటి ప్రభుత్వ పెద్దల అవినీతి ప్రజల ముందు బహిర్గతమవుతుంది.. ఇదంతా కూడా మేము కక్షతో చేస్తున్నది కాదు. ప్రజలకు వాస్తవాలు తెలియాలనే కమిషన్ విచారణకు హాజరు కావాలంటున్నది.. ఈ వ్యవహారంలో ఇప్పటికే మామా అల్లుడు తీవ్రస్థాయిలో చర్చలు సాగించారు. చివరికి కమిషన్ ఎదుట విచారణకు హాజరు కాకపోతే ఇజ్జత్ పోతుందని భావించి వస్తున్నారని" మహేష్ కుమార్ గౌడ్ ఆరోపించారు.

# గులాబీని దూరం పెట్టేసిన కవిత

అదిలాబాద్, మే 31, బీఆర్ఎస్ నాయకులు మీడియాతో మాట్లాడినా, ప్రజల్లోకి వెళ్లి ఏదైనా కార్యక్రమాలు చేసినా, లేక పార్టీ కార్యక్రమాలు చేపట్టినా తప్పనిసరిగా ధరించేది బీఆర్ఎస్ కండువానే! ఈ విషయంలో సందేహం లేదు. ఏదైనా మర్చిపోతే తప్ప, లేకపోతే నాయకులు ఎంతటి వారైనా, ఎంత ఉన్నత పదవిలో ఉన్నా ఖచ్చితంగా కండువా వేసుకోవాలనీ గతంలో కేసీఆర్ కూడా ఆదేశించారు. అలా చేయకపోతే వారిని పార్టీ నాయకులుగా ఎలా గుర్తించాలని ఆయన కఠినంగానే హెచ్చరించారుదీనికి కారణం ఉంది. తొలి విడత ప్రభుత్వం ఏర్పాటు చేసిన తర్వాత కొందరు ధిక్కార స్వరం వినిపించారు. అయినా పార్టీలోనే ఉన్నారు. కానీ వారు కండువాను విస్మరించారు. తద్వారా తమ నిరసనను పార్టీ నాయకుడికి చెప్పాలన్నదే వారి వ్యూహం అయి ఉండొచ్చు. కానీ కేసీఆర్ ఈ విషయంలో స్పష్టమైన సంకేతాలు ఇచ్చారు. "మీరు ఏం చేసినా కండువా వేసుకోండి. అదే మనకు గుర్తింపు. మీరు మర్చిపోయానని చెబితే కేసీఆర్ క్షమిస్తాడు, కానీ తెలంగాణ సమాజం క్షమించదు," అని అన్నారు.కట్ చేస్తే? తాజాగా కేసీఆర్ కుమార్తె కవిత కండువాను పక్కన పెట్టారు. గురువారం ఆమె మీడియాతో చిట్‌చాట్ చేసినప్పుడు కానీ, అదే సమయంలో కొందరు యువకులు తెలంగాణ జాగృతిలో చేరినప్పుడు కానీ, ఆమె వారికి జాగృతి జెండాలనే కప్పారు తప్ప, బీఆర్ఎస్ జెండాలను మెడలో వేయలేదు. తాను కూడా వేసుకోలేదు. వాస్తవానికి గులాబీ వర్ణంలో మెరిసిపోయే బీఆర్ఎస్ కండువాపై కేసీఆర్, కారు గుర్తులు ముద్రించి ఉంటాయి. వీటిని ధరించడం నాయకులు గౌరవంగా కూడా భావిస్తారు.ఇక తాజాగా మంచిర్యాలలో పర్యటిస్తున్న సమయంలో కూడా కవిత బీఆర్ఎస్ కండువాను పక్కన పెట్టారు. ఢిల్లీ మద్యం పాలసీ కేసులో అరెస్టై తాను జైల్లో ఉన్నప్పుడు బిజెపి లో కలుపుతామనీ పార్టీ నేతలు కొందరు చెప్పారు. అయితే బీజేపీలో బీఆర్ఎస్ విలీనానికి నేను అప్పుడే ఒప్పుకోలేదు. ఇప్పుడు ఎందుకు ఆ నిర్ణయాన్ని సమర్థిస్తాను. పార్టీ అధినేత కేసీఆర్ కు తాను లెటర్ రాయడం లో నా తప్పేం లేదన్నారు. తన తండ్రి కేసీఆర్ ను కలిసే అవకాశం వచ్చింది , కానీ కలవలేకపోయాను. ఈ క్రమంలో ఆయనకు కొన్ని విషయాలు స్పష్టం చేసేందుకు లేఖ రాసినట్లు స్పష్టం చేశారు. కేసీఆర్ తనకు అధినేత, గురువు అని.. పార్టీ అధినేతకు తాను గతంలో పలు లేఖలు రాసినట్లు తెలిపారు. కానీ వాటిని వదిలిపెట్టి, కేవలం ఈ లెటర్ బయటికి తెచ్చిన వారు ఎవరు, ఈ కుట్ర వెనుక ఉన్న వారిని పట్టుకోండి అని ఛాలెంజ్ విసిరారు.మంచిర్యాలలో జరుగుతున్న వివాహానికి వెళ్తున్న సందర్భంగా కవిత పెద్దపల్లి పట్టణంలో అయ్యప్ప టెంపుల్ చౌరస్తా వద్ద ఆగారు. అక్కడ తెలంగాణ తల్లి విగ్రహానికి పూల మాల వేశారు. పెద్దపల్లిలో ఎమ్మెల్సీ కవితకు పెద్దపల్లి నియోజకవర్గం ఃఖీా నాయకురాలు దాసరి ఉష ఘన స్వాగతం పలికారు. ఆమె వెంట బీఆర్ఎస్ నాయకులు జెడ్పీటీసీలు, ఎంపీటీసీలు, కౌన్సిలర్ లు, వార్డ్ మెంబర్లు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.ఆమె తెలంగాణ తల్లి విగ్రహానికి పూలమాలలు సమర్పించినప్పుడు కానీ, యువకులతో ముచ్చటించేప్పుడు కానీ ఎక్కడా బీఆర్ఎస్ కండువా ఆమె మెడలో కనిపించలేదు. మరి ఆమె ఉద్దేశపూర్వకంగానే ఇలా చేశారా? లేక మరిచిపోయారా? అనేది చర్చగా మారింది. మరిచిపోయినా, ఉద్దేశపూర్వకంగా చేసినా? కేసీఆర్ గతంలో చెప్పినట్లు అది సీరియస్ మ్యాటరే. సో? ఏం జరుగుతుందో చూడాలి.

# ఓబులాపురం మైన్స్..విచారణకు దూరంగా ముగ్గురు న్యాయమూర్తులు


హైదరాబాద్, మే 31,ఓబుళాపురం మైనింగ్ కంపెనీ కేసు ఆంధ్రప్రదేశ్‌లోని అనంతపురం జిల్లాలో అక్రమ మైనింగ్‌కు సంబంధించిన ఒక ప్రముఖ కేసు. ఈ కేసులో గాలి జనార్ధన్ రెడ్డి, బీవీ. శ్రీనివాసరెడ్డి, ఓఎంసీ కంపెనీ, మెఫజ్ ఖాన్, వీడీ.రాజగోపాల్‌లపై సీబీఐ కోర్టు మే 6, 2025న ఏడేళ్ల జైలు శిక్ష విధించింది.తెలంగాణ హైకోర్టు చరిత్రలో ఒక అసాధారణ సంఘటన చోటుచేసుకుంది. ఒకే కేసు విచారణ నుంచి ఒకే రోజు ముగ్గురు న్యాయమూర్తులు తప్పుకోవడం ఈ కోర్టు ఆవిర్భావం నుంచి ఇదే మొదటిసారి. ఓబుళాపురం మైనింగ్ కంపెనీ (ఓఎంసీ)కి సంబంధించిన అక్రమ మైనింగ్ కేసులో దోషులు దాఖలు చేసిన బెయిలు పిటిషన్ల విచారణ నుంచి జస్టిస్ కె. శరత్, జస్టిస్ అలిశెట్టి లక్ష్మీనారాయణ, జస్టిస్ నగేశ్ భీమపాకలు తమను తాము తప్పించుకున్నారు. ఈ సంఘటన న్యాయవ్యవస్థలో నీతి, నిష్పాక్షికత, విచారణ పారదర్శకతను నిర్ధారించేందుకు న్యాయమూర్తులు తీసుకునే నిర్ణయాల గురించి మరోసారి చర్చను రేకెత్తించింది.ఓబుళాపురం మైనింగ్ కంపెనీ కేసు ఆంధ్రప్రదేశ్‌లోని అనంతపురం జిల్లాలో అక్రమ మైనింగ్‌కు సంబంధించిన ఒక ప్రముఖ కేసు. ఈ కేసులో గాలి జనార్ధన్ రెడ్డి, బీవీ. శ్రీనివాసరెడ్డి, ఓఎంసీ కంపెనీ, మెఫజ్ ఖాన్, వీడీ.రాజగోపాల్‌లపై సీబీఐ కోర్టు మే 6, 2025న ఏడేళ్ల జైలు శిక్ష విధించింది. ఈ తీర్పును సవాలు చేస్తూ, దోషులు తెలంగాణ హైకోర్టులో అప్పీళ్లు దాఖలు చేశారు, శిక్షను సస్పెండ్ చేయాలని, బెయిలు మంజూరు చేయాలని కోరారు. గాలి జనార్దన్ రెడ్డి తన శిక్షను పూర్తిగా రద్దు చేయాలని కూడా అభ్యర్థించారు. ఈ కేసు రాజకీయ, ఆర్థిక, న్యాయపరమైన దృష్టితో అత్యంత సునిశితమైనది. గాలి జనార్దన్‌రెడ్డి, కర్ణాటకలో బీజేపీకి చెందిన మాజీ మంత్రి, ఈ కేసులో ప్రధాన దోషిగా ఉన్నారు, ఇది ఈ కేసును మరింత గమనార్హంగా చేసింది. అక్రమ మైనింగ్ ఆరోపణలు, సీబీఐ దర్యాప్తు, మరియు దీని రాజకీయ ప్రభావం ఈ కేసును దేశవ్యాప్తంగా చర్చనీయాంశంగా మార్చాయి., ఓబుళాపురం మైనింగ్ కేసుకు సంబంధించిన బెయిలు పిటిషన్ల విచారణ తెలంగాణ హైకోర్టులో మూడు వేర్వేరు బెంచ్‌ల ముందుకు వచ్చింది. ఈ రోజు జరిగిన సంఘటనలు ఇలా ఉన్నాయి.జస్టిస్ కె. శరత్: ఉదయం కోర్టు సమావేశమైన వెంటనే, ఈ కేసు జస్టిస్ కె. శరత్ బెంచ్ ముందుకు వచ్చింది. అయితే, జస్టిస్ శరత్ విచారణ చేపట్టకుండా, ఈ కేసును మరో న్యాయమూర్తి బెంచ్‌కు బదిలీ చేయాలని రిజిస్ట్రీకి ఆదేశించారు.జస్టిస్ అలిశెట్టి లక్ష్మీనారాయణ: అనంతరం, పిటిషన్లు జస్టిస్ అలిశెట్టి లక్ష్మీనారాయణ బెంచ్ ముందుకు వచ్చాయి. సాయంత్రం 7 గంటల సమయంలో విచారణ ప్రారంభం కాగానే, ఈ న్యాయమూర్తి కూడా విచారణ నుంచి తప్పుకున్నారు, మరో బెంచ్‌కు బదిలీ చేయాలని సూచించారు.జస్టిస్ నగేశ్ భీమపాక: చివరగా, ఈ కేసు సీనియర్ న్యాయమూర్తి జస్టిస్ నగేశ్ భీమపాక బెంచ్ ముందుకు వచ్చింది. న్యాయవాదులు ఇద్దరు న్యాయమూర్తులు ఇప్పటికే తప్పుకున్నారని, ఈ కేసును విచారించాలని అభ్యర్థించారు.

# ఎర్త్ ఎవరికి..బెర్త్ ఎవరికి...ఆ నలుగురికి చెక్...

హైదరాబాద్, మే 31, తెలంగాణ కాంగ్రెస్‌లో పదవుల భర్తీ డైలీ ఎపిసోడ్ అయిపోయింది. రోజుకో ట్విస్ట్..క్లైమాక్స్‌లో ఇంటర్వెల్ రేంజ్‌లో ఏదో ఒక అడ్డంకి వచ్చి పడుతూనే ఉంది. అయితే ఈసారి అన్నింటినీ క్లియర్ చేస్తూ పార్టీ అధిష్టానం ముందుకెళ్తోందట. జూన్ మొదటి వారంలో క్యాబినెట్ విస్తరణ చేయాలని ఫిక్స్ అయినట్లు పార్టీ వర్గాల టాక్. అందుకు అనుగుణంగా పార్టీ కమిటీలను కూడా ఒక్కొక్కటిగా భర్తీ చేస్తోంది. పార్టీ అతి కీలకమైన పీఏసీతో పాటు అడ్వైజరీ, క్రమశిక్షణ కమిటీ, డీలిమిటేషన్ కమిటీ, సంవిధాన కమిటీలను నియమిస్తూ ఏఐసీసీ ఆదేశాలు జారీ చేసింది. దీంతో మిగతా వాటికి లైన్ క్లియర్ అయ్యిందనే చర్చ పార్టీలో జోరుగా నడుస్తోంది.కమిటీల నియామకంతో క్యాబినెట్ కూర్పుపై ఇన్ డైరెక్ట్‌గా ఇండికేషన్ ఇచ్చినట్లేననే చర్చ పార్టీలో జరుగుతోంది. పార్టీలో అత్యున్నత నిర్ణయాత్మక కమిటీ అయిన పీఏసీలోకి నలుగురు మంత్రులు మినహా అందరికి అవకాశం కల్పించారు. పీఏసీలో క్యాబినెట్ మంత్రులందరూ ప్రత్యేక ఆహ్వానితులుగా ఉంటారని మెన్షన్ చేసినా.. నేరుగా ఆ నలుగురు మంత్రుల పేర్లు లేకపోవడం చర్చకు దారితీస్తోంది.ప్రధానంగా పీఏసీలో కొండా సురేఖ, తుమ్మల నాగేశ్వరరావు, జూపల్లి కృష్ణారావు, కోమటిరెడ్డి వెంకట్ రెడ్డిలకు ఛాన్స్ దక్కలేదు. వీరిలో కొండా సురేఖకు క్యాబినెట్ నుంచి కచ్చితంగా ఉద్వాసన పలుకుతారనే చర్చ బలంగా నడుస్తోంది. అందుకే ఆమె ప్లేస్‌లో పీఏసీ కమిటీలోకి అదే సామాజికవర్గం మున్నూరు కాపుకు చెందిన ఆది శ్రీనివాస్‌కు కమిటీలో చోటు దక్కిందంటున్నారు. దీని ద్వారా మంత్రివర్గంలో కూడా ఆది శ్రీనివాస్‌కు పక్కా ఛాన్స్ ఉంటుందనే టాక్ నడుస్తోంది.ఇక మిగతా మంత్రులు తుమ్మల నాగేశ్వర్‌రావు, జూపల్లి కృష్ణారావు, కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డిలకు ఎందుకు ఛాన్స్ రాలేదనే చర్చ జరుగుతోంది. పీఏసీ కమిటీలో ఛాన్స్ దక్కని మిగతా ముగ్గురు మంత్రులకు చెందిన సేమ్ సామాజిక వర్గం నుంచి ఇతర నేతలకు అవకాశం కల్పించడంలో వ్యూహం ఏమై ఉంటుందనే చర్చ జరుగుతోంది.మంత్రి జూపల్లి సామాజికవర్గానికి చెందిన ప్రేమ్‌సాగర్ రావుకు, కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి సామాజికవర్గానికి చెందిన సుదర్శన్‌రెడ్డికి, తుమ్మల నాగేశ్వరరావు సామాజిక వర్గానికి చెందిన జెట్టి కుసుమ్ కుమార్‌కు ఛాన్స్ దక్కింది. ఇలా వీరికి ఛాన్స్ ఇవ్వడంలో మతలబు ఏంటనేది హాట్ టాపిక్‌గా మారింది. ప్రేమ్‌సాగర్ రావు, సుదర్శన్‌రెడ్డిలు ఎమ్మెల్యేలుగా ఉన్నారు. జెట్టి కుసుమ్ మాత్రం ఏ సభలో కూడా ప్రాతినిధ్యం లేదు. అయితే మంత్రి తుమ్మల పార్టీ కార్యక్రమాల్లో యాక్టివ్‌గా పాల్గొనరు కాబట్టి ఆ ప్లేస్‌లో సీనియర్ నేత జెట్టికి అవకాశం ఇచ్చారనే టాక్ ఉంది.పీఏసీలో మంత్రులకు చోటు కల్పించకపోవడం ఒక చర్చ అయితే..

రాజ్యాంగ బద్ధ పదవుల్లో ఉన్న వారిని పార్టీ పదవుల్లో నియమించడంపై చర్చనీయాంశంగా మారింది. తెలంగాణ ఫైనాన్స్ కమిషన్ ఛైర్మన్‌గా ఉన్న సిరిసిల్ల రాజయ్య, రైతు కమిషన్ మెంబర్‌గా ఉన్న రాములు నాయక్‌కు పీఏసీలో చోటు కల్పించడం చర్చకు దారి తీసింది. రాజ్యాంగ బద్ధ పదవుల్లో ఉన్న ఇద్దరు నేతలను పార్టీ కమిటీల్లోకి తీసుకోవడం ఏంటన్నది కాంగ్రెస్ నేతలకే అర్థం కావటం లేదట. అయితే పీఏసీ కమిటీ లిస్ట్‌లో ఎవరికి చోటు కల్పించారో.. ఎవరు ఎంపిక చేశారో కూడా పీసీసీ చీఫ్‌తో సహా ఎవరికి తెలియదట. అధిష్టానం డైరెక్టుగా లిస్ట్ ఇచ్చినట్లు గాంధీభవన్‌లో గుసగుసలు వినిపిస్తున్నాయి.ఇక పీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ పోస్టుల విషయంలో కూడా కొలిక్కి వచ్చినట్లు తెలుస్తోంది. వర్కింగ్ ప్రెసిడెంట్లుగా సంపత్ కుమార్, బలరాం నాయక్, రోహిణ్ రెడ్డి, ఫహీం ఖురేషిల పేర్లు దాదాపు ఖరారైనట్లు చర్చ జరుగుతోంది. ఈ కమిటీ విషయంలో స్పష్టత రాగానే వర్కింగ్ ప్రెసిడెంట్లతో పాటు జనరల్ సెక్రటరీ, వైస్ ప్రెసిడెంట్ల పోస్టులను భర్తీ చేస్తారట. ఒక్క పీఏసీ కమిటీ నియామకం రకరకాల చర్చలకు దారి తీస్తోంది. క్యాబినెట్ కూర్పు, వర్కింగ్ ప్రెసిడెంట్ల నియామకానికి అదొక ఇండికేషన్ అంటున్నాయి హస్తం పార్టీ వర్గాలు. క్యాబినెట్ కూర్పు జూన్ మొదటి వారంలో ఉండనున్న నేపథ్యంలో ..ఛాన్స్ దక్కే లక్కీ పర్సన్ పేర్ల విషయంలో ఒకటి, రెండు రోజుల్లో మరింత స్పష్టత రానుంది.

# పిల్లల పట్ల తల్లిదండ్రులు బాధ్యతగా వ్యవహరించాలి : జడ్జి ఎన్.ప్రశాంతి



మధిర, మే 31 : యువతలో చెడు అలవాట్లు దూరం చేయటానికి తల్లిదండ్రులు పిల్లల పట్ల బాధ్యతతో వ్యవహరించాలని మధిర కోర్టు సీనియర్ సివిల్ జడ్జి, న్యాయ సేవాధికార సంస్థ చైర్‌పర్సన్ ఎన్.ప్రశాంతి అన్నారు. శనివారం ప్రపంచ పొగాకు నిర్మూలన దినోత్సవం సందర్భంగా మధిర పురపాలక సంఘంలో న్యాయ చైతన్య సదస్సు నిర్వహించారు. మున్సిపల్ కమిషనర్ సంపత్ కుమార్ అధ్యక్షత వహించిన ఈ సదస్సుకు ఆమె హాజరై మాట్లాడారు. యువత పొగాకు నమలడం గానీ, పొగ సేవించడం గానీ, పొగాకు ఉత్పత్తులను నమలడం చేయకూడదన్నారు. ఎలక్ట్రానిక్ సిగరెట్లు తాగడం లాంటి చెడు అలవాట్లకు దూరంగా ఉండాలని సూచించారు.తల్లిదండ్రులు జాగ్రత్తతో వ్యవహరించి యువతలో చెడు వ్యసనాలను ముందుగా గుర్తించాలన్నారు. తల్లిదండ్రులు సరైన జాగ్రత్తలు వహించినట్లయితే యువతను పొగాకు ఉత్పత్తుల రుగ్మత నుండి దూరంగా ఉంచవచ్చన్నారు. యువత నేరాల్లో చిక్కుకుని తమ భవిష్యత్‌ను నాశనం చేసుకోవద్దని సూచించారు. ఈ సందర్భంగా సదస్సుకు వచ్చిన ప్రజలతో న్యాయమూర్తి ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రభుత్వ వైద్యుడు కె.అనిల్‌కుమార్, సీనియర్ న్యాయవాదులు సుంకు మోహన్‌దాస్, వాసిరెడ్డి వెంకటేశ్వరరావు, వాసంశెట్టి కోటేశ్వరరావు, కె.విజయ్ కుమార్, మున్సిపల్ సిబ్బంది, పారా లీగల్ వాలంటీర్స్, పట్టణ ప్రముఖులు పాల్గొన్నారు.


# ఏరియా ఆసుపత్రిలో కరెంట్ కష్టాలు

జహీరాబాద్,సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ ప్రభుత్వ ఏరియా ఆస్పత్రిలో కరెంట్ పోతే రోగులకు కష్టాలు తప్పడం లేదు. ఆస్పత్రిలో జనరేటర్లు సరిగా పనిచేయకపోవడంతో కరెంట్ లేని సమయంలో చిమ్మ చీకట్లు కమ్ముకుంటున్నాయి. దింతో చేసేదిమి లేక సెల్ఫోన్ టార్చ్ లైట్ వెలుతురులో రోగులకు చికిత్స అందించాల్సిన పరిస్థితి నెలకొంది.ఈ ఆస్పత్రి జాతీయ రహదారి 65 పక్కనే ఉంటుంది. ప్రతి రోజు పెద్ద సంఖ్యలో ఓపీ, ఇన్ పేషంట్ రోగులు వైద్య చికిత్సల కోసం ఇక్కడికి వస్తుంటారు. నియోజకవర్గానికి పెద్ద దిక్కుగా ఉన్న ఈ ఆస్పత్రిలో ఆపరేషన్లు కూడా జరుగుతుంటాయి, దీంతో ప్రతి రోజు రద్దీగా ఉంటుంది. అనివార్య కారణాల వల్ల విద్యుత్ నిలిచిపోయినప్పుడు జనరేటర్లను ఆన్ చేయాలి. కానీ జరనేటర్లు పూర్తిస్థాయిలో పనిచే యడంలేదని తెలిసింది. దింతో తప్పనిసరి పరిస్థితిలో వైద్య సిబ్బంది సెల్ ఫోన్ టార్చ్ లైట్ లతో వైద్య సేవలందిస్తున్నారు. అధికారులు స్పందించి జనరెట్లరు పనిచేసేలా చర్యలు తీసుకోవాలని రోగులు, బంధువులు కోరుతున్నారు.

# ఆపరేషన్ క్లీన్ పాలిటిక్స్...

కడప, మే 31,కడపలో నిర్వహించిన మహానాడు చివరి రోజు టీడీపీ జాతీయ అధ్యక్షుడి హోదాలో చంద్రబాబు సుదీర్ఘ ప్రసంగం చేశారు. సాధారణంగా చంద్రబాబు మైకు పట్టుకుంటే వదిలే రకం కాదన్న భావన ఉంది. ఈ దఫా కూడా అదే జరిగింది. అయితే.. ఈ సారి మైకు పట్టుకుని గంటల తరబడి ఆయన ప్రసంగించినా.. మెరుపులు కురిపించారు. ప్రజల్లో అభివృద్ధి బీజాలు వేశారు. దీంతో కృతకంగా సాగుతుందని ముందు అనుకున్నా.. చంద్రబాబు ప్రసంగం ఆద్యంతం ఆకట్టుకునేలా సాగింది.మరీ ముఖ్యంగ ఆపరేషన్ క్లీన్ పాలిటిక్స్ అనే నినాదాన్న అందుకుని చంద్రబాబు కొత్త ఒరవడికి శ్రీకారం చుట్టారు. తద్వారా ఆయన ఎవరిని హెచ్చరించారో.. ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు. ఆపరేషన్ సిందూర్ ద్వారా ఉగ్రవాదులకు మోడీ చెక్ పెట్టారని.. ఆపరేషన్ క్లీన్ పాలిటిక్స్ ద్వారా ఆర్థిక నేరస్తులను ఏరేస్తామని ఆయన శపథం చేశారు. ఇది మంచి పరిణామమే. అయితే.. ప్రస్తుతం ఉన్న రాజకీయాల్లో ఇది సాధ్యమేనా? అనేది ప్రశ్న.పైకి ఎన్నయినా చెప్పుకోవచ్చు. కానీ, ఎన్నికల విషయానికి వస్తే.. ప్రతి ఐదేళ్లకు ఎన్నికల ఖర్చు పెరుగు తూనే ఉంది. ఎక్కడా ఎవరూ తక్కువగా ఖర్చు చేస్తున్న దాఖలు కనిపించడం లేదు. అసెంబ్లీ నియోజక వర్గంలో 30 కోట్లు ఖర్చు పెట్టడం మంచి నీళ్ల ప్రాయంగా మారిన నేటి ఎన్నికల రాజకీయాల్లో క్లీన్ పాలిటిక్స్ అనే మాట.. వినేందుకు బాగానే ఉన్నా.. చేసేందుకు మాత్రం అడ్డంకులు సొంత పార్టీలోనే వినిపిస్తున్నాయి. తమకు డబ్బులు ముట్టలేదని.. తూర్పుగోదావరి జిల్లాలో ఎన్నికల వేళ.. దాడులు చేసిన ఓటర్లు దీనికి ఉదాహరణ.ఒకవేళ.. తాను చెబుతున్న ఆపరేషన్ క్లీన్ పాలిటిక్స్‌ను ప్రత్యర్థుల వరకే పరిమితం చేయాలని అనుకుంటే.. అది సాధ్యం కావొచ్చు. కానీ.. సొంతపార్టీ పరిస్థితిని అంచనా వేసుకుంటే.. మాత్రం ఇది చేయలేక పోవచ్చు. అప్పుడు మళ్లీ చంద్రబాబుకు ఎదురు ప్రశ్నలు.. సవాళ్లు కూడా ఎదురవుతాయి. కాబట్టి.. ఆపరేషన్ క్లీన్ పాలిటిక్స్ అనేది పైకి చెబుతున్నంత ఈజీ కాదు.రాజకీయాల్లో నాయకులు ఉంటారు. వారికి ప్రత్యర్థులు కూడా ఉంటారు. అయితే.. ఎవరు ఎలాంటి వారు? అనేది తెలుసుకోవడం నాయకులకు.. పార్టీలకు కూడా తెలియాల్సి ఉంది. ఈ విషయంలో చాలా మంది నాయకులు తప్పులు చేస్తుంటారు. అందుకే.. వెనుకబడి పోతుంటారు. కానీ.. ఈ వ్యవహారంలో రాజకీయాలను తనకు అనుకూలంగా మార్చుకోవడంలో చంద్రబాబు స్టయిల్ వేరు. ఆయన దూకుడు వేరు. ఒకరకంగా చెప్పాలంటే.. చంద్రబాబు విశ్వరూపమే వేరు.ఈ విషయాన్ని జగన్ అంచనా వేయలేకపోతే.. పార్టీ పరిస్థితి మరింత దిగజారిపోతుందని పరిశీలకులు చెబుతున్నారు. చంద్రబాబు అంటే.. కేవలం నాయకుడు.. ఒక పార్టీ అధినేతగానే కాదు.. ఆయన ప్రజలను తనవైపు తిప్పుకోవడంలో దిట్ట. ప్రచారం చేయడంలో స్కాలర్. ప్రజలను మలుపుతిప్పుకొనే వ్యూహాలు వేయడంలోనూ.. ఆయన నెంబర్ 1. ఇది 2014, 2024 ఎన్నికల్లోనూ.. చంద్రబాబుకు కలిసి వచ్చింది. ఆయన దూకుడు, ప్రచారం వంటివి కలిసివచ్చాయి.అంతేకాదు.. రాజకీయాల్లో కావాల్సిన మరో కీలక అంశం ? పదిమందిని పోగు చేయడం. ఈ విషయంలోనూ చంద్రబాబు సక్సెస్ అయ్యారు. గత తన పాలనలో మేలు జరిగిన వారిని ముందుండి నడిపించారు. వారందరిని ఏకమయ్యేలా చేశారు. సొంత ఖర్చులు పెట్టుకుని ముందుకు ఉరికేలా చేశారు. నాయకులకు నిర్ణీత లక్ష్యాలు విధించారు. ఫలితంగా భారీ ప్రచారం.. భారీ యూటర్న్‌లు 2024లో స్పష్టంగా కనిపించాయి. మరీ ముఖ్యంగా ప్రత్యర్థి లోపాలను తెలుసుకోవడంలోనూ చంద్రబాబు సక్సెస్ అయ్యారు.ఇప్పుడు ఇవన్నీ ఎందుకు చెప్పాల్సి వస్తోందంటే.. వైసీపీ అధినేత జగన్‌కు పార్టీ వర్గాల నుంచి అందిన నివేదికల్లో ఓ కీలక నాయకుడు.. ఇదే విషయాన్ని స్పష్టం చేశారు. ప్రచార వ్యూహంలోనూ.. పార్టీని ప్రజలకు చేరువ చేయడంలోనూ.. జీరో నుంచి ప్రారంభించాలని 2024కు ముందు చంద్రబాబు ఇదేపని చేశారని ఆయన వెల్లడించారు. ఈ విషయంలోనే గత ప్రభుత్వంలో మేలు జరిగిన వారిని ఏకం చేసేలా చర్యలు ఉండాలని సూచించారు. చంద్రబాబు విశ్వరూపాన్ని తక్కువగా అంచనా వేయొద్దని.. కేవలం సింపతీని మాత్రమే నమ్ముకుంటే ఫలితం ఉండబోదని అంటున్నారు. మరి జగన్ ఏం చేస్తారో చూడాలి.చేస్తే.. మంచిదే. దీనికి చాలా సాహసం, ధైర్యం కావాలి.

# సర్వే బాట పట్టిన పవన్



విజయవాడ, మే 31, ఏపీ సీఎం, టీడీపీ అధినేత చంద్రబాబు ఏం చేసినా కొన్ని గణాంకాలు, పద్ధతులు పాటిస్తారు. ప్రతి విషయంలో ప్రజల నుంచి సంతృప్తిని కోరుకుంటారు. చివరికి మద్యంపైనా ఆయన సంతృప్తి పాళ్లను లెక్కించుకున్నారు. అంటే ఇది తప్పుకాదు, ప్రజల అభిప్రాయాలను అన్ని విషయాల్లోనూ తెలుసుకునే ప్రక్రియ. తద్వారా ప్రభుత్వ విధానాలను సమీక్షించి, అవసరమైతే మార్చుకునే ప్రయత్నం చేస్తారు. ఇదే విధంగా ఎమ్మెల్యేలు, ఎంపీల పనితీరును కూడా చంద్రబాబు అంచనా వేస్తూనే ఉన్నారు.ప్రజల అభిప్రాయాల మేరకు మార్పులు చేసుకుంటూ పాలనపై సంతృప్తిని సాధిస్తున్నారు. ఈ పరంపరలోనే కూటమి పార్టనర్ అయిన జనసేన అధినేత పవన్ కళ్యాణ్ కూడా సర్వేలు చేపడుతున్నారు. తన పార్టీ తరపున ఆయనతో పాటు ముగ్గురు మంత్రులు ఉన్నారు. వారికి అప్పగించిన శాఖలు సహా తానే చూస్తున్న మూడు నాలుగు శాఖలలో అధికారుల పనితీరును తెలుసుకుంటున్నారు. ప్రజలు ఏమి కోరుకుంటున్నారు? తాము ఏమి చేస్తున్నారు? అన్న విషయాలను సర్వే రూపంలో తెలుసుకునే ప్రయత్నం చేస్తున్నారు.తద్వారా ప్రజలకు?పాలనకు మధ్య తేడాలు ఉంటే వాటిని అరికట్టేందుకు, మరింత మంచి పాలనను అందించేందుకు అవకాశం ఉందని పవన్ కళ్యాణ్ భావిస్తున్నారు. ఈ క్రమంలో సొంత పార్టీ ఎమ్మెల్యేలపై కూడా పవన్ కళ్యాణ్ దృష్టి పెట్టారు. మంత్రులుగా ఉన్న ముగ్గురిని తీసేస్తే, జనసేనకు 18 మంది ఎమ్మెల్యేలు ఉన్నారు. వీరిలో నలుగురు నుంచి ఐదుగురి వ్యవహారం వివాదంగా మారిందని జనసేన కార్యాలయానికి ఫిర్యాదులు వచ్చినట్లు సమాచారం. వ్యక్తిగతంగానే కాకుండా కూటమి పరంగా కూడా ఈ అంశాలు సమస్యలుగా ఉన్నాయి.కూటమి పార్టీలతో కలిసిపనిచేయకపోవడం, స్థానిక నాయకులతో సంబంధాలు లేకపోవడం, నియోజకవర్గంలో ఆధిపత్య రాజకీయాలు వంటి అంశాలు జనసేన నేతల దృష్టికి వెళ్లాయి. వచ్చే ఎన్నికల్లోనూ కూటమితోనే కలసి పోటీ చేస్తున్నామన్న క్లారిటీ రావడంతో పవన్ కళ్యాణ్ నియోజకవర్గాల ఇన్ ఛార్జిల విషయంలోనూ ఆచి తూచి వ్యవహరిస్తున్నారట. అనవసరంగా ఎక్కువ మందిని నియమించుకుని, వారు ఏదో వివాదంలో చిక్కుకుని పార్టీకి, తనకు చెడ్డపేరు తెస్తారన్న భయం మాత్రం పవన్ కళ్యాణ్ లో కనిపిస్తుంది.అందుకే ముందుగా ఎంపిక చేసుకున్న నియోజకవర్గాల్లో నమ్మకమైన నేతలను, సుదీర్ఘకాలం నుంచి పార్టీతో నడుస్తున్న వారికి మాత్రమే ఇన్ ఛార్జి పదవులును కట్టబెడుతున్నారు. అంతే తప్ప 175 నియోజకవర్గాల్లో ఇన్ ఛార్జుల నియమించి, అక్కడ టీడీపీ, జనసేన లేదా బీజేపీ, జనసేనలకు మధ్య అనవసర వివాదాలు తలెత్తుతాయని భావిస్తున్నారు. అందుకే ఇప్పటి వరకూ చాలా నియోజకవర్గాల్లోనూ ఇన్ ఛార్జులు లేరు. వచ్చే ఎన్నికల్లో అసెంబ్లీ స్థానాలు పెరిగితే తాను తీసుకోవాల్సిన స్థానాలపై కూడా అంచనా రావడానికి ఒక సర్వే చేయించాలని కూడా పవన్ కళ్యాణ్ సిద్ధమవుతున్నారని తెలిసింది. పేరున్న సంస్థ చేత సర్వేచేయించి జనసేనకు బలం ఉన్న యాభై నియోజకవర్గాల పేర్లను ఆయన తెప్పించుకోవాలని భావిస్తున్నారు.ఢిల్లీకి చెందిన సంస్థకు ఈ బాధ్యతలను అప్పగించాలని పవన్ కళ్యాణ్ నిర్ణయించినట్లు సమాచారం. సర్వేలో వచ్చిన స్థానాలను అడిగి తీసుకునేందుకు ఆయన సిద్ధమయ్యారు. ఆ సర్వే వచ్చిన తర్వాత ఆ స్థానాల్లో ఇన్ ఛార్జులు లేకపోతే అప్పుడు అక్కడ నమ్మకమైన వారిని నియమించడమా? లేదా తనకు దగ్గరగా ఉన్న నేతలను అక్కడ ఇన్ ఛార్జులుగా పెట్టడమా? అన్నది చేస్తారని పార్టీ వర్గాల ద్వారా అందుతున్న సమాచారం. యాభై నుంచి అరవై బలమైన అసెంబ్లీ స్థానాలతో పాటు ఐదు పార్లమెంటు స్థానాల పేర్లను కూడా తనకు సర్వే చేసి ఇవ్వాలని సదరు సంస్థకు పవన్ కళ్యాణ్ బాధ్యత అప్పగించినట్లు తెలిసింది. అదే నిజమైతే వచ్చే ఎన్నికల్లో జనసేన ఐదు పార్లమెంటు, యాభై శాసనసభ నియోజకవర్గాల్లో పోటీ చేసే అవకాశాలు కనిపిస్తున్నాయి.ఈ నేపథ్యంలో ఆ 18 మంది ఎమ్మెల్యేల పనితీరుపై జనసేన సర్వే చేపట్టాలని నిర్ణయించినట్టు సమాచారం. తద్వారా విమర్శలు వస్తున్న ఎమ్మెల్యేలు, కలిసిపనిచేయని ఎమ్మెల్యేలు కూడా మార్పు దిశగా తమను తాము మార్చుకుంటారని అంచనా వేస్తున్నారు. మరి ఈ సర్వేలో ఏం జరుగుతుందో చూడాలి.

# వంశీ స్థానంలో పంకజశ్రీ

విజయవాడ, మే 31టీడీపీ టికెట్ పై ఎమ్మెల్యేగా గెలిచి.. ఆ తర్వాత అధికార వైసీపీ పంచన చేరి లెక్కలేనన్ని అక్రమాలకు పాల్పడ్డ గన్నవరం మాజీ ఎమ్మెల్యే వల్లభనేని వంశీ మోహన్ రాజకీయ ప్రస్థానం ముగిసిందన్న వాదనలు ఆసక్తి రేకెత్తిస్తున్నాయి. నిన్నటి దాకా అసలు రాజకీయం అంటేనే ఏమిటో తెలియకుండా? బయటి ప్రపంచానికే కనంపించకుండా ఉండిపోయిన ఆయన సతీమణి పంకజశ్రీ ఇప్పుడు ఆయన స్థానాన్ని భర్తీ చేసేందుకు సిద్ధమైపోయారన్న వార్త మరింత ఆసక్తి రేకెత్తిస్తోంది. ఈ మేరకు శనివారం జరగనున్న గన్నవరం వైసీపీ నియోజకవర్గస్థాయి సమావేశానికి మాజీ మంత్రి పేర్ని నానితో పాటు పంకజశ్రీ కూడా హాజరు కానున్నారని, ఇందులోనే పంకజశ్రీ తన రాజకీయ రంగప్రవేశాన్ని ప్రకటిస్తారని సమాచారం.గన్నవరం నియోజకవర్గంలో ఏడాదిగా అసలు వైసీపీ కార్యక్రమాలే జరిగిన దాఖలా లేదు. 2024 ఎన్నికల్లో తనతో పాటు వైసీపీ కూడా చిత్తుగా ఓడటంతో గన్నవరం వదిలిన వంశీ నియోజకవర్గం వైపే చూడలేదు. తాజాగా పలు కేసుల్లో నిందితుడిగా ఉన్న ఆయనను పోలీసులు హైదరాబాద్ వెళ్లి మరీ అరెస్టు చేసి విజయవాడ తరలించారు. కోర్టు ఆదేశాల మేరకు ఆయనను బెజవాడ జిల్లా జైలుకు తరలించారు. వంద రోజులకు పైగా వంశీ ఈ జైల్లోనే ఉంటున్నారు. అయితే అప్పటికే పలు అనారోగ్య సమస్యలు ఉన్న వంశీ? జైలు జీవితం కారణంగా మరింత అనారోగ్యానికి గురయ్యారు. గుర్తు పట్టలేనంతగా ఆయన మారిపోయారు. జైలు నుంచి బయటకు వచ్చినా వంశీ రాజకీయాల్లో యాక్టివ్ గా పాలుపంచుకుంటారా? అన్న దానిపై అందరిలోనూ అనుమానాలు ఉన్నాయి.వంశీ ఆరోగ్య పరిస్థితి, ఆయనపై నమోదై ఉన్న కేసులు, వాటి తీవ్రత తదితర అంశాలన్నింటినీ పరిశీలించిన వైసీపీ అధిష్ఠానం వంశీ స్థానంలో పంకజశ్రీని రంగంలోకి దించాలని నిర్ణయించినట్లు సమాచారం. ఇదే విషయాన్ని వంశీతో పాటు పంకజశ్రీకి చెప్పిన పార్టీ పెద్దలు? వారిని అందుకు ఒప్పించినట్లు సమాచారం. అయితే ఈ ప్రతిపాదనకు వంశీ తొలుత ఒప్పుకోకున్నా? ప్రస్తుత పరిస్థితులను ఆయన ముందు పెట్టగా అయిష్టంగానే ఒప్పుకున్నట్లు తెలుస్తోంది. ఇక పంకజశ్రీ తన భర్తను కేసుల నుంచి కాపాడుకునేందుకు తాను రాజకీయాల్లోకి ఎంట్రీ ఇవ్వడం ఒక్కటే మార్గమన్న వైసీపీ నేతల వాదనలతో ఏమాత్రం ఆలోచించకుండానే ఒప్పేసుకున్నట్లు తెలుస్తోంది. విద్యావంతురాలైన పంకజశ్రీకి రాజకీయాలు కొత్తే అయినా.. పార్టీ మద్దతు ఉంటే రాణించే అవకాశాలున్నట్లు విశ్లేషణలు సాగుతున్నాయి.వంశీని రిటైర్డ్ హర్ట్ చేసి? పంకజశ్రీని రంగంలోకి దింపే దిశగా వైసీపీ కూడా భారీ వ్యూహాన్నే రచించినట్టు సమాచారం. 2024 ఎన్నికలు ముగిసిన నాటి నుంచి గన్నవరంలో వైసీపీ పేరే వినిపించడం లేదు. అసలు పార్టీ కార్యాలయం తలుపులు తీస్తున్నారో, లేదో కూడా తెలియదు. వంశీతో పాటు ఆయన ముఖ్య అనుచరులంతా కేసుల్లో ఇరుక్కుని అరెస్టు కావడమో..లేదంటే పరారీలో ఉండటమో చేస్తున్నారు. ఈ కారణంగా అసలు వైసీపీ మాటే గన్నవరంలో వినిపించడం లేదు. ఇలాంటి క్రమంలో వంశీ అనుచర గణమంతా ఇప్పటికే టీడీపీ బాట పడుతున్నారు. ఈ వలసలను ఆపాలంటే? నియోజకవర్గంలో ఎవరినో ఒకరిని రంగంలోకి దించాలి. అది వంశీ కుటుంబం నుంచి? ఆయన సతీమణి పంకజశ్రీ అయితే మరీ మంచిదన్న వాదనతోనే ఈ వ్యూహం రచించినట్లుగా తెలుస్తోంది.

# రాజకీయాల్లో ఏక్ నిరంజన్...

విజయవాడ, మే 31,బీఆర్ఎస్ లో కల్వకుంట్ల కవిత కాక మామూలుగా లేదు. నిజమే రక్త సంబంధం.. ఆప్యాయతలు.. రాఖీ పండగలు.. ఇవన్నీ ట్రాష్. రాజకీయాలలో పదవులు, అధికారం, ఆధిపత్యమే ముఖ్యం. తెలుగు రాష్ట్రాల్లో ఇది మరోసారి రుజువయింది. అధికారంలో ఉన్ననాళ్లు కలసి మెలిసి ఉన్నట్లు లేనిపోని ప్రేమలు పంచుకున్న వారే అధికారం కోల్పోయిన తర్వాత పగ పెంచుకుంటున్నారు. మరి తేడా ఆస్తుల వల్ల వచ్చిందా? లేదా పార్టీలో తమకు కూడా పార్ట్ నర్ షిప్ ఇవ్వాలని కోరుకోవడం వల్ల ఈ సమస్య తలెత్తుతుందన్నది తెలియదు కానీ రెండు తెలుగు రాష్ట్రాల్లో మాత్రం ఇది సర్వసాధారణమయింది. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ లు విడిపోయిన తర్వాత జరుగుతున్న ఈ పరిణామాలు రెండు పెద్ద కుటుంబాలను నడిరోడ్డు మీదకు నెట్టేశాయి. అక్కడా .. ఇక్కాడా సేమ్ పాలిటిక్స్.. కాకుంటే క్యారెక్టర్ యాక్టర్లు వేరు. పొలిటికల్ సీన్ మాత్రం సేమ్ టు సేమ్. ఒకరు కొన్ని దశాబ్దాల పాటు పోరాడి.. చివరకు పార్టీని అధికారంలోకి తెచ్చిన వైఎస్ రాజశేఖర్ రెడ్డి కుటుంబం. అదే సమయంలో తెలంగాణ కోసం దశాబ్దాల పాటు పోరాటం చేసి సాధించి తెచ్చిన కేసీఆర్ కుటుంబం. ఇద్దరు నేతలకు ప్రజల్లో మంచి ఆదరణ ఉంది. వారి పోరాటం అందరికీ స్ఫూర్తి. ఎందుకంటే అసమాన్యమైన ఘనతను సాధించి చరిత్ర సృష్టించారు. అయితే కాంగ్రెస్ పార్టీ పూర్తిగా రాజకీయంగా ఇబ్బందుల పడుతున్న వేళ వైఎస్ రాజశేఖర్ రెడ్డి పార్టీని ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో పదేళ్ల పాటు కాంగ్రెస్ ను అధికారంలోకి తేగలిగారు. ఇక రాదు రాదు అనుకుంటున్న తెలంగాణ ను తెచ్చిన కేసీఆర్ కూడా బీఆర్ఎస్ ను దాదాపు పదేళ్ల పాటు అధికారంలో ఉంచారు. 2014లో వైసీపీ అధికారంలోకి రాకపోయినా అన్నా చెల్లెళ్లయిన జగన్, షర్మిల మధ్య విభేదాలు తలెత్తలేదు. జగన్ జైలుకు వెళ్లినప్పుడు షర్మిల పార్టీ వ్యవహారాలను చూసుకోవడమే కాకుండా పాదయాత్ర కూడా చేశారు. 2019 ఎన్నికలలో అధికారం వచ్చిన తర్వాత మొదలయిన అన్నా చెల్లెళ్ల మధ్య విభేదాలు2024 లో ఓటమి తర్వాత విడిపోయే పరిస్థితికి తలెత్తాయి. జగన్, వైఎస్ షర్మిల మధ్య రాజకీయ వైరుధ్యమే కాదు. ఆస్తి తగాదాలు కూడా తోడవ్వడంతో ఇద్దరూ ఉప్పు నిప్పూలా తయారయ్యారు. ఇద్దరి దారులు వేరు అయ్యాయి. తండ్రి వైఎస్ మరణం తర్వాత తల్లి విజయమ్మ ఎటూ తేల్చుకోలేని స్థితిలో చివరకు కూతురు పంచన చేరిపోయారు. ఇప్పుడు ఏపీ రాజకీయాల్లో అన్నాచెల్లెళ్లయిన వైఎస్ జగన్, వైఎస్ షర్మిల ఇద్దరు వేర్వేరు పార్టీల్లో ఉంటూ అధికారం కోస ప్రయత్నిస్తున్నారు. జగన్ ను ఓడించడమే లక్ష్యంగా గత ఎన్నికల్లో షర్మిల పనిచేశారంటే ఇక వారు కలవడం అనేది కుదరదన్నది స్పష్టమయింది. ఇక తాజాగా తెలంగాణలోనూ 2014లో బీఆర్ఎస్ అధికారంలోకి వచ్చిన కేసీఆర్ ముఖ్యమంత్రిగా ఉండటంతో పెద్దగా ఇబ్బందులు ఎదురు కాలేదు. కేటీఆర్ రాష్ట్ర మంత్రిగా, కవిత నాడు ఎంపీగా ఢిల్లీ రాజకీయాలకు పరిమితమయ్యారు. అయితే 2019 ఎన్నికల్లో కవిత ఎంపీగా ఓడిపోవడంతో పాటు 2023 ఎన్నికల్లో బీఆర్ఎస్ ఓటమి పాలు కావడంతో అన్నా చెల్లెళ్ల మధ్య గొడవలు తారా స్థాయికి చేరుకున్నాయి. కవిత నేరుగా కేటీఆర్ ను విమర్శిస్తూ మాట్లాడుతున్నారంటే ఆమె టార్గెట్ అన్న అని అర్థమవుతుంది. అన్న తనను తండ్రికి దూరం చేస్తున్నారని, పార్టీలో తనకు, తన వారికి ప్రాధాన్యత ఇవ్వకపోవడానికి సోదరుడు కేటీఆర్ కారణమని నమ్ముతున్నారు. అందుకే ఆమె బరస్ట్ అవుతున్నారు. ఇక వీరిద్దరూ కలసి నడిచేది కాదన్నది నేడు కవిత చేసిన వ్యాఖ్యలతో అర్థమయింది. కేసీఆర్ కళ్ల ముందే కూతురు, కొడుకు కొట్లాట ఆయనకు మాత్రం తలనొప్పిగా తయారయిందనే చెప్పాలి. మొత్తం మీద అన్నా చెల్లెళ్ల ఆధిపత్య పోరు రెండు తెలుగు రాష్ట్రాల్లో మాత్రం హాట్ టాపిక్ గా మారింది.

# కొడాలి, పిన్నెల్లి బ్రదర్స్ అరెస్టేనా...

గుంటూరు, మే 31, ఏపీ పాలిటిక్స్ సమ్‌థింగ్ డిఫరెంట్. ఎప్పుడు ఎవరిపై కేసులు నమోదవుతాయో..ఎప్పుడు ఎవరిని అరెస్ట్ చేస్తారో కూడా ఊహకందని పరిస్థితి. అందుకు తగ్గట్లే పరిస్థితులు కనిపిస్తున్నాయి. ఫ్యాన్ పార్టీ లీడర్లను ఒకదాని తర్వాత మరో కేసు వెంటాడుతోంది. కాకాణి గోవర్ధన్‌రెడ్డి అరెస్ట్‌తో మరోసారి వైసీపీ నేతల్లో టెన్షన్ మొదలైందట. ఇదే సమయంలో పిన్నెల్లి సోదరులపై మరో హత్యాయత్నం కేసు నమోదైంది.ఇప్పటికే చాలామంది వైసీపీ నేతలపై కేసులు ఫైల్ అయ్యాయి. వల్లభనేని వంశీ పలు కేసుల్లో జైలులోనే ఉంటూ..బెయిల్ కోసం లీగల్ ఫైట్ చేస్తున్నారు. మరోవైపు అనేక మంది వైసీపీ నేతలు ముందస్తు బెయిల్ కోసం కోర్టులను ఆశ్రయించారు. బెయిల్ దొరకని వారు పరారీలో ఉన్నారు. ఇలా పరారీలో ఉన్న మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డిని లేటెస్ట్‌గా పోలీసులు అరెస్ట్ చేశారు.ఇక పిన్నెల్లి సోదరులది మరో కథ. ఓ డబుల్ మర్డర్ కేసులో ఆరోపణలు ఎదుర్కొంటున్నారు పిన్నెల్లి రామకృష్ణారెడ్డి, వెంకట్రామిరెడ్డి. పల్నాడు జిల్లా బొదిలవీడులో ఇద్దరిని కారుతో ఢీకొట్టి హత్య చేసిన కేసులో సోదురులపై కేసులు నమోదయ్యాయి. ప్రస్తుతం ఇద్దరూ పరారీలో ఉన్నారన్న గుసగుసలు వినిపిస్తున్నాయి. ఇక వీరు మాత్రమే కాదు..ఇప్పటికే పేర్నినాని, సజ్జల భార్గవ్, పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, కొడాలినాని..ఇలా ఎంతో మంది వైసీపీ నేతలపై కేసులు నమోదయ్యాయి. ఇప్పుడీ నేతలంతా లీగల్ టీమ్‌ను పెట్టుకుని కోర్టులకు తిరుగుతున్నారు.అయితే ఇక్కడ అధికార పార్టీ ఆవేశంగా కాకుండా ఆలోచనతో ముందుకు వెళ్తున్నట్టు కనిపిస్తోంది. రాత్రికి రాత్రి అరెస్టులు చేయడం కాకుండా..న్యాయపరంగా అన్ని అవకాశాలు ఇస్తున్నారన్న అభిప్రాయాలు వ్యక్తం అవుతున్నాయి. జిల్లా కోర్టు నుంచి సుప్రీంకోర్టు వరకు వెళ్లే అవకాశాలు ఇస్తున్నారు. అంతేకాదు గతంలో వారు చేసిన అక్రమాలు, దాడులు ఏవైనా ఉంటే అందుకు సంబంధించిన వీడియోలు, ఆధారాలతో ప్రూఫ్స్ బయటికి తీస్తున్నారు. ఇలా పక్కగా నేతలను లాక్ చేస్తున్నారు. ఇప్పటికే కాకాణి, పిన్నెల్లి సోదరులకు ఉచ్చు బిగిసినట్లే అంటున్నారు. రెడ్‌బుక్ మరోసారి హాట్ టాపిక్ అవుతోంది. రాష్ట్రంలో రెడ్‌బుక్ రాజ్యాంగం నడుస్తుందని జగన్ అంటుంటే..ఎర్ర రంగును చూస్తే భయపడిపోతున్నారని లోకేశ్ రివర్స్ అటాక్ చేస్తున్నారు. ఈ నేపథ్యంలో వైసీపీకి జూన్ నెల టెన్షన్ పట్టుకుందట. అసలే ఇప్పుడు లిక్కర్ స్కామ్ కేసు ఇన్వెస్టిగేషన్ నడుస్తోంది. ఓవైపు సిట్..ఇంకోవైపు ఈడీ దర్యాప్తు చేస్తున్నాయి. కీలక నిందితులను విచారించి..అసలు సూత్రధారి ఎవరో తేల్చే పనిలో పడ్డాయి దర్యాప్తు సంస్థలు. ఇలాంటి సిచ్యువేషన్‌లో మరో నాలుగైదు రోజుల్లోనే ఇద్దరు కీలక నేతల అరెస్టులు ఉంటాయన్న ఊహాగానాలు వినిపిస్తున్నాయి. అది కూడా లిక్కర్ స్కామ్‌లోనని అంటున్నారు.అయితే ఇప్పటివరకు ఏపీలో అందరూ అనుకున్నట్లు, ఊహించినట్లు అరెస్టులు జరగడం లేదు. కొడాలి నాని అరెస్టుపై చాలా రోజులుగా లీక్స్ వస్తున్నాయ్. కానీ ఆయన అరెస్ట్ ఆలస్యం అవుతూ వస్తోంది. దాంతో ఇప్పటికే ప్రచారంలో ఉన్న నేతలను అరెస్ట్ చేస్తారా లేక ఏదైనా కొత్త కేసు తెరమీదకు వచ్చే అవకాశం ఉందా అన్న డౌట్స్ వ్యక్తం అవుతున్నాయి.నెక్ట్ అరెస్టులు లిక్కర్ స్కామ్ కేసులోనే ఉంటే అది ఏపీ పాలిటిక్స్‌లో మరో సెన్సేషనల్ కేసు కానుంది. ఎందుకంటే వైసీపీ అధినేత టార్గెట్‌గానే లిక్కర్ ఫైల్స్ కథేంటో తేల్చే పనిలో ఉన్నాయట దర్యాప్తు సంస్థలు.

# ప్రైవేటు బస్సు బోల్తా? ప్రయాణాకుకు గాయాలు

ఏలూరు జిల్లా భీమడోలు/ దెందులూరు జాతీయ రహదారిలో రాజమండ్రి నుండి హైదరాబాద్ వెళుతున్న ఇంటర్ సిటీ ప్రైవేట్ ట్రావెల్స్ బస్సు సరిగ్గా నాగ హనుమాన్ ఆయిల్ ఫ్యాక్టరీ వద్దకు వచ్చేసరికి అదుపుతప్పింది. విజయవాడ రోడ్డు నుండి దాటుకొని రాజమండ్రి రోడ్డులోకి వచ్చి వంతెనపై ఉన్న పూల కుండీలను ఢీకొని బోల్తా పడింది. ఈ ఘటనలో 16 మందికి గాయాలయ్యాయి.

స్థానిక పోలీసులు, హైవే పెట్రోలింగ్ సిబ్బంది. 108 సిబ్బంది క్షతగాత్రులను బస్సు నుండి బయటకు తీశారు. వారిని మూడు అంబులెన్సులలో ఏలూరు సర్వేజనాస్పత్రికి తరలించారు. బస్సు బోల్తా పడిన సమయంలో బస్సు కింద ఒక ప్రయాణికుడు చిక్కుకున్నట్లు తెలుస్తుంది. క్రేన్ సహాయంతో బస్సును తిరిగి పైకి లేపి, ట్రాఫిక్ ని క్లియర్ చేసారు. ఆసుపత్రికి చేరుకున్న క్షతగాత్రులలో 19 ఏళ్ల యువతి పరిస్థితి విషమంగా వుందని సమాచారం.

# సినీ పరిశ్రమ సమస్యల అధ్యాయానికి కమిటీ

## తెలుగు ఫిలిం ఛాం బర్ కీలకప్రకటన

విశాఖపట్నం,తెలుగు సినీ పరిశ్రమలో గత కొన్నిరోజులుగా నడుస్తున్న థియేటర్ల బంద్ అంశంపై తెలుగు ఫిలిం ఛాం బర్ కీలకప్రకటన చేసింది.విశాఖ దొండపర్తిలోని తెలుగు ఫిలిం ఛాంబర్ కార్యాలయంలో అధ్యక్షుడు భరత్భూషణ్ అధ్యక్షతన కార్యవర్గ సమావేశం జరిగింది. ఇందులో ప్రొడ్యూసర్లు, ఎగ్జిబిటర్లు, డిస్ట్రిబ్యూటర్లతోపాటు సినీ పరిశ్రమకు చెందిన పలువురు ప్రముఖులు పాల్గొన్నారు.ఈ సమావేశంలో సినీ పరిశ్రమ సంక్షోభానికి కీలకంగా భావిస్తున్న సినిమా టిక్కెట్ల రేట్లు, థియేటర్ల నిర్వహణ, పర్సంటేజీలు, పైరసీ, రెమ్యూనరేషన్లు, తిను బండారాల ధరలు వంటి అంశాలపై కూడా సుదీర్ఘంగా చర్చించారు. మూడు విభాగాల నుంచి తొమ్మిదేసి మంది తో మొత్తంగా 27 మందితో సమస్యలపై అధ్యయనం చేసేందుకు ఓ కమిటీని నిర్ణయించాలని సమావేశం తీర్మానించింది. త్వరలోనే కమిటీ సభ్యులను వెల్లడి స్తామని ప్రకటించింది.రాష్ట్రప్రభుత్వం సినీ పరిశ్రమ మధ్య సానుకూల వాతావరణం నెలకొనేలా చూడాలనే అభిప్రా యం సమావేశంలో వ్యక్తమైంది. రాష్ట్రప్రభుత్వం చెబు తున్న సినీ పాలసీపై కూడా కసరత్తు చేయాలని నిర్ణయిం చింది. ఈ మేరకు కొత్త సినిమాల విడుదలకు ఆటంకాలు లేకుండా చూడాలనీ, పెద్ద సినిమాలకు ధరల పెంపునకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ప్రయత్నాలు చేయా లనీ, థియేటర్లు యథావిధిగా పనిచేసేలా ఛాంబర్ తరపున ప్రయత్నాలు కొనసాగిస్తామని అధ్యక్షులు భరత్భూషణ్, ప్రధాన కార్యదర్శి దామోదరప్రసాద్ వెల్లడించారు.సినిమా టికెట్ల ధరలు, థియేటర్ల నిర్వహణలో ఎదురవుతున్న ఇబ్బందులు, పర్సంటేజీల విధానం వంటి ప్రధాన అంశాలపై ఈ సమావేశంలో కూలంకషంగా చర్చిం చినట్లు సి.కళ్యాణ్ తెలిపారు. సమస్యల పరిష్కారం కోసం ఒక ప్రత్యేక కమిటీని ఏర్పాటు చేయాలని నిర్ణయిం చినట్లు ఆయన వెల్లడించారు.

# పుచ్చకాయ తిన్న వెంటనే ఈ పదార్థాలు తింటే అంతే సంగతులు.. ఆరోగ్య నిపుణులు హెచ్చరిక!



వేసవి వచ్చిందంటే చాలు... దాహార్తిని తీర్చే చల్లని పుచ్చకాయ గుర్తొస్తుంది. ఎండల నుంచి ఉపశమనం పొందడానికి, శరీరాన్ని హైడ్రేట్ చేసుకోవడానికి పుచ్చకాయ ఒక అద్భుతమైన వరం. రుచికరంగా ఉండటమే కాదు, ఈ పండులో నీటి శాతం దాదాపు 92% వరకు ఉంటుంది. విటమిన్లు ం, అ, పొటాషియం, మెగ్నీషియం వంటి పోషకాలకు ఇది మంచి వనరు. గుండె ఆరోగ్యానికి, చర్మ సౌందర్యానికి, కంటి చూపుకు కూడా పుచ్చకాయ ఎంతో మేలు చేస్తుంది. తక్కువ కేలరీలు ఉండటం వల్ల బరువు తగ్గాలనుకునే వారికి కూడా ఇది మంచి ఎంపిక. అయితే, ఇంత ఆరోగ్యకరమైన పుచ్చకాయను కూడా సరైన పద్ధతిలో తినకపోతే కొన్ని అనారోగ్య సమస్యలు తప్పవని ఆరోగ్య నిపుణులు హెచ్చరిస్తున్నారు. చాలామందికి తెలియని విషయం ఏమిటంటే, పుచ్చకాయ తిన్న వెంటనే కొన్ని రకాల ఆహార పదార్థాలను తీసుకోవడం వల్ల జీర్ణ వ్యవస్థ దెబ్బతిని, కడుపు సంబంధిత సమస్యలు తలెత్తే అవకాశం ఉంది. పుచ్చకాయ చాలా త్వరగా జీర్ణమయ్యే పండు. దీన్ని నెమ్మదిగా జీర్ణమయ్యే ఇతర పదార్థాలతో కలిపి తీసుకున్నప్పుడు కడుపులో అసౌకర్యం, అజీర్ణం వంటి సమస్యలు వస్తాయి. పుచ్చకాయ తిన్న వెంటనే ఏమేమి తినకూడదంటే: నీళ్లు తాగడం: పుచ్చకాయలో ఇప్పటికే నీటి శాతం చాలా ఎక్కువ. దీన్ని తిన్న వెంటనే మళ్ళీ నీళు తాగడం వల్ల కడుపులో నీటి నిల్వ మరింత పెరిగి, జీర్ణ ఎంజైమ్స్ పలుచబడిపోతాయి. దీనివల్ల జీర్ణక్రియ నెమ్మదిస్తుంది. కడుపు ఉబ్బరం, గ్యాస్, అజీర్ణం వంటి సమస్యలు వస్తాయి. కాబట్టి, పుచ్చకాయ తిన్న తర్వాత కనీసం 30 నిమిషాల వరకు నీళ్లు తాగడం మానుకోవాలి. పాల ఉత్పత్తులు: పుచ్చకాయలో విటమిన్ సి పుష్కలంగా ఉంటుంది. పాల పదార్థాలు, పుచ్చకాయ కలిసినప్పుడు కడుపులో రసాయన ప్రతిస్పందన జరిగి, జీర్ణ సమస్యలు తలెత్తే అవకాశం ఉంది. కడుపు నొప్పి, వాంతులు, విరేచనాలు లేదా లూజ్ మోషన్స్ వంటి సమస్యలు రావొచ్చు. అందుకే పుచ్చకాయ తిన్న తర్వాత కనీసం ఒక గంట లేదా రెండు గంటల వ్యవధి ఇచ్చి పాల ఉత్పత్తులు తీసుకోవడం మంచిది. ఖీవఇనీఎఎవనిటవట రంగంలోకి 26 రాఫెల్-ఓ ఫైటర్ జెట్లు"ప్రోటీన్ అధికంగా ఉండే ఆహారాలు: పప్పులు, మాంసం, చేపలు వంటి ప్రోటీన్ ఎక్కువగా ఉండే పదార్థాలు జీర్ణం కావడానికి ఎక్కువ సమయం పడుతుంది. పుచ్చకాయ త్వరగా జీర్ణమై, కడుపులో నుంచి ముందుకు కదలడానికి సిద్ధంగా ఉంటుంది. ఇలాంటి సమయంలో నెమ్మదిగా జీర్ణమయ్యే (ప్రోటీన్ ఫుడ్స్ తీసుకుంటే, పుచ్చకాయ జీర్ణ క్రియకు ఆటంకం ఏర్పడుతుంది. ఇది కడుపులో అజీర్ణం, పులియడం), గ్యాస్, ఉబ్బరం వంటి సమస్యలకు దారితీస్తుంది. జిడ్డుగా ఉండే ఆహారాలు: వేపుళ్ళు, ఫ్రైడ్ ఫుడ్స్, మిఠాయిలు వంటి జిడ్డుగా ఉండే లేదా కొవ్వు అధికంగా ఉండే పదార్థాలు కూడా పుచ్చకాయ తిన్న వెంటనే తీసుకోకూడదు. కొవ్వు పదార్థాలు చాలా నెమ్మదిగా జీర్ణమవుతాయి. పుచ్చకాయ త్వరగా జీర్ణమయ్యే ప్రయత్నంలో ఉండగా, ఈ కొవ్వు పదార్థాలు జీర్ణ వ్యవస్థను మరింత నెమ్మదిస్తాయి. దీనివల్ల కడుపులో భారంగా అనిపించడం, అజీర్ణం, అసౌకర్యం వంటివి కలుగుతాయి. ఇతర పండ్లు: చాలామంది పండ్లను కలిపి తినడం చేస్తుంటారు. అయితే, పుచ్చకాయను ఎప్పుడూ విడిగా తీసుకోవడం ఉత్తమం అని నిపుణులు సూచిస్తున్నారు. ముఖ్యంగా పుల్లగా ఉండే పండ్లు లేదా త్వరగా జీర్ణమయ్యే ఇతర పండ్లతో కలిపి వెంటనే తినకూడదు. వివిధ పండ్లు వేర్వేరు సమయాల్లో, వేర్వేరు రేట్లలో జీర్ణమవుతాయి. పుచ్చకాయ చాలా త్వరగా జీర్ణమవుతుంది. దీన్ని నెమ్మదిగా జీర్ణమయ్యే లేదా ఆమ్లత్వం ఎక్కువగా ఉండే పండ్లతో కలిపి తీసుకున్నప్పుడు కడుపులో పులియబెట్టే ప్రక్రియ జరిగి, గ్యాస్, కడుపు నొప్పి, అజీర్ణం వంటి సమస్యలు రావొచ్చు. పండ్లు తినేటప్పుడు ఒకే రకం పండు తినడం లేదా పుచ్చకాయ తిన్న తర్వాత కనీసం ఒక గంట వ్యవధి ఇవ్వడం ఉత్తమం. ఎంతో ఆరోగ్యకరమైన పుచ్చకాయను కూడా సరైన పద్ధతిలో తినకపోతే కొన్ని ఇబ్బందులు తప్పవు. పుచ్చకాయలోని పూర్తి ప్రయోజనా లను పొందాలంటే, అది తిన్న తర్వాత కనీసం 30 నిమిషాల నుంచి ఒక గంట వరకు ఏమీ తినకుండా ఉండటం మంచిది. ఈ చిన్న జాగ్రత్త పాటించడం వల్ల మీ జీర్ణ వ్యవస్థ సక్రమంగా పనిచేస్తుంది, పుచ్చకాయలోని పోషకాలు శరీరానికి పూర్తిగా అందుతాయి. పుచ్చకాయను ఆస్వాదిస్తూనే, ఈ జాగ్ర త్తలు పాటించి ఆరోగ్యంగా ఉండండి!

# నల్ల శనగల ఆరోగ్య ప్రయోజనాలు తెలిస్తే అసలే వదిలిపెట్టరు! ః

మన శరీర ఆరోగ్యానికి దోహదం చేసే ఆహారాలలో నల్ల శనగలు ఒకటి . నానబెట్టిన నల్లశనగలు ఒక వంద గ్రాములు కనుక మీరు తిన్నట్లయితే శక్తి పెరిగి జీర్ణవ్యవస్థ మెరుగుపడి కండరాలు బలంగా మారుతాయి. ఆ రోజంతా మంచి ఎనర్జీతో ఉత్సాహంగా ఉంటారు . అంతేకాదు మీ శరీరానికి కావలసిన అన్ని రకాల ప్రోటీన్లు ఈ నల్ల శనగలలో పుష్కలంగా ఉండటం వలన అలసట రాదు. నల్ల శనగలతో ఆరోగ్యం అధిక బరువుతో, చెడు



కొలెస్ట్రాల్ కలిగి ఇబ్బంది పడుతున్న వారికి సన్న బడటానికి, అధిక బరువుతో పాటు కొలెస్ట్రాల్ తగ్గడానికి నానబెట్టిన నల్ల శనగలు బాగా దోహదపడతాయి. మలబద్ధక నివారణకు మంచి ఉపయోగం ఉంటుంది. నల్ల శనగలలో పీచు పదార్థాలు ఎక్కువగా ఉంటాయి. రోజు ఒక అరకప్పు నానబెట్టిన నల్ల శనగలు ఒక వారం రోజుల పాటు క్రమం తప్పకుండా తింటే జీర్ణక్రియ మెరుగుపడుతుంది. గుండె ఆరోగ్యం, బ్లడ్ షుగర్ కు నల్ల శనగలు నల్ల శనగలలో పోషకాలు పుష్కలంగా ఉంటాయి. మిటమిన్ బీ 6, మెగ్నీషియం, పొటాషియం అధికంగా ఉండి మెదడు మరియు గుండె ఆరోగ్యాన్ని మెరుగుపరచటం కోసం నల్ల శనగలు ఉపయోగపడుతున్నాయి. బ్లడ షుగర్ ని నియంత్రించేందుకు నల్ల శనగలు అత్యద్భుతంగా పనిచేసే మంచి ఆహారంగా చెప్పుకోవచ్చు. కడుపు ఉబ్బరం, జీర్ణ సమస్యలకు ఉపశమనం కలుగుతుంది.. ముఖ్యంగా మల బద్ధకంతో బాధపడేవారికి మంచి ఫలితాలు ఉంటాయి.. నల్ల శనగలతో ఈ లాభాలు కూడా నల్ల శనగలతో గుండెకు రక్త ప్రసరణ బాగా జరిగి గుండె ఆరోగ్యం మెరుగుపడుతుంది. చర్మ ఆరోగ్యం మెరుగుపడుతుంది. నరాల బలహీనత ఉన్న వారికి దివ్య ఔషధంగా ఇది ఉపయోగపడుతుంది. ఎన్నో మానసిక సమస్యలకు, నరాల బలహీనత, నరాల సమస్యలకు నల్ల శనగలు ఉపయుక్తం. నానబెట్టిన నల్ల శనగలు తింటే మంచి రిజల్ట్ వస్తుందని చెప్తున్నారు. ఖీవఇనీఎఎవనిటవట ఈనీతీ జనీబీ "పాకిస్థాన్ కు బిగ్ షాక్.. రంగంలోకి 26 రాఫెల్-ఓ ఫైటర్ జెట్లు" 2-3 లీటర్లు 1-2 లీటర్లు 4-5 లీటర్లు సరిపడా తాగితే చాలు శక్తికి నల్ల శనగలు శనగలు కాల్షియం, ఫాస్ఫరస్ వంటి మంచి పోషకాలను కలిగి ఉండటం వల్ల ఎముకలు బలంగా ఉంటాయి. శనగలు చర్మ ఆరోగ్యానికే కాదు, జుట్టు ఆరోగ్యానికి కూడా దోహదం చేస్తుంది. శనగలు శరీరానికి తగినంత శక్తిని ఇవ్వటానికి సహాయపడతాయి.

# ఐరన్, కాల్షియం లోపంతో బాధపడుతున్నారా.. అయితే ఈ సూపర్ ఫుడ్ ట్రై చేయండి!

మన సంప్రదాయ ఆహారంలో రాగులకు ప్రత్యేకమైన స్థానం ఉంది. ముఖ్యంగా దక్షిణ భారతదేశంలో, రాగులను రోజూవారీ ఆహారంలో విరివిగా ఉపయోగిస్తారు. వీటిని పేద ప్రజల ఆహారంగా భావించినప్పటికీ, పోషకాల విషయంలో ఇవి ఏ మాత్రం తక్కువ కాదు. నిజానికి, అనేక ఆరోగ్య ప్రయోజనాలను కలిగి ఉన్న రాగులు, నేడు ఆరోగ్య స్పృహ కలిగిన వారి ఆహారంలో ఒక భాగంగా మారుతున్నాయి. రాగులు పోషకాల గని. వీటిలో కాల్షియం, ఐరన్ మాత్రమే కాదు, ప్రోటీన్, ఫైబర్, విటమిన్లు , ఇతర ఖనిజాలు కూడా పుష్కలంగా ఉన్నాయి. 100 గ్రాముల రాగులలో 344 మి.గ్రా కాల్షియం ఉంటుంది. ఐరన్ 3.9 మి.గ్రా, ఫైబర్ 11 గ్రాములు , ప్రోటీన్ 7.3 గ్రాములు, కార్బోహైడ్రేట్లు 72 గ్రాములు, పొటాషియం, మెగ్నీషియం, ఫాస్ఫరస్, జింక్ వంటివి అధికంగా ఉంటాయి. దీనిలో బి విటమిన్లు, యాంటీఆక్సిడెంట్లు కూడా లభిస్తాయి. ఆరోగ్య నిపుణులు హెచ్చరిక!" కాల్షియం పెంచడంలో సహాయం: రాగులు శరీరంలో కాల్షియం , ఐరన్ స్థాయిలను పెంచడానికి నిజంగానే సహాయపడతాయి. వీటిల్లో కాల్షియం చాలా ఎక్కువ మోతాదులో ఉంటుంది. ఇతర ధాన్యాలతో పోలిస్తే, రాగులలో 5 నుండి 10 రెట్లు ఎక్కువ కాల్షియం ఉంటుంది. పాలు, పాల ఉత్పత్తులు తినని వారికి రాగులు ఒక గొప్ప ప్రత్యామ్నాయం. కాల్షియం ఎముకలు , దంతాల ఆరోగ్యానికి చాలా అవసరం. పిల్లలు, వృద్ధులలో ఎముకలు బలహీనపడకుండా రాగులు సహాయపడతాయి. ఆస్టియోపోరోసిస్ వంటి ఎముకల వ్యాధులను నివారించడంలో కూడా ఉపయోగపడతాయి. కాల్షియం కండరాల సంకోచానికి కూడా అవసరం. రాగులు కండరాలు సక్రమంగా పనిచేయడానికి సహాయపడతాయి. ఐరన్ పెంపు రాగులలో ఐరన్ కూడా గణనీయమైన మొత్తంలో ఉంటుంది. ఇది రక్తహీనత (అనీమియా) సమస్యను నివారించడానికి సహాయపడుతుంది. ముఖ్యంగా మహిళలు , పిల్లలలో ఐరన్ లోపం సర్వసాధారణం. రాగులను ఆహారంలో చేర్చుకోవడం ద్వారా ఐరన్ స్థాయిలను పెంచుకోవచ్చు. ఐరన్ శరీరంలోని కణాలకు ఆక్సిజన్‌ను చేరవేయడానికి అవసరం. తగినంత ఐరన్ లేకపోతే, అలసట, నీరసం వంటి సమస్యలు వస్తాయి. రాగులు ఐరన్ స్థాయిలను పెంచి, శక్తిని అందిస్తాయి. ఐరన్ రోగనిరోధక వ్యవస్థను బలోపేతం చేయడానికి కూడా సహాయపడుతుంది. రాగులు శరీరానికి రోగనిరోధక శక్తిని పెంచుతాయి.

# అందంతో పాటు ఆరోగ్యం కావాలంటే ఈ జ్యూస్ తాగండి!



సహజంగా ఆకుకూరల్లో లభించే పోషకాలు, మిటమిన్లు ఇతర ఏ కూరగాయల్లోనూ అంతగా లభించవు. ఆకు కూరలు తినడం ఆరోగ్యానికి మంచిది అని డాక్టర్లు చెబుతుంటారు..మరి అవే ఆకు కూరలను జ్యూస్ చేసుకొని తాగితే బోలెడు ప్రయోజనాలు కలుగుతాయి. ఆకుకూరలలో పాలకూరకు ఒక ముఖ్యమైన స్థానం ఉంది. పాలకూర పుష్కలంగా పోషకాలతో ఎన్నో ఆరోగ్య ప్రయోజనాలను ఇస్తుంది. పాలకూర జ్యూస్ తో ఈ సమస్యలకు చెక్ పాలకూరను జ్యూస్ చేసుకొని తాగడం వలన మనకు పుష్కలంగా యాంటీ ఆక్సిడెంట్లు కావలసినన్ని లభిస్తాయి.. ఇవి రోగ నిరోధక శక్తిని పెంపొందించడానికి ఉపయోగపడతాయి ,చర్మం పొడిబారకుండా ,ముడతలు రాకుండా కాపాడతాయి. పాలకూరలో మిటమిన్ ఏ కంటి చూపు సమస్య ఉన్నవారికి, రే చీకటితో బాధపడేవారికి ఉపయోగపడుతుంది . కాబట్టి పాలకూర జ్యూస్ తాగడం వలన ఈ సమస్యకు చెక్ పెట్టొచ్చు. పాలకూర జ్యూస్ తో హైబీపీ నియంత్రణ పుట్టిన పసి పిల్లలకు పాలిచ్చే తల్లులకు పాల ఉత్పత్తి పెరగడం కోసం పాలకూర జ్యూస్ తాగితే ప్రయోజనం ఉంటుంది. పాలకూర జ్యూస్ వలన పాల ఉత్పత్తి పెరుగుతుంది.. పాలకూర జ్యూస్ తాగడం వలన అనేక ఆరోగ్య ప్రయోజనాలను పొందడమే కాకుండా రక్తపోటు సమస్యతో బాధపడేవారికి ఉపశమనం కలుగుతుంది. పాలకూరలో పొటాషియం, మెగ్నీషియం , ఐరన్ వంటి పోషకాలు సమృద్ధిగా లభిస్తాయి . ఇది హైపర్ టెన్షన్ ను తగ్గిస్తుంది గుండె ఆరోగ్యానికి పాలకూర జ్యూస్ మెదడు పనితీరుని మెరుగుపరుస్తుంది. ఒత్తిడిని అరికడుతుంది. కాలేయ వ్యాధులను దూరం చేస్తుంది. మలబద్దక సమస్య నుండి ఉపశమనం కలిగిస్తుంది.పాలకూర జ్యూస్ ను డైలీ కాకపోయిన్ వారంలో ఒకటి రెండు సార్లు తాగితే క్యాన్సర్ బారిన పడకుండా ఉండేందుకు ముందుగానే జాగ్రత్త పడొచ్చని వైద్య నిపుణులు చెప్తున్నారు. పాలకూర జ్యూస్ తాగటం గుండె సంబంధిత వ్యాధుల నుండి విముక్తి కలిగిస్తుంది. బార్లీ నీళ్ళతో బీపీ, షుగర్ కంట్రోల్.. ఇంకా బోలెడు బెనిఫిట్స్.. వదిలిపెట్టొద్దు! పాలకూర జ్యూస్ తో అందం, ఆరోగ్యం పాలకూర జ్యూస్ తో చర్మ ఆరోగ్యం మెరుగుపడుతుంది. జుట్టుకు బలం చేకూరుతుంది. జుట్టు ఆరోగ్యంగా పెరుగుతుంది.త్వరగా వృద్ధాప్య ఛాయలు రాకుండా ఉంటాయి. పాలకూర జ్యూస్ మన చర్మం ముడతలు రాకుండా చేస్తుంది.అందం, ఆరోగ్యం రెండింటినీ ఇచ్చే పాలకూరను జ్యూస్ రూపంలోనూ, స్మూతీ రూపంలోనూ చేసుకుని తీసుకుంటే మంచిది.

# ఎండాకాలం.. చల్లచల్లగా ఐస్ వేసిన జ్యూస్ లు తాగుతున్నారా? జాగ్రత్త!

ప్రస్తుతం ఎండలు మండిపోతున్నాయి. ఎండాకాలంలో చల్లచల్లని కూల్ కూల్ గా ఉండే జ్యూసులు తాగడాన్ని చాలామంది ఇష్టపడుతుంటారు. ఇంట్లో జ్యూసులు తయారు చేసుకోలేని వారు, బయట జ్యూస్ పాయింట్ల మీద ఆధారపడుతుంటారు. అయితే జ్యూస్ పాయింట్స్ వద్ద తయారు చేసే జ్యూసులు ఏమాత్రం మంచిది కాదని, వాటిలో వినియోగించే ఐస్ తో కూడా అనారోగ్య సమస్యలు వచ్చే అవకాశం ఉందని వైద్య నిపుణులు హెచ్చరిస్తున్నారు. రా ఐస్ వేసిన జ్యూస్ లతో అనారోగ్యాలు సాధారణంగా



మంచినీళ్లతో ఇంట్లో తయారు చేసుకునే ఐస్ క్యూబ్స్ బాగానే ఉంటాయి. కానీ బయట జ్యూస్ పాయింట్ల వద్ద దొరికే రా ఐస్ మాత్రం అనేక ఆరోగ్య ప్రమాదాలకు కారణమని చెప్పొచ్చు. దీనిని శుభ్రమైన నీళ్లతో తయారు చేయకపోవడం వల్ల, వీటిలో కలుషితాలు, మలినాలు ఉండే అవకాశం ఉంటుంది. రా ఐస్ లో హానికరమైన బ్యాక్టీరియా ఉండడంవల్ల ఇది అనేక రోగాలకు కారణమవుతుంది. . ఆరోగ్య నిపుణులు హెచ్చరిక!" ఐస్ వేసిన జ్యూస్ లతో ఈ అనారోగ్య సమస్యలు రా ఐస్ లో నోరో వైరస్, ఈకోలీ వంటి బ్యాక్టీరియా ఉంటాయి. ఇవి వ్యాధి కారకాలుగా చెప్పవచ్చు. అయితే ఈ రా ఐస్ తో తయారు చేసిన జ్యూసులు తాగినప్పుడు జీర్ణ సంబంధితమైన సమస్యలు వచ్చే అవకాశం ఉంటుంది. వీటితో గొంతు నొప్పి, దగ్గు, జలుబు వంటి సమస్యలు వచ్చే అవకాశం కూడా ఉంటుంది. వాంతులు , విరోచనాలు, డీహైడ్రేషన్ వంటి సమస్యలు కూడా రావచ్చు. బయట జ్యూస్ పాయింట్ల వద్ద జ్యూస్ తాగొద్దు ఆస్తమా, బ్రాంకైటిస్, సైనస్ వంటి సమస్యలు ఉన్నవారు ఈ రా ఐస్ తో తయారు చేసినటువంటి జ్యూసులు తాగకుండా ఉంటేనే మంచిది. విపరీతమైన ఎండల్లో తీవ్రమైన దాహంతో ఉన్నవాళ్లు జ్యూస్ పాయింట్స్ వద్దకు వెళ్లి చల్ల చల్లగా వేసిన ఐస్ తో ఉన్న జ్యూస్లను ఒకటికి రెండు గ్లాసులు తాగుతూ ఉంటారు. ఇది తీవ్ర ఆరోగ్య సమస్యలను కలిగిస్తుందని, సాధ్యమైనంత వరకు బయట జ్యూస్ లు తాగకుండా ఉంటేనే మంచిదని చెబుతున్నారు. ఒక జ్యూస్ లు మాత్రమే కాదు బయట రా ఐస్ తో తయారు చేసిన ఏ పానీయాలను తాగకుండా ఉంటేనే మంచిదని సూచిస్తున్నారు.

## ఖర్జూరం తింటే రక్తంలో చక్కెర స్థాయిలు పెరుగుతాయా? ఇంకెన్ని సమస్యలు వస్తాయో తెలుసా?

ఖర్జూరం.. తీయటి రుచికి, మెత్తటి స్పర్శకు మారుపేరు. ఎడారి ప్రాంతపు బంగారంగా పిలువబడే ఈ ఫలం ఎన్నో పోషక విలువలతో నిండి ఉంటుంది. తక్షణ శక్తిని అందించడంలో, జీర్ణక్రియను మెరుగుపరచడంలో, రక్తహీనతను తగ్గించడంలో ఖర్జూరం ఎంతో ఉపయోగపడుతుంది. అందుకే చాలామంది ఖర్జూరాన్ని తమ ఆహారంలో భాగంగా చేసుకుంటారు. అయితే, కొన్ని ప్రత్యేక ఆరోగ్య పరిస్థితులు ఉన్నవారు ఖర్జూరానికి దూరంగా ఉండటం లేదా పరిమితంగా తీసుకోవడం మంచిది. లేదంటే కొన్ని ప్రతికూల ప్రభావాలు ఎదురయ్యే అవకాశం ఉంది. ఎవరు ఆ ఖర్జూరం తినకూడదో ఇప్పుడు తెలుసుకుందాం.. రక్తంలో చక్కెర స్థాయిల పెంపు: ఖర్జూరంలో సహజ చక్కెరలు (ఫ్రక్టోజ్, గ్లూకోజ్) అధికంగా ఉంటాయి. మధుమేహం ఉన్నవారు రక్తంలో చక్కెర స్థాయిలను నియంత్రణలో ఉంచుకోవడం చాలా ముఖ్యం. ఖర్జూరం తింటే రక్తంలో చక్కెర స్థాయిలు ఒక్కసారిగా పెరిగే అవకాశం ఉంది. ఇది వారి ఆరోగ్యానికి హాని కలిగించవచ్చు. ఒకవేళ తినాలనిపిస్తే, వైద్యుల సలహా మేరకు చాలా తక్కువ పరిమాణంలో తీసుకోవాలి. వారి డైట్‌లో భాగంగా ఇతర ఆహారాలను బ్యాలెన్స్ చేసుకోవడం కూడా అంతే ముఖ్యం. ఆరోగ్య నిపుణులు హెచ్చరిక!" ఊబకాయంతో బాధపడుతున్నవారు: ఖర్జూరంలో కేలరీలు ఎక్కువ మొత్తంలో ఉంటాయి. ఒక సాధారణ సైజు ఖర్జూరంలో సుమారు 20-25 కేలరీలు ఉంటాయి. అధిక బరువు లేదా ఊబకాయంతో బాధపడుతున్నవారు ఎక్కువ కేలరీలు తీసుకోవడం వల్ల వారి బరువు మరింత పెరిగే అవకాశం ఉంది. బరువు తగ్గాలని ప్రయత్నిస్తున్నవారు ఖర్జూరానికి దూరంగా ఉండటం లేదా చాలా తక్కువ మొత్తంలో తీసుకోవడం ఉత్తమం. ఒకవేళ తీసుకోవాలనుకుంటే, వారి రోజువారీ కేలరీల లెక్కల్లో దాన్ని పరిగణనలోకి తీసుకోవాలి. మూత్రపిండాల సమస్యలు పెంపు. ఖర్జూరంలో పొటాషియం పుష్కలంగా ఉంటుంది. ఆరోగ్యకరమైన వ్యక్తులకు ఇది మంచిదే అయినప్పటికీ, మూత్రపిండాల సమస్యలు ఉన్నవారు లేదా హైపర్‌కలేమియాతో బాధపడుతున్నవారు ఎక్కువ పొటాషియం తీసుకోవడం ప్రమాదకరం. వారి శరీరంలోని మూత్రపిండాలు అదనపు పొటాషియంను సమర్థవంతంగా తొలగించలేవు. దీనివల్ల గుండె సంబంధిత సమస్యలు వచ్చే అవకాశం ఉంది. కాబట్టి, ఇలాంటి సమస్యలు ఉన్నవారు ఖర్జూరం తినే ముందు తప్పనిసరిగా వైద్యుడిని సంప్రదించాలి.




# సినిమా




# హరిహర వీరమల్లు కోసం పవన్ తపన

### ఏకబిగిన నాలుగు గంటలు డబ్బింగ్




అగ్ర కథానాయకుడు, ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ తన సినిమాల వేగాన్ని పెంచారు. ఇప్పటికే 'హరిహర వీరమల్లు' షూటింగ్ పూర్తి కాగా, ఇందుకు సంబంధించిన డబ్బింగ్‌ను కూడా పూర్తి చేశారు. ఇందుకోసం నాలుగు గంటలు ఏకబిగిన డబ్బింగ్ చెప్పేశారు. ఈ విషయాన్ని తెలియజేస్తూ చిత్ర బృందం అప్‌డేట్‌ను పంచుకుంది. హరి హర వీరమల్లు' డబ్బింగ్‌ను అన్‌స్టాపబుల్ ఫోకస్, ఫైర్‌తో పవన్‌కల్యాణ్ పూర్తి చేశారు. ఆయనకున్న బిజీ షెడ్యూల్ కారణంగా రాత్రి 10 గంటలకు డబ్బింగ్ మొదలవగా ఏకధాటిగా నాలుగు గంటల్లో పూర్తి చేశారు. పవర్ తుపానుకు సిద్ధంగా ఉండండి. జూన్ 12న మీ ఉత్తేజం ఉరకలేస్తుంది' అని చిత్రబృందం పేర్కొంది. పీరియాడికల్ యాక్షన్ డ్రామాగా రూపొందుతున్న ఈ మూవీలో పవన్‌కల్యాణ్ పోరాట యోధుడిగా కనిపించనున్నారు. నిధి అగర్వాల్ కథానాయిక. కొన్నేళ్లుగా వాయిదా పడుతూ వచ్చిన ఈ చిత్రం ఎట్టకేలకు పూర్తయింది. క్రిష్, జ్యోతి కృష్ణ దర్శకత్వం వహించిన ఈ మూవీలో బాబీ డియోల్, అనుపమ్ ఖేర్, సత్యరాజ్ తదితరులు కీలక పాత్రలు పోషించారు. తొలి భాగం 'హరి హర వీరమల్లు: పార్ట్ 1- స్వార్డ్ వర్సెస్ స్పిరిట్' పేరుతో విడుదల కానుంది.



# మహేశ్ ఖలేజా నేడు రీ రిలీజ్

### నష్టాలను పూడ్చుకుంటామన్న నిర్మాత కళ్యాణ్




మహేశ్ బాబు కెరీర్‌లో భారీ అంచనాల మధ్య విడుదలై బాక్సాఫీస్ వద్ద బోల్తా కొట్టిన సినిమాల్లో ఖలేజా ఒకటి. త్రివిక్రమ్ శ్రీనివాస్ దర్శకత్వం వహించిన ఈ చిత్రం మే 30న రీ రిలీజ్ కానుంది. సూపర్ స్టార్ కృష్ణ జయంతి సందర్భంగా దీనిని రీ రిలీజ్ చేస్తున్నారు. సినిమా విడుదలైన చాలా ఏండ్లు అయినప్పటికీ ఈ చిత్రానికి సెపరేట్ ఫ్యాన్ బేస్ ఉంటుంది. రీ రిలీజ్‌పై ప్రీ సేల్స్ అంశంలో సరికొత్త బెంచ్‌మార్క్ నవోదు చేసి అభిమానుల్లో మరింత క్యూరియాసిటీని పెంచేస్తుంది. ఖలేజా రీ రిలీజ్ చేస్తున్న నేపథ్యంలో ఇటీవల మూవీ నిర్మాతల్లో ఒకరైన సీ కల్యాణ్ చేసిన కామెంట్స్ ప్రస్తుతం నెట్టంట వైరల్ అవుతున్నాయి. 2010లో సినిమా ఒరిజినల్ రిలీజ్ గురించి ఆయన మాట్లాడుతూ.. బాక్సాఫీస్ వద్ద మహేశ్ బాబు అభిమానులే స్వయంగా సినిమాను చంపేశారంటూ షాకింగ్ కామెంట్స్ చేశారు. మహేశ్ బాబు అభిమానులు ప్రత్యేక అంచనాలతో థియేటర్లకు వచ్చారు. అయితే సినిమా చూసిన తర్వాత అంచనాలు అందుకోలేకపోవడంతో నిరాశే మిగిలిందంటూ చెప్పుకొచ్చారు. ఆ సమయంలో చాలా మంది అభిమానులు వ్యక్తిగతంగా విమర్శించారు. కానీ ఇప్పుడు మాత్రం ఆ అభిమానులే బిగ్ స్క్రీన్‌పై రి సినిమా చూసేందుకు ఎదురు చూస్తున్నారు. బహుశా ఖలేజా బాకీ బడ్డది కేవలం 15 ఏండ్ల తర్వాతే తిరిగి చెల్లించాలని రాసి పెట్టుం దేమోన న్నారు సీ కల్యాణ్. గతంలో మిస్సయిన గుర్తింపు రీ రిలీజ్ అయిన తర్వాత అయినా వస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ చిత్రంలో అనుష్కా శెట్టి, ప్రకాశ్ రాజ్, బ్రహ్మానందం, అలీ, సునిల్ ఇతర నటీనటులు కీలక పాత్రల్లో నటిస్తున్నారు.

# హోంబలే ఫలిమ్స్‌తో హృత్రిక్ రోషన్ జోడీ

### అధికారికంగా ప్రకటించిన చిత్ర నిర్మాణ సంస్థ




కేజీఎఫ్, కాంతార, సలార్ వంటి భారీ బ్లాక్‌బస్టర్ చిత్రాలతో పాన్ ఇండియా స్థాయిలో అగ్ర నిర్మాణ సంస్థగా ఎదిగిన హోంబాలే ఫిలిమ్స్, బాలీవుడ్ స్టార్ హీరో హృతిక్ రోషన్‌తో కలిసి ఓ భారీ ప్రాజెక్ట్‌ను ప్రకటించింది. ఈ మేరకు అధికారిక ప్రకటన వెలువడింది. ఈ కలయికపై సినీ వర్గాలతో పాటు- ప్రేక్షకుల్లోనూ భారీ అంచనాలు నెలకొన్నాయి. హోంబాలే ఫిలిమ్స్ తమ సోషల్ మీడియా ఖాతాలో ఈ విషయాన్ని వెల్లడిస్తూ, హృతిక్ రోషన్‌కు ఘనంగా స్వాగతం పలికింది. అతడిని గ్రీక్ గాడ్ అని పిలుస్తారు. అతను హృదయాలను పరిపాలించాడు, పరిమితులను బద్దలు కొట్టాడు. నిజంగానే ఆయన ఒక అద్భుతం! హృతిక్ రోషన్‌ను హోంబాలే కుటుంబానికి స్వాగతించడానికి మేము గర్విస్తున్నాము. ఏళ్లుగా నిర్మాణంలో ఉన్న ఈ కలయిక, ధైర్యం, గొప్పదనం, కీర్తి కథను విప్పబోతోంది. ఇంటెన్సిటీ ఊహలను కలిసే చోట, బిగ్ బ్యాంగ్ ప్రారంభమవుతుందని ఆసక్తికరమైన క్యాప్షన్‌ను పోస్ట్ చేసింది. హృతిక్ రోషన్ కూడా ఈ భాగస్వామ్యం పట్ల తన ఆనందాన్ని వ్యక్తం చేశారు. హోంబాలే ఫిలిమ్స్ ఎల్లప్పుడూ ప్రత్యేకమైన కథలకు నిలయమని, ప్రేక్షకులకు ఒక అద్భుతమైన సినిమా అనుభవాన్ని అందించడానికి తాను ఎదురుచూస్తున్నానని తెలిపారు. ప్రస్తుతానికి, ఈ ప్రాజెక్ట్ గురించి పూర్తి వివరాలు వెల్లడికాలేదు. దర్శకుడు, ఇతర నటీ-నటు-లు, సాంకేతిక నిపుణుల వివరాలను నిర్మాణ సంస్థ ఇంకా ప్రకటించలేదు. అయితే, ఈ చిత్రం పాన్ ఇండియా సినిమాగా

తెలుగు, తమిళం, కన్నడ, మలయాళం, హిందీ భాషలలో విడుదల కానుంది. హృతిక్ రోషన్ ప్రస్తుతం జూనియర్ ఎన్టీఆర్ తో కలిసి 'వార్ 2' సినిమాలో నటిస్తున్నారు. మరోవైపు, హోంబాలే ఫిలిమ్స్ కూడా 'కాంతార: చాప్టర్ 1', ఎన్టీఆర్-ప్రశాంత్ నీల్ కాంబినేషన్‌లో రాబోతున్న 'డ్రాగన్' వంటి ప్రతిష్టాత్మక చిత్రాలతో బిజీగా ఉంది. ఈ కొత్త ప్రాజెక్ట్ భారతీయ సినిమా పరిశ్రమలో కొత్త సంచలనం సృష్టించడం ఖాయమని సినీ వర్గాలు అంచనా వేస్తున్నాయి.


# గద్దర్ అవార్డుల ప్రకటన

### ఉత్తమ చిత్రంగా కల్కి మూవీ
### ఉత్తమ నటుడిగా అల్లు అర్జున్
### ఉత్తమ నటిగా నివేదా థామస్
### ఉత్తమ గాయనిగా శ్రేయా ఘోషాల్
### అవార్డుల వివరాలు ప్రకటించిన జయసుధ, దిల్‌రాజ్





గద్దర్ అవార్డుల విభాగంలో ఉత్తమ చిత్రంగా కల్కి, ఉత్తమ నటుడిగా అల్లు అర్జున్, ఉత్తమ నటిగా నివేదా థామస్, ఉత్తమగాయనిగా శ్రేయా ఘోషల్ ఎంపికలయ్యారు. తెలంగాణ ప్రభుత్వం గద్దర్ అవార్డులను ప్రకటించింది. ఎఫ్‌డీసీ చైర్మన్ దిల్ రాజుతో కలిసి జ్యూరీ చైర్‌పర్సన్ జయసుధ మీడియా సమావేశంలో 2024కు సంబంధించిన అవార్డులను ప్రకటించారు. మొత్తం 1248 నామినేషన్లను పరిశీలించిన కమిటీ-.. విజేతలను ఎంపిక చేసింది. తెలంగాణ యుద్ధ నౌక, దివంగత ఉద్యమ నేత గద్దర్ పేరు మీద.. సినీ రంగంలో ఉత్తమ ప్రతిభ కనబర్చిన వారికి ఈ అవార్డులు ఇవ్వాలని కాంగ్రెస్ ప్రభుత్వం నిర్ణయించిన సంగతి తెలిసిందే. గతంలో ఉన్న నంది అవార్డుల స్థానంలో గద్దర్ అవార్డులను ఇవ్వాలని నిర్ణయించారు. ఇందులో భాగంగా తొలిసారి గద్దర్ అవార్డులు అందజేయనున్నారు. ఉత్తమ నటుడిగా అల్లుఅర్జున్, ఉత్తమ చిత్రంగా కల్కి సినిమాను కమిటీ ఎంపిక చేసింది. ప్రముఖ నటి జయసుధ నేతృత్వంలో సినీ అవార్డుల జూరి ఏర్పాటు-అయ్యింది. ఈ క్రమంలో గురువారం ఉదయం గద్దర్ తెలంగాణ సినిమా అవార్డుల వివరాలను అవార్డుల కమిటీ- చైర్మన్ జయసుధ ప్రకటించారు. దాదాపు 14 ఏళ్ల తర్వాత ప్రభుత్వం అవార్డులను ఇవ్వబోతోందని ఫిలిం డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్ దిల్ రాజు అన్నారు. ఎలాంటి ఒత్తిళ్ల, ప్రలోభాలు లేకుండా పారదర్శకంగా అవార్డులను ఎంపిక చేశామని జయసుధ చెప్పారు. అవార్డులు తమకు బూస్ట్ ఇస్తాయని.. ప్రభుత్వం తమకు ఫుల్ ఫ్రీడమ్ ఇచ్చిందన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి , భట్టి విక్రమార్క , కోమటిరెడ్డి , దిల్ రాజుకు ధన్యవాదాలు తెలియజేశారు. 14 ఏళ్ల అనంతరం అవార్డులు ఇవ్వటం సంతోషమన్నారు. బెస్ట్ ఆఫ్






బెస్ట్ కే అవార్డులు వస్తున్నాయని అన్నారు. జూన్ 14న హైటెక్స్‌లో అవార్డుల ప్రదానం జరుగుతుందన్నారు. అలాగే 2014-23 సంవత్సరాలకు సంబంధించిన అవార్డులను త్వరలో ప్రకటిస్తామన్న జ్యూరీ చైర్‌పర్సన్ జయసుధ వెల్లడించారు.

గద్దర్ అవార్డులు దక్కిన వివరాలు ఇలా ఉన్నాయి.

ఉత్తమ చిత్రం - కల్కి
ఉత్తమ రెండో చిత్రం - పొట్టేల్
ఉత్తమ మూడో చిత్రం - లక్కీభాస్కర్
ఉత్తమ నటుడు - అల్లు అర్జున్ (పుష్ప-2)
ఉత్తమ నటి - నివేదా థామస్ (35 చిన్న కథకాదు)
ఉత్తమ డైరెక్టర్ - నాగ్ అశ్విన్ (కల్కి)
ఉత్తమ సహాయ నటుడు - ఎస్‌జే సూర్య (సరిపోదా శనివారం)
ఉత్తమ సహాయ నటి - శరణ్య ప్రదీప్ (అంబాజీపేట మ్యారేజ్‌బ్యాండ్)
ఉత్తమ హాస్యనటుడు - సత్య, వెన్నెల కిషోర్ (మత్తు వదలరా)
ఉత్తమ సంగీత దర్శకుడు - బీమ్స్ (రజాకార్)
ఉత్తమ స్టోరీ రైటర్ - శివ పాలడుగు
ఉత్తమ స్క్రీన్ ప్లే - వెంకీ అట్లూరి (లక్కీ భాస్కర్)
ఉత్తమ గాయకుడు - సిద్ద్ శ్రీరామ్ (ఊరుపేరు భైరవకో)




ఉత్తమ గాయని - శ్రేయా ఘోషల్ (పుష్ప-2)
ఉత్తమ కొరియోగ్రాఫర్ - గణేష్ ఆచార్య (దేవ)
స్పెషల్ జ్యూరీ అవార్డు - దుల్కర్ సల్మాన్ (లక్కీభాస్కర్)
స్పెషల్ జ్యూరీ అవార్డు - అనన్య నాగళ్ల (పొట్టేల్)
బెస్ట్ డెబ్యూ ఫిల్మ్ డైరెక్టర్ - యధువంశీ (కమిటీ- కుర్రాళ్లు)
2024 ఉత్తమ బాలల చిత్రం - 35 చిన్న కథకాదు
బెస్ట్ ఎన్విరాన్‌మెంట్ - హెరిటేజ్-హిస్టరీ విభాగం - రజాకార్
నేషనల్ ఇంటెగ్రిటీ- సోషల్ అప్‌లిఫ్ట్ విభాగం - కమిటీ- కుర్రాళ్లు

# యోగాతో అనారోగ్య సమస్యలు దూరం

మంత్రాలయం(విజయ సారథి):యోగ అనారోగ్య సమస్యలను దూరం చేయడంలో సహాయపడుతుందని మంత్రాలయం ఎంపీడీవో నూర్జాన్ అన్నారు. శనివారం మంత్రాలయంలో అంగన్వాడీ కార్యకర్తలకు యోగాంధ్ర కార్యక్రమంలో భాగంగా శిక్షణ ఇచ్చారు. క్రమం తప్పకుండా యోగా సాధన చేయడం ద్వారా, మన శరీరానికి మరియు మనసుకు చాలా ప్రయోజనాలు పొందవచ్చునని ప్రత్యేక అధికారి నారాయణ పేర్కొన్నారు. కార్యక్రమానికి ఐసిడిఎస్ జిల్లా పిడి నిర్మల, సిపిడిఓ నరసమ్మ తదితరులు పాల్గొన్నారు.



# అవుకు మండలం వైఎస్ఆర్ పార్టీ కన్వీనర్ కాటసాని తిరుపాల్ రెడ్డి.

బనగానపల్లె(విజయ సారధి):బనగానపల్లె పట్టణంలో జూన్ 4 న రాష్ట్ర వ్యాప్తంగా వెన్నుపోటు దినోత్సవాన్ని నిర్వహించనున్న వైఎస్సార్సీపీ పార్టీ.మాజీ ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి ఏడాది పాలనలో ఎన్నో విధ్వంసాలు సృష్టించిన చంద్రబాబు.సంవత్సర కాలం లో వైయస్సార్ పార్టీ శ్రేణుల పై మారణ హోమం సృష్టించిన కూటమిప్రభుత్వం.వైఎస్సార్సీపీ శ్రేణుల పై ఏడాది కాలంలో 766హత్యలు,హత్యాయత్నాఏడాదికాలంలో కూటమి



ప్రభుత్వంలో 390 మంది వైఎస్సార్సీపీ కార్యకర్తలు నాయకులు హత్యకు గురి.2466 మంది పై అక్రమ కేసులు,500 మందిని అక్రమంగా జైళ్లకు,440 మంది సోషల్ మీడియా ఆక్టివిస్ట్ ల పై అక్రమ కేసులు పెట్టిన కూటమి ప్రభుత్వం.కూటమి పాలనలో మహిళల పై అఘాయిత్యాలు,అత్యాచారాలు.కూటమి హయం లో బాహాటంగా అక్రమ రేషన్ బియ్యం తరలింపుఏడాది కాలం అవుతున్న సూపర్ సిక్స్ పథకాలు ఎక్కడ బాబు.17 మెడికల్ కాలేజీలను తెచ్చిన ఘనత వైఎస్ జగన్ మోహన్ రెడ్డి వైయస్ జగన్ తెచ్చిన మెడికల్ కాలేజీ లను ప్రవేట్ పరం చేయనున్న కూటమి ప్రభుత్వం.బనగానపల్లె నియోజకవర్గం లో ఎమ్మెల్యే గా తాను తెచ్చిన రోడ్లనే చేస్తున్న కూటమి ప్రభుత్వం.గ్రావెల్ తరలించడానికి టిప్పర్ కు 1200 రూపాయలు వసూలు చేస్తున్న టీడీపీ నాయకులు... బనగానపల్లె మాజీ ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి ఈ కార్యక్రమంలో అవుకు మండలం వైఎస్ఆర్ పార్టీ కన్వీనర్ కాటసాని తిరుపాల్ రెడ్డి , నంద్యాల జిల్లా వైఎస్ఆర్ పార్టీ యువజన విభాగం అధ్యక్షుడు గుండం నాగేశ్వర్ రెడ్డి , జిల్లా వైఎస్ఆర్ పార్టీ ప్రచార కార్యదర్శి సిదం రెడ్డి రామ్మోహన్ రెడ్డి , వైఎస్ఆర్ పార్టీ మైనార్టీ నాయకులు అబ్దుల్ ఫైజ్ అత్తార్ జాహిద్ హుస్సేన్ , వైఎస్ఆర్ పార్టీ నాయకులు జిల్లాల శంకర్ రెడ్డి అంబటిరవిరెడ్డి తదితరులు పాల్గొన్నారు

# బీఆర్ఎస్ బీజేపీలో కలిసే ప్రసక్తే లేదు..

## తేల్చిచెప్పిన ఎమ్మెల్సీ మధుసూదనాచారి



హైదరాబాద్ : బీఆర్ఎస్ పార్టీ బీజేపీలో కలవబోతుంది అనే కొంతమంది వ్యక్తులు, కొన్ని రాజకీయ పార్టీలు చేస్తున్న కుట్రలను తీవ్రంగా ఖండిస్తున్నామని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ మధుసూదనాచారి పేర్కొన్నారు. తెలంగాణ భవన్‌లో మధుసూదనాచారి మీడియాతో మాట్లాడారు. ఉమ్మడి ఏపీలో కాంగ్రెస్ వ్యతిరేకంగా టీడీపీ ఆవిర్భావం జరిగింది. ప్రతికూల పరిస్థితుల్లో కేసీఆర్ టీఆర్ఎస్‌ను స్థాపించారు. తెలంగాణ అంటే నక్సలైట్లు అన్న సందర్భంలో కేసీఆర్ పార్టీని పెట్టారు. కాంగ్రెస్, టీడీపీలకు ధీటుగా టీఆర్ఎస్ ఆవిర్భావం జరిగింది. ఇద్దరు బలమైన నాయకులు చంద్రబాబు, వైఎస్ఆర్‌ను కేసీఆర్ ఎదుర్కొన్నారు. తెలంగాణ సాధించి కేసీఆర్ సీఎం అయ్యి అభివృద్ధి చేశారు. బీఆర్ఎస్ పార్టీని బలహీనపర్చాలని కుట్ర పూరితంగా ప్రచారం చేస్తున్నారు. కాంగ్రెస్, బీజేపీ పార్టీలు తెలంగాణ ప్రయోజనాలను కాపాడవని ఆయన స్పష్టం చేశారు.కేసీఆర్ సీఎంగా లేనందుకు ప్రజలు బాధపడుతున్నారు. కేసీఆర్ పాలన చర్చకు వస్తే కాంగ్రెస్, బీజేపీల రాజకీయ పునాదులు కదులుతాయి. పరిపాలనలో కాంగ్రెస్, బీజేపీ ప్రజల మెప్పు పొందాలి. కేంద్రమంత్రుల భాష, వారి పాలన ప్రజలు అసహ్యించుకునే విధంగా ఉ ంది. కేసీఆర్ నాయకత్వం పట్ల ప్రజలు సానుకూలంగా ఉన్నారు. జూన్ 2వ తేదీన తెలంగాణ భవన్‌లో ఆవిర్భావ వేడుకలు జరుగుతాయి. కేసీఆర్ ఆలోచనలు నాకు తెలుసు. తెలంగాణ ప్రయోజనాలకు ఎట్టి పరిస్థితుల్లో భంగం కలగదు. తెలంగాణ ప్రజలు ఉన్నంతవరకు బీఆర్ఎస్ ఉంటుంది. పార్టీలో ఏ నిర్ణయం అయినా కేసీఆర్ తీసుకుంటారు. జూన్ 2వ తేదీన కాళేశ్వరం ప్రాజెక్టుపై మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీష్ రావు పవర్ పాయింట్ ప్రెజెంటేషన్ ఇస్తారు అని మధుసూదనాచారి తెలిపారు.

# కల్వకుంట్ల ఆర్ట్స్ పతాకంపై చార్ పత్తా సినిమా మొదలైంది?

## కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్



కరీంనగర్ మే 31,:నిర్మాత దర్శకత్వం కల్వకుంట్ల ఆర్ట్స్ పతాకంపై కాంగ్రెస్ పార్టీ దర్శకత్వంలో కల్వకుంట్ల కవిత ప్రధాన పాత్రధారిగా చార్ పత్తా సినిమాను నడిపిస్తోందని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ వ్యాఖ్యానించారు. ప్రజలకు ఎలాంటి మేలు కలిగించని ఇట్లా డ్రామాలతో సాధించేదేమీలేదన్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రజలకు ఇచ్చిన 6 గ్యారంటీలను అమలు చేయడంలో ఘోరంగా విఫలమైందని, దీనిపై ప్రజలు తీవ్రమైన ఆగ్రహంతో ఉండటంతో వాళ్ల దృష్టిని మళ్లించేందుకు ఇట్లాంటి ఎత్తుగడ వేస్తోందని విమర్శించారు. కరీంనగర్ లోని మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయంలో, చొప్పదండి నియోజకవర్గం గంగాధర మండలంలోని మధురానగర్ లో, బోయినిపల్లి మండలం వెంకట్రావుపల్లెలో వివిధ అభివృద్ధి కార్యక్రమాలకు కేంద్ర మంత్రి బండి సంజయ్ శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం, మాజీ ఎమ్మెల్యే బొడిగె శోభ, కరీంనగర్ మాజీ మేయర్ సునీల్ రావు తదితరులతో కలిసి బండి సంజయ్ మీడియాతో మాట్లాడారు. ఏమన్నారంటే:గతంలో కరీంనగర్ లోని అగ్ని ప్రమాదం సంభవించినప్పుడు ప్రశాంతనగర్ లోని వడ్డెర బస్తీలో 13 గుడిసెలు పూర్తిగా, మరో 12 గుడిసెలు పాక్షికంగా దగ్ధమైన విషయం తెలిసిందే. ఆ సమయంలో కేంద్ర మంత్రితోపాటు నాటి మేయర్ సునీల్ రావు బాధితులను పరామర్శించి తాత్కాలిక షెల్టర్ ఏర్పాటు చేశారు. అందరికీ నిత్యావసర వస్తువులన్నీ అందించారు. అట్లాగే ఇండ్లు నిర్మించుకోవడానికి ఆర్థిక సాయం అందించారు. వారి బతుకు దెరువుకు అవసరమైన 13 డ్రిల్లింగ్ మిషన్లను ఎంపీ లాడ్స్ నుండి కొనుగోలు చేసి బాధితులకు పంపిణీ చేశారు.గంగాధర మండలంలో జాతీయ ఉపాధి హామీ పథకం కింద రూ.2.63 కోట్ల వ్యయంతో 23 గ్రామాల్లో వివిధ అభివృద్ధి పనులు చేపట్టినం. అందులో భాగంగా రూ.30 లక్షల వ్యయంతో చేపట్టిన సీసీ రోడ్లు, అంతర్గత డ్రైనేజీ పనులను స్థానిక ఎమ్మెల్యే మేడిపల్లి సత్యంతో కలిసి ప్రారంభించుకోవడం సంతోషంగా ఉంది. అట్లాగే రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినిపల్లి మండలం వెంకట్రావుపల్లెలో ప్రధానమంత్రి గ్రామీణ సడక్ యోజన పథకం కింద 2 కోట్ల 33 లక్షల కోట్ల నిధులతో చేపట్టిన హైలెవెల్ బ్రిడ్జి పనులకు స్థానిక ఎమ్మెల్యేతో కలిసి శంకుస్థాపన చేయడం జరిగింది. చొప్పదండి అసెంబ్లీ నియోజకవర్గంలో 2.64 కోట్ల జాతీయ ఉపాధి హామీ పథకం నిధులతో 23 గ్రామ పంచాయతీల్లో సీసీ రోడ్డు, డ్రైనేజీ, ఇతర అభివృద్ది పనులు చేపట్టడం జరిగింది. ప్రజల ఇబ్బందులను గుర్తుంచుకుని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సహకారంతో అభివృద్ధి పనులు చేస్తున్నాం. రాబోయే రోజుల్లో ఈ నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసేందుకు క్రుషి చేస్తున్నాం. అందులో భాగంగానే రూ.30 లక్షలతో అంతర్గత రోడ్లు, డ్రైనేజీ ని ప్రారంభించుకున్నాం. రాబోయే రోజుల్లో సీఆర్ఐఎఫ్ నిధులతో ఈ ప్రాంతాన్ని మరింత అభివృద్ధి చేసేందుకు క్రుషి చేస్తాం.ఈసారి బీజేపీకి ఇద్దాం అవకాశం అని ప్రజలు నిర్ణయానికి వచ్చారు. ఈ విషయంలో కాంగ్రెస్, బీఆర్ఎస్ కలిసి బీజేపీని అధికారంలోకి రాకుండా అడ్డుకోవాలని చూస్తున్నాయి. వాళ్లెన్ని కుట్రలు చేసినా బీజేపీని అధికారంలోకి రాకుండా ఈసారి అడ్డుకోలేరు.

# ఢిల్లీ హైకోర్టులో లాలూ ప్రసాద్ యాదవ్‌కు చుక్కెదురు



న్యూఢిల్లీ: ఆర్జేడీ అధ్యక్షుడు, బీహార్ (మాజీ ముఖ్యమంత్రి లాలూ ప్రసాద్ యాదవ్ కు ఢిల్లీ హైకోర్టు లో చుక్కెదురైంది. ల్యాండ్ ఫర్ జాబ్స్ కుంభకోణానికి సంబంధించిన అవినీతి కేసులో ట్రయల్ కోర్టు విచారణ జరపకుండా స్టే విధించాలంటూ ఆయన దాఖలు చేసిన పిటిషన్‌ను హైకోర్టు కొట్టివేసింది.ఆర్జేడీ చీఫ్ లాలూ ప్రసాద్ యాదవ్ బీహార్ ముఖ్యమంత్రిగా ఉ న్నప్పుడు ల్యాండ్స్ తీసుకుని ఉద్యోగాలు ఇచ్చినట్లుగా ఆరోపణలు ఉన్నాయి. ఈ కేసును సీబీఐ దర్యాప్తు చేసి చార్జ్‌షీట్ దాఖలు చేసింది. ప్రస్తుతం ట్రయల్ కోర్టులో ఈ కేసు విచారణ జరుగుతోంది. ఈ నేపథ్యంలో ట్రయల్ కోర్టు విచారణపై స్టే విధించాలంటూ లాలూ యాదవ్ ఢిల్లీ హైకోర్టులో పిటిషన్ వేశారు. ఆ పిటిషన్‌ను హైకోర్టు డిస్మిస్ చేసింది.

# దోపిడీని అరికట్టాలని మోకాళ్లపై కూర్చుని విత్తన పత్తి రైతుల నిరసన



జోగులాంబ గద్వాల : విత్తన పత్తి రైతులపై జరుగుతున్న దోపిడీని అరికట్టాలని డిమాండ్ చేస్తూ నడిగడ్డ హక్కుల పోరాట సమితి కన్వీనర్ రంజిత్ కుమార్ ఆధ్వర్యంలో రైతులు కలెక్టరేట్ ఎదుట మోకాళ్లపై కూర్చుని తెలిపారు. అనంతరం అదనపు కలెక్టర్ లక్ష్మీనారాయణకు వినతి పత్రం అందజేశారు.విత్తన పత్తి ప్యాకెట్ ధర పెంచాలని , ఫెయిల్ అయిన విత్తనాలకు రీ శాంపిల్ చేయాలని కోరుతూ కన్వీనర్ రంజిత్ కుమార్ డిమాండ్ చేశారు. జిల్లాలో సుమారు 40 వేల ఎకరాల్లో 35 వేల మంది రైతులు విత్తనపత్తిని సాగు చేస్తున్నారని చెప్పారు. కంపెనీలు ఇచ్చే వాస్తవ విత్తనాలను రైతులకు అందించకుండా ఆర్గనైజర్లు విత్తన ప్యాకెట్ ధరల విషయంలో, అడ్వాన్సుల విషయంలో రైతులకు చెప్పకుండా మోసం చేస్తున్నారని ఆరోపించారు. కంపెనీలు ఆర్గనైజర్లకు విత్తనాలు ఇవ్వకుండా నేరుగా రైతులకు ఇవ్వాలని డిమాండ్ చేశారు.రైతులు పంట పండించిన తర్వాత ఆర్గనైజర్ల ద్వారా ఆయా కంపెనీలకు రైతులు విత్తనపత్తినిస్తున్నారని ఈ విధంగా సేకరించిన పత్తిని ఆయా జీఓటీ పరీక్షను నిర్వహించి ఫలితాలు రావడానికి రెండు నెలలు గడువు ఉంటుందన్నారు. కానీ ఆర్గనైజర్లు మాత్రం మళ్లీ పంట కాలం వరకు ఫలితాలను చెప్పడం లేదని ఆరోపించారు.కంపెనీలు ఇచ్చే ఫలితాల్లో రైతులను మోసం చేస్తున్నారని ఆరోపించారు జీవోటి ఫలితాల్లో ఫెయిల్ కాకుండా ఫెయిల్ అయినట్లు చూయిస్తూ రైతులకు వారికి చెల్లించాల్సిన నగదు చెల్లించడం లేదన్నారు. ఈ ఆందోళనలో నాయకులు గజేంద్ర, బుజ్జిబాబు, రైతులు పాల్గొన్నారు.

# లారీ, ఆటో ట్రాలీ ఢీ?ఒకరు మృతి

హైదరాబాద్,గచ్చిబౌలి పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగినరోడ్డు ప్రమాదంలో ఒకరు మృతి చెందారు. 13 మందికి గాయాలు అయ్యాయి. గోపనపల్లి ఎన్టీఆర్ నగర్ నుండి వట్టినాగులపల్లి కి 14 మంది కూలీలతో ట్రాలీ ఆటో వెళ్తుంది.. ఎదురుగా ఆర్ఎంసి లారీ వేగంగా,నిర్లక్ష్యంగా వచ్చి కూలీలతో వెళ్తున్న ట్రాలీ ఆటోను ఢీకొంది. దాంతో ఆటో బోల్తా పడింది. ఈ ప్రమాదంలో ట్రాలీలో వెళుతున్న 14 మందికి తీవ్ర గాయాలు కావడంతో ,చికిత్స నిమిత్తం హాస్పిటల్ కు తరలించారు. అందులో చికిత్స పొందుతూ దిల్ కుష్ అనే వ్యక్తి మృతి చెందాడు.

# కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మెడలు వంచుదాం..

## ఉద్యమాలతో కార్మికుల హక్కులు సాధించుకుందాం




వరంగల్ : కార్మికుల సంక్షేమాన్ని కేంద్రంలోని బిజెపి, రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వాలు నిర్వీర్యం చేస్తున్నాయని బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే దాస్యం వినయ్ భాస్కర్ మండి పడ్డారు. దేశంలోనూ రాష్ట్రంలోనూ కార్మికుల హక్కుల సాధన కోసం ప్రభుత్వాలకు వ్యతిరేకంగా బలమైన ఉద్యమాలు నిర్మించాల్సిన సమయం ఆసన్నమైందని అన్నారు. కార్మిక మాసోత్సవాల్లో భాగంగా బాలసముద్రంలోని ప్రొఫెసర్ జయశంకర్ సార్ స్మృతివనం ఏకశిలా పార్కు వద్ద వివిధ కార్మిక సంఘాలతో కలిసి దాస్యం వినయ్ భాస్కర్ నేతృత్వంలో ధర్నా కార్యక్రమాన్ని శనివారం రోజున నిర్వహించారు.ఈ సందర్భంగా వినయ్ భాస్కర్ మాట్లాడుతూ.. బిజెపి, కాంగ్రెస్ ప్రభుత్వాలపై నిప్పులు చెరిగారు. కార్మికులు ఎదుర్కొంటోన్న వివిధ సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకు రావాలన్న ఉద్దేశంతోనే ధర్నా చేస్తున్నట్లు తెలిపారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన నాలుగు లేబర్ కోడ్‌లను తక్షణమే ఉపసంహరించుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో వేలాది మంది చిరు వ్యాపారుల కుటుంబాలను మున్సిపల్ అధికారులు, ట్రాఫిక్ పోలీసులు వేధించడాన్ని ఆపేయాలని ఆయన డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం చిరు వ్యాపారుల రక్షణ కోసం నాడు చట్టం తెచ్చేలా బీఆర్ఎస్ ఎంపీలు ఒత్తిడి తెచ్చారని గుర్తు చేశారు.ముఖ్యమంత్రిగా కేసీఆర్ పాలనలో మున్సిపల్ శాఖ మంత్రిగా కేటీఆర్ వీధి వ్యాపారులకు అనేక రుణాలను, వెండింగ్ జోన్లను ఏర్పాటు చేయడం జరిగిందని వివరించారు. నాడు తెచ్చిన 2014 చిరు వ్యాపారుల రక్షణ చట్టాన్ని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు నిర్లక్ష్యం చేస్తున్నాయని, వరంగల్ మున్సిపల్ అధికారులు పట్టించుకోవడం లేదని విమర్శించారు. తెలంగాణాలోని కాంగ్రెస్ ప్రభుత్వం కార్మిక మంత్రిని కూడా నియమించకుండా ఏడాదిన్నర పాలన సాగించేసిందంటేనే కార్మికులపై వారికున్న చిత్తశుద్ధి అర్థం అవుతోందన్నారు. కార్మికులకు ఏమీ చేయని కాంగ్రెస్? భవన నిర్మాణ కార్మికుల వెల్ఫేర్ బోర్డు నిధులను మాత్రం మళ్లించేసి కార్మికులను ముంచిందని మండిపడ్డారు. అసంఘటిత, సంఘటిత రంగంలోని కార్మికులకు సామాజిక,ఆర్థిక భద్రతలు కల్పించడంతో పాటు వారికి ఇఎస్ఐ సదుపాయాన్ని కల్పించాలని డిమాండ్ చేశారు.గతంలో ముఖ్యమంత్రి కేసీఆర్ కార్మిక భవన్ కోసం కేటాయించిన 2600 గజాల స్థలంలో కార్మిక భవనం నిర్మాణానికి నిధులు కేటాయించి నిర్మాణ పనులు ప్రారంభించాలని డిమాండ్ చేశారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేయాలని సూచించారు. బీడీకార్మికుల పింఛను విధానంలో 2014 అనే కటాఫ్‌ను ఎత్తివేయాలన్నారు. స్కీమ్ వర్కర్లకు ఎన్నికల ప్రచారంలో ఇచ్చిన హామీ మేరకు రూ. 26 వేల పింఛను అందించాలన్నారు. జూన్ 9న దేశ వ్యాప్తంగా జరుగుతోన్న సార్వత్రిక సమ్మెలో ప్రతీ ఒక్క కార్మిక సంఘం.. ప్రతీ కార్మికుడూ పాల్గొని దాన్ని విజయవంతం చేయాలని పిలుపు నిచ్చారు. పోరాటాలతోనే మన హక్కులు సాధించుకోగలం.. ఉ ద్యమాలతోనే నిరంకుశ ప్రభుత్వాల మెడలు వంచగలం అని వినయ్ భాస్కర్ ఉద్వేగ పూరితంగా పిలుపు నిచ్చారు.రానున్న రోజుల్లో కార్మికుల సమస్యలపై రక రకాల ఉద్యమాలతో దూసుకుపోదా మని ఆయన అన్నారు. ఈ కాంగ్రెస్ ప్రభుత్వం ఆటో కార్మికుల పొట్ట కొట్టిందని అన్నారు. ఆటో కార్మికులకు కాంగ్రెస్ ఇచ్చిన హామీ మేరకు సంవత్సరానికి రూ.12,000 నగదును భృతి ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఆత్మహత్య చేసుకున్న ఆటో కార్మికుల కుటుంబాలను ఆదుకోవా లని కోరార రఘుపతి రెడ్డి, శివకుమార్, కాటపురపు రాజు, రాజారపు రాజు, బిక్షపతి, రఘు, కృష్ణ, రాజు, ఎండి ఇస్మాయిల్, గుంజ స్వామి, కొండయ్య రవి, మా తెలంగాణ ఆటో యూనియన్ నాయకులు ప్రతాపరుద్ర ఆటో యూనియన్ నాయకులు భవన నిర్మాణ రంగ 14 రంగాల నాయకులు చిరు వ్యాపారులు, పెద్ద ఎత్తున కార్మిక నాయకులు కార్మికులు హాజరయ్యారు.

# పెన్షనర్ల, ఉద్యోగుల రాయితీలను ప్రభుత్వం వెంటనే చెల్లించాలి : సుదర్శన్ రెడ్డి

నేరేడుచర్ల, మే 31 : రాష్ట్ర ప్రభుత్వం పెన్షనర్లకు, ఉద్యోగులకు చెల్లించాల్సిన రాయితీలను వెంటనే చెల్లించాలని సూర్యాపేట జిల్లా పెన్షనర్ల సంఘం సూర్యాపేట జిల్లా అధ్యక్షుడు నాగిరెడ్డి సుదర్శన్ రెడ్డి రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం నేరేడుచర్లలోని పెన్షనర్ల భవనంలో నిర్వహించిన సామూహిక జన్మదిన వేడుకలు అలాగే కోదాడలో ఇటీవల నిర్వహించిన పెన్షనర్ల రాష్ట్రస్థాయి క్రీడా పోటీల్లో గెలుపొందిన జిల్లా క్రీడాకారులను సన్మానించిన సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు.గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో మూడు డీఏలు, కాంగ్రెస్ ప్రభుత్వంలో రెండు డీఏలు చెల్లించాలన్నారు. తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం రోజు వరకు కనీసం రెండు డీఏలు అయినా చెల్లించాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం పీఆర్సీ ఇవ్వడం లేదని, ఈహెచ్ఎస్ కార్డుల ద్వారా ఉచిత వైద్యం అందించడం లేదన్నారు. కార్పొరేట్ ఆస్పత్రులకు ప్రభుత్వం ఈహెచ్ఎస్ కార్డుల బిల్లులు చెల్లించకపోవడం వల్ల వైద్య సేవలు అందించడం లేదన్నారు. తక్షణమే ఈహెచ్ఎస్ కార్డులు అందజేసి ఉచిత వైద్య సౌకర్యం కల్పించే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. తమ వేతనం నుండి ఒక శాతం ప్రభుత్వం మరొక శాతం కలుపుకుని బీమా కంపెనీ సహకారంతో హెల్త్ కార్డులు అందజేయాలని కోరారు.పదవీ విరమణ పొందిన ఉద్యోగులకు రావాల్సిన రాయితీలు ప్రభుత్వం రెండు నుండి మూడు సంవత్సరాల వరకు చెల్లిస్తుందని, హైకోర్టుకు వెళ్లిన పెన్షనర్లకు మాత్రం రెండు నెలల్లో చెల్లించాలని హైకోర్టు ఆదేశించగా కోర్టుకు వెళ్లిన వారికి మాత్రమే ప్రభుత్వం అందజేస్తుందన్నారు. కోర్టుకు వెళ్లినా వెళ్లకపోయినా పెన్షనర్లందరికీ ఒకే విధంగా రాయితీలు అందజేయాలన్నారు. ఈ సమావేశంలో జిల్లా కౌన్సిల్ సభ్యుడు వారిపెల్లి చంద్రశేఖర్ రావు, నేరేడుచర్ల పెన్షనర్ల సంఘం అధ్యక్షుడు చింతకుంట్ల పూర్ణచంద్రారెడ్డి, ప్రధాన కార్యదర్శి పొతగంటి సత్యనారాయణ, కోశాధికారి బండి బుద్ధారెడ్డి, నేరేడుచర్ల. హుజూర్‌నగర్ సంఘాల అసోసియేట్ అధ్యక్షులు చావా వీరభద్రరావు, ఎం ఎస్ ఎన్ రాజు, హుజూర్‌నగర్ సంఘం అధ్యక్షుడు చెన్న సోమయ్య, ప్రధాన కార్యదర్శి కొప్పుల వీరారెడ్డి, భవన నిర్మాణ కమిటీ కోశాధికారి ఉప్పల లక్ష్మారెడ్డి, పోరెడ్డి శ్రీరామ్ రెడ్డి, బొడ్డుపల్లి సుందరయ్య, సుభాష్ చంద్రబోస్, పెన్షనర్లు, వారి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## పొగాకు క్యాన్సర్ కు కారణం.

అనంతపురం(విజయ సారథి):ప్రపంచ పొగాకు నివారణ దినము సందర్భంగా నగరంలోని ప్రభుత్వ మెడికల్ కళాశాలలో మెడికల్ కళాశాల డిపార్ట్మెంట్ ఆఫ్ రెస్పిరేటరీ మెడిసిన్, డిపార్ట్మెంట్ ఆఫ్ కమ్యూనిటీ మెడిసిన్, ఎన్ఎస్ఎస్ యూనిట్ సంయుక్త ఆధ్వర్యంలో శనివారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న మెడికల్ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య డా.ఎస్.మాణిక్యరావు మాట్లాడుతూ పొగాకు ఉత్పత్తుల వాడకాలు మన జీవితాలను చిన్నాభిన్నం చేస్తాయని, పొగాకు క్యాన్సర్ కు కారకమని, వైద్య విద్యార్థులు ఎవ్వరు పొగాకు ఉత్పత్తుల జోలికి వెళ్లవద్దని పిలుపు ఇచ్చారు. ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి సూపరింటెండెంట్ ఆచార్య డా.కె.ఎస్.ఎస్ వెంకటేశ్వరరావు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ జీవితంలో పొగాకు వాడకానికి వ్యతిరేకంగా ఉంటామని ప్రమాణం చేసుకుని మంచి ఆరోగ్యంతో జీవించి కుటుంబానికి రక్షణగా నిలవాలని, ఊపిరితిత్తుల క్యాన్సర్ కు పొగాకు దారితీస్తుందని తెలిపారు. ఆ తరువాత రెస్పిరేటరీ మెడిసిన్ సహాయ ఆచార్యులు డా. శ్రీధర్ పొగాకు ఉత్పత్తుల దూరంగా ఉంటామని అందరితో ప్రమాణం చేయించారు. ఈ కార్యక్రమంలో శ్వాసకోసుల వ్యాధి విభాగం ప్రధాన విభాగాధిపతి ఆచార్య డా.రామస్వామి, డా.అశోక్ కుమార్, డా.కావేటి సతీష్ కుమార్, డా.సౌజన్య లక్ష్మి, ఇతర డాక్టర్లు సురేష్, ఆదినటేష్, సుమన గోపీచంద్, మనోరంజన్ రెడ్డి, అనిల్ కుమార్, వరదరాజులు, నీరజ, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ డా.ఆదిరెడ్డి పరదేశి నాయుడు, పోస్ట్ గ్రాడ్యుయేట్ వైద్య విద్యార్థులు పాల్గొన్నారు.




## వైయస్సార్ స్టేడియం లో రేపు జరగనున్న యోగ కార్యక్రమ ఏర్పాట్లను పరిశీలించిన జిల్లా కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి.



కడప(విజయ సారథి):జూన్ ఒకటో తేదీన స్థానిక వైయస్సార్ స్టేడియం లో నిర్వహించనున్న యోగా కార్యక్రమ ఏర్పాట్లను శనివారం సాయంత్రం అధికారులతో కలిసి జిల్లా కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి పరిశీలించారు. స్టేడియంలోపల స్టేజి, యోగా చేసే ప్రాంగణాన్ని పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు.×30 సెక్టార్లుగా విభజించుకుని వందమందికి ఒక అధికారిని ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. అలాగే స్టేడియంలోని నాలుగోవైపులా త్రాగునీటి వసతులు కల్పించాలన్నారు. అలాగే మెడికల్ టీమ్, అంబులెన్స్ లను అందుబాటులో ఉంచుకోవాలని సూచించారుయోగాంధ్ర కార్యక్రమం విజయవంతంగా నిర్వహించేందుకు ప్రణాళికాబద్ధంగా అన్ని ఏర్పాట్లను పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. కుటుంబాలను,పిల్లలను యోగ కార్యక్రమంలో భాగస్వామ్యం చేయాలని అధికారులకు సూచించారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ మనోజ్ కుమార్ రెడ్డి, కడప ఆర్డీవో జాన్ ఇర్విన్, డీఈవో శంషుద్దీన్, మెప్మా పిడి కిరణ్ కుమార్, డిఆర్డిఏ ఇంచార్జి పిడి రాజ్యలక్ష్మి,తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ సుగుదేంద్ర తీర్థ స్వామీజీ గదగ్ పర్యటన



గదగ్/మంత్రాలయం(విజయ సారథి): శ్రీ సుబుధేంద్ర తీర్థ స్వామీజీ నిన్న కర్ణాటకలోని గదగ్‌ను సందర్శించారు. ఆయన వచ్చినప్పుడు, గదగ్‌లోని భక్తులు, శిష్యులు ఆయనకు ఎంతో భక్తితో స్వాగతం పలికి గురువందనాన్ని నిర్వహించారు.శనివారం గదగ్ లోని కలశపురలో కొత్తగా నిర్మించిన మఠంలో శ్రీ రాఘవేంద్ర స్వామిగలవర మృత్తిక బృందావనం యొక్క ప్రతిష్టపన ఆచారాలను శ్రీ స్వామీజీ నిర్వహించారు. ఈ వేడుకలో భాగంగా శ్రీ రాయల పవిత్ర మృత్తిక బృందావనానికి కుంభాభిషేకం మరియు ప్రత్యేక పూజలు నిర్వహించారు.దీని తరువాత శ్రీ బ్రహ్మ కరార్చిత మూల రామదేవర పూజ మరియు శ్రీ రాయలకు మహా మంగళారతి జరిగింది. ఈ శుభ సందర్భాన్ని వీక్షించడానికి భక్తులు మరియు శిష్యులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు, ముద్రధారణ మరియు ఫలమంత్రక్షతేతో పాటు శ్రీ హెచ్. శ్రీ స్వామీజీ యొక్క దైవిక ఆశీర్వాదాలను పొందారు.

# షర్మిలమ్మ కర్నూలు జిల్లా పర్యటనను విజయవంతం చేయండి

### :సిటీ కాంగ్రెస్ అధ్యక్షులు షేక్ జిలాని భాష



కర్నూలు(విజయ సారథి):ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల రెడ్డి కర్నూలు జిల్లా పర్యటనను విజయవంతం చేయాలని కర్నూలు నగర కాంగ్రెస్ అధ్యక్షుడు షేక్ జిలాని భాష తెలియజేశారు. జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో శనివారం జరిగిన సమీక్ష సమావేశంలో జిలాని భాష మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కారంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు విఫలమయ్యాయని, ఎన్నికల ముందు ఇచ్చిన హామీలు అమలు చేయాలని కోరుచు,ఆంధ్ర ప్రదేశ్ లో కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేసే దిశలో భాగంగా రాష్ట్రంలోని అన్ని జిల్లాల పర్యటనలో భాగంగా కర్నూలు జిల్లాలో జూన్ 11వ తేదీన సాయంత్రం మూడు గంటలకు షర్మిలమ్మ గారు కర్నూలు జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నందు కార్యకర్తల సమావేశమునకు విచ్చేయుచున్నారని కనుక ఈ సమావేశమునకు కాంగ్రెస్ నాయకులు, నియోజక వర్గాల కోఆర్డినేటర్లు, జిల్లా కాంగ్రెస్ అనుబంధ సంస్థల నాయకులు, మండల కాంగ్రెస్ అధ్యక్షులు, నగర కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొని ఈ కార్యక్రమమును విజయవంతం చేయవలెనని జిలాని భాష తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ ఎం సుధాకర్ బాబు, కోడుమూరు కోఆర్డినేటర్ అనంతరత్నం మాదిగ, యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు మహేంద్ర నాయుడు, ఐఎన్టీయూసీ జిల్లా అధ్యక్షులు బి బతుకన్న, ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షులు ఎన్సి బజారన్న, మైనార్టీ సెల్ జిల్లా అధ్యక్షులు షేక్ ఖాజా హుస్సేన్, జిల్లా మహిళా కాంగ్రెస్ ఎస్ ప్రమీల, కాంగ్రెస్ నాయకులు షేక్ రియాజుద్దీన్, సయ్యద్ ఖాద్రీ పాష, అబ్దుల్ హై, ఐఎన్టియుసి ఆర్ ప్రతాప్ మొదలగు వారు పాల్గొన్నారు.

## అనంతపురం నియోజకవర్గంలో పింఛన్ల పంపిణీ చేసిన ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్.

### జూన్ 4న విధ్వంసం నుంచి అభివృద్ధి వైపు కార్యక్రమం

అనంతపురం(విజయ సారథి):అనంతపురం నగరంలో అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ పలు కాలనీల్లో పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్నారు. శనివారం ముందుగా నారాయణపురం గ్రామపంచాయితీలోని సోమనాథ్ నగర్ చౌరస్తా నుంచి పింఛన్ల పంపిణీని ఎమ్మెల్యే ప్రారంభించారు. అనంతరం 41వ డివిజన్ లోని హనుమాన్ కాలనీ 60వ సచివాలయం వద్ద పింఛన్లు పంపిణీ చేశారు. ఆతర్వాత 50వ డివిజన్ లోని టి.టి.డి కళ్యాణమండపం వద్ద జరిగిన పింఛన్ పంపిణీలో పాల్గొన్నారు. 44వ డివిజన్ 1వ రోడ్డు ఏడీసీసీ బ్యాంకు వద్ద కూడా పింఛన్లు పంపిణీ చేశారు. ప్రతి నెల సచివాలయం సిబ్బంది ఇంటి వద్దకే వచ్చి పింఛన్ల పంపిణీ చేస్తున్నారా లేదా అని లబ్ధిదారులను అడిగి తెలుసుకున్నారు. తమకు నెల నెల క్రమం తప్పకుండా ఇంటి వద్దకే పింఛన్లు పంపిణీ చేస్తున్నారని చెప్పారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దగ్గుపాటి మాట్లాడుతూ ఎన్నికల ముందు ఇచ్చిన హామీ మేరకు అధికారంలోకి రాగానే 3 వేల రూపాయలు ఉన్న పింఛన్ ను 4 వేలకు పెంచామన్నారు. పూర్తిగా అనారోగ్యానికి గురైన వారికి 15 వేల రూపాయలు పింఛన్ ఇస్తున్నట్లు తెలిపారు. జూన్ ఒకటవ తేదీ ఆదివారం కావడంతో ఒకరోజు ముందుగానే మే 31 తారీఖునే పింఛన్లు పంపిణీ చేస్తున్నామన్నారు. ముఖ్యమంత్రి దగ్గర నుంచి కిందిస్థాయి కార్యకర్త వరకు నేరుగా ఇంటింటికీ వెళ్లి పింఛన్లు ఇస్తున్నామంటే తమ ప్రభుత్వ చిత్తశుద్ధి ఏంటో ఒకసారి తెలుసుకోవాలన్నారు. గత ప్రభుత్వ హయాంలో 2వేలు ఉన్న పింఛన్ ను 3వేలు చేసేందుకు ఐదేళ్లు పట్టిందన్నారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీ మేరకు మెగా డీఎస్సీ నోటిఫికేషన్ విడుదల చేసే 16 వేలకుపైగా ఉపాధ్యాయ పోస్టులు భర్తీ చేస్తున్నట్లు తెలిపారు. 200 అన్న క్యాంటీన్లు మళ్లీ ప్రారంభించామన్నారు. ప్రజల భూములను కాజేసే విధంగా ఉన్న ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ ను రద్దు చేసినట్లు వివరించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు 7 లక్షల కోట్ల రూపాయల పెట్టుబడులు తీసుకొచ్చి 6 లక్షల ఉద్యోగాలు కల్పిస్తున్నారన్నారు. 175 నియోజకవర్గాల్లో పారిశ్రామిక వాడలు ఏర్పాటు చేస్తున్నారన్నారు. జూన్ 4వ తేదీన తాము విధ్వంసం నుంచి అభివృద్ధి వైపు కార్యక్రమాన్ని పెద్ద ఎత్తున నిర్వహిస్తున్నట్లు చెప్పారు. రెండు రోజుల క్రితం సచివాలయం ఉద్యోగిని స్థానిక నాయకుడు ఫోన్లో దూషించిన సంఘటన మీద ఖచ్చితంగా చర్యలు ఉంటాయన్నారు. ఉద్యోగుల మీద ఎవరైనా దురుసుగా వ్యవహరిస్తే ఉపేక్షించేది ఉండదని, చర్యలు ఉంటాయన్నారు. ఈ విషయంలో చట్టం తన పని తాను చేసుకెళ్తుందని ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ బాలస్వామి, తహసీల్దార్ హరికుమార్, నాయకులు, కార్యకర్తలు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



## దేశంలోకల్లా పింఛన్లు రాష్ట్రంలోనే అధికం.

### పింఛన్ల పంపిణీలో మంత్రి టీజీ భరత్

### ఇబ్బందులు అధిగమించి మాట ప్రకారం పింఛన్లు

కర్నూలు(విజయ సారథి):దేశంలోకెల్లా అధిక మొత్తంలో సామాజిక భద్రత పింఛన్లు పంపిణీ చేస్తున్న రాష్ట్రం ఏపీ ఒక్కటేనని రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టీజీ భరత్ అన్నారు. శనివారం 48వ వార్డు అమీర్ హైదర్ నగర్‌లో మంత్రి, నగరపాలక కమిషనర్ యస్.రవీంద్ర బాబుతో కలిసి పలువురు లబ్దిదారులకు పింఛన్ల పంపిణీ చేశారు. పింఛన్ల నగదు సక్రమంగా జరుగుతుందా? లేదా? అని లబ్దిదారులను ఆరా తీశారు. స్థానిక సమస్యలను అడిగి తెలుసుకుని, వాటి పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని మంత్రి హామీనిచ్చారు.బి.నాగమ్మక, సందేపోగు సుకుమార్, వడ్డే లక్ష్మీదేవి, యూ.లక్ష్మన్నలకు వృద్ధాప్య, కే.డ్యాని, వి.రామకృష్ణలకు దివ్యాంగుల పింఛన్లు అందజేశారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. ఆదాయం సమకూర్చుకోలేని వివిధ వర్గాల ప్రజలను దృష్టిలో ఉంచుకుని, ఎన్ని ఆర్థిక ఇబ్బందులు ఉన్నా, వారికి క్రమం తప్పకుండా ప్రతి నెలా 1వ తేదీ, ఆరోజు సెలవు రోజు ఉంటే ఒకరోజు ముందే పింఛన్ల నగదు ఇచ్చేలా ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ చూపుతుందని పేర్కొన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు గడిచిన 11 నెలలుగా ఎలాంటి ఆటంకం లేకుండా పక్కా ప్రణాళిక పింఛన్ల పంపిణీ కార్యక్రమం జరుగుతుందని తెలిపారు. దేశంలో పింఛన్ల కోసం వేల కోట్లు కేటాయిస్తున్నది ఒక్క ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వమేనని, పేదల కోసం ప్రభుత్వం చిత్తశుద్ధితో పని చేస్తుందని చెప్పారు. పేదలకు రోజువారీ ఖర్చులకు పింఛన్ల నగదు ఎంతగానో ఉపయోగపడుతుందని, అర్హులైన ప్రతి ఒక్కరికీ పింఛన్ అందిస్తున్నామని పేర్కొన్నారు. అమీర్ హైదర్ నగర్ నందు మౌలిక వసతుల కల్పనకు చర్యలు తీసుకుంటున్నామని పేర్కొన్నారు. ఈ కాలనీలో మౌలిక సదుపాయాలు కల్పిస్తామని ఎన్నికల ప్రచారంలో హామీ ఇవ్వడం జరిగిందని, ఒక్కొక్కటిగా తాము ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నెరవేరుస్తున్నామని తెలిపారు. ప్రభుత్వానికి ఆదాయం పెంచి.. ఎన్డీయే ఇచ్చిన హామీలన్నీ ముఖ్యమంత్రి చంద్రబాబు నెరవేర్చుస్తారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ యస్. రవీంద్ర బాబు, రాష్ట్ర హజ్ కమిటీ సభ్యులు సూరి మన్సూర్ అలీ ఖాన్, కార్పొరేటర్ పరమేష్, వార్డు నాయకులు దేవ, బూత్ ఇన్చార్జీలు, తదితరులు పాల్గొన్నారు.



## అవుకు సబ్ రిజిస్టర్ కార్యాలయంలో అక్రమ రిజిస్టర్లకు అడ్డు లేదా?

అవుకు(విజయ సారథి):అవుకుసబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో జరుగుతున్న అవినీతి, అక్రమ రిజిస్ట్రేషన్లు కు అడ్డు అదుపు లేకుండా పోయింది. ఇక్కడ అవినీతి రాజ్యమేలుతుందని విమర్శలు వెల్లువెత్తుతున్నాయి సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో కీలకంగా మారిన డాక్యుమెంట్ రైటర్లు ఇటీవల కాలంలో రామిరెడ్డి పల్లె గ్రామానికి చెందిన సాతాని చిన్న దేవుడు కు చెందిన సర్వేనెంబర్ 402.లో ఉన్న 5.44 చెంట్ల భూమిని అక్రమంగా రిజిస్టర్ చేశారు. గతంలో అవుకు సబ్ రిజిస్టర్ కార్యాలయంలో సాతాని పుల్లన్న తన కుమారుడు సాతాని చిన్న దేవుడికి రిజిస్టర్ చేయించాడు కొలిమిగుండ్ల మండల తాసిల్దార్ కార్యాలయంలో సాతాను చిన్న దేవుడు పేరుమీద పట్టాదారు పాసు పుస్తకం ఇచ్చారు కానీ గతంలో వీఆర్వో గా పని చేసిన మంచాల పెద్ద సింగారెడ్డి ఆ తమ్ముడు మంచాల చిన్నచింగారెడ్డి పేరు మీద వన్ బి అడంగల్ పుట్టించి పాస్ బుక్ ఇచ్చాడు ఈ విషయము నంద్యాల జాయింట్ కలెక్టర్ గారికి వెళ్లినది ఆర్డీవో గారు సాతాని చిన్న దేవుడు పేరు మీద పాస్ బుక్ ఇస్తూ అడంగల్ నందు ఆన్లైన్లో చేర్చవలసిందిగా తెలియజేశారు కానీ కొలిమిగుండ్ల మండల తాసిల్దార్ గారు మంచాల చిన్న సింగారెడ్డి గారికి ఆన్లైన్ అడంగల్ నందు పేరు నమోదు చేసి పట్టాదారు పాసుపుస్తకాలు ఇచ్చారు ప్రస్తుతము మంచాల చిన్న సింగారెడ్డి తన మనుమడు చాలా వంశీకృష్ణారెడ్డి పేరుమీద గత నెల అనగా 19-04-2025 వ తేదీన అవుట్ సబ్ రిజిస్టర్ కార్యాలయంలో దానవిక్రయ రిజిస్టర్ చేయించాడు అవుకు సబ్ రిజిస్టర్ వారు వారి ఆన్లైన్లో సాతాని చిన్న దేవుడు పేరు మీద ఈసీల పేరు గలదు ఈ విషయం గ్రహించకుండా రిజిస్టర్ చేయడం చాలా అక్రమంగా ఉన్నదని సాతాని చిన్న దేవుడు విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి అవుకు సబ్ రిజిస్టర్ కార్యాలయంలో అక్రమ రిజిస్టర్ దందా జరుగుతుందని వారు వాపోయారు ఈ విషయంపై ఆర్డిఓ దగ్గర ఆర్ఓఆర్ కేసు నడిచింది.సబ్ రిజిస్ట్రార్‌కే తెలియకుండా అడ్డదారిలో ఇళ్లు, భూములు రిజిస్ట్రేషన్ చేయించి, ఆ తర్వాత లోన్లు కూడా ఇప్పించి లక్షలు దండుకున్నట్లు సమాచారం. ఉన్నతాధికారులు స్పందించి కార్యాలయంలో జరుగుతున్న తతంగాన్ని నిలువరించి అక్రమార్కులపై చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.

## అడిషనల్ రిలీఫ్ కొరకు అధికారులతో వినతి.

### :సబ్ డివిజన్ ఎస్సీ ,ఎస్టీ విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సభ్యులు కొమ్ముపాలెం శ్రీనివాస్

నంద్యాల(విజయ సారథి):నంద్యాల పట్టణంలో శనివారం 2018లో గడ్డం బాలచంద్రుని విజయవాడలో చంపిన సంఘటనపై, అట్రాసిటీ కేసు నమోదయింది. బాధితులు కుటుంబానికి ఉద్యోగ అవకాశాలు, మానిటరింగ్ రిలీఫ్ అందించారు. అడిషనల్ రిలీఫ్ జీవో నెంబర్ 95, 41, ప్రకారం బాధితులకు 5000 ప్రొసీడింగ్ ఇచ్చే ,ఐదు సంవత్సరాలు అయినప్పటికీ ,ఒక నెల కూడా పింఛన్ మంజూరు చేయలే దు ,ఈ సంఘటనపై నంద్యాల కలెక్టర్ గారికి నివేదిక ఇవ్వడంతో ,మూడు లక్షల రూపాయలు ఐదు సంవత్సరాలది ఒకేసారి అందివ్వడానికి సంబంధించిన సెక్షన్ అధికారులు కలెక్టర్ గారికి ప్రపోజల్ అందించారు .నెక్స్ట్ బడ్జెట్ లో బాధితులకు 3 లక్షల రూపాయలు ఇస్తూ ,ప్రతి నెల 5000 అందించడానికి నివేదికను రూపొందించారు .నంద్యాల మండలం రెవిన్యూ ఇన్చార్జి ఎమ్మార్వో గారిని ,బాధితులతో కలిసి ఇళ్ల పట్టా ,వ్యవసాయ భూమి కొరకు ,ప్రపోజల్ ఉన్నత రెవిన్యూ అధికారులకు పంపాలని విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సభ్యులు కొమ్ము పాలెం శ్రీనివాస్ కోరగా సానుకూలంగా స్పందించిన ఇన్చార్జి ఎమ్మార్వో , వెంటనే ఆర్ ఐ ,విఆర్ఓ తో ఫైల్ తెప్పించే ప్రపోజల్ తయారు చేయాలని సూచనలు చేశారు .కొమ్ము పాలెం శ్రీనివాస్ ఆర్ఐ తో చర్చిస్తూ, టంగుటూరి వెంకటేశ్వర్ వారి కుటుంబ సభ్యులు ,ఎల్లాల బాబు వంశవృక్షం కొరకు నోటీసులు పంపాలని ఈనెల జరుగుతున్న విజిలెన్స్ మీటింగ్ నిదిక అందించాలని వారి అడ్రస్సు అధికారులకు అందించారు.

## ఘనంగా నూతన మృతిక బృందావనం ప్రారంభోత్సవం

మంత్రాలయం(విజయ సారథి):మంత్రాలయం శ్రీ గురు రాఘవేంద్ర స్వామి మఠం పీఠాధిపతి సుబుదేంద్ర తీర్థ స్వామీజీ శనివారం కర్ణాటక రాష్ట్రం గదగ్ పట్టణంలో నూతనంగా నిర్మించిన మృతిక బృందావనాన్ని ప్రారంభించారు. వారు శుక్రవారం రాత్రి గదగ్ పట్టణానికి చేరుకోగానే భక్తులు మరియు శిష్య బృందం స్వామివారికి ఘన స్వాగతం పలికారు. శనివారం ఉదయం పీఠాధిపతి చేతులు మీదుగా మృతిక బృందావనానికి కుంబాభిషేకం చేశారు. ఇందులో భాగంగానే వివిధ రకాల హోమాలు, గణపతి పూజ తదితర పూజా కార్యక్రమాలు నిర్వహించారు. సంస్థాన పూజలలో భాగంగా శ్రీమన్ మూల రామదేవుడికి పీఠాధిపతి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం పీఠాధిపతి భక్తులకు ముద్రాదరణ చేసి, ఫలమంత్రాక్షతలు ఇచ్చి ఆశీర్వదించారు.



PRINTED, EDITED, PUBLISHED AND OWNED BY P.VENKATESWARLU, PRINTED AT PRAVEEN OFFSET PRINTERS, OLD BUSTAND, KURNOOL-518001 AP, PUBLISHED FROM HO.NO.45/403- 10, BHAGATSING NAGAR, KURNOOL AP, Cell : 9700370499, Email : vijayasarathi2010@gmail.com